

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-2-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 10, పేజీలు : 10+4 వెల : 6.50


## మసీదుల్లో మహిళల నమాజ్‌కు అనుమతి

5లో

## 'సుప్రీం'కు చేరిన అదానీ వ్యవహారం

# జిఎస్టీ వసూళ్లు అధికమే

## ● దాదాపు 94% లక్ష్యం పూర్తి ● జనవరినాటికి రూ. 43,206 కోట్లు వసూలు ● రవాణా శాఖలో రూ. 3,657.89 కోట్ల ఆదాయం: సిఎం జగన్



**విజయవాడ. ఫిబ్రవరి9, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లు జాతీయస్థాయి సగటుకంటే అధికంగా వున్నాయని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి వెల్లడించారు.డిసెంబరు 2022వరకు జీఎస్టీ వసూళ్లలో దేశ సగటుఏ 24.8శాతం ఉంటే ఏపిలో 26.2శాతం ఉందన్నారు. తెలంగాణాలో 17.3 శాతం, తమిళనాడులో 24.9శాతం, గుజరాత్‌లో 20.2శాతం కన్నా మెరుగైన రీతిలో మన రాష్ట్ర జీఎస్టీ వసూళ్లు ఉన్నట్లు తెలిపారు. గత ఏడాది జనవరి నాటికి రాష్ట్ర జీఎస్టీ 26,360.28 కోట్లు ఉంటే, ఈ ఏడాది జనవరి నాటికి రూ.28,181.86 కోట్లు వసూళ్లు వచ్చాయన్నారు. గత ఏడాది కాల పరిమితితో పొల్చుకుంటే 6.91శాతం పెరుగుదల కన్పించిందన్నారు. జీఎస్టీ పెట్రోలు, వృత్తిపను, ఎక్సైజ్ ఆదాయాలను కలిపి చూస్తే జనవరి 2023 నాటికి ఆదాయాల లక్ష్యం రూ.46,231 కోట్లయితే రూ.43206.03 కోట్లు చేరుకున్నాయన్నారు. దాదాపు 94శాతం లక్ష్యం సాధించామన్నారు. గనులు ఖనిజశాఖలపై ఈ నెల ఫిబ్రవరి9 వరకు రూ.3,649 ఆదాయానికి చేరుకున్నామన్నారు. రవాణా శాఖలో రూ.3,657.89 కోట్లు ఆదాయం లభించిందన్నారు. పన్ను చెల్లింపుదారులకు వెసులుబాటు కల్పించే దిశలో సులభతర,పారదర్శక విధానాలను అందుబాటులోకి తీసుకుని వస్తోన్నట్లు ఇందుకు వీలుగా అధికారులకు ఆదేశాలను జారీ చేసినట్లు తెలిపారు. పన్ను వసూళ్లల్లో లీకేజీలు అరికట్టడంపై ప్రత్యేకశ్రద్ధ పెట్టమని ఆదేశించామన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పారదర్శకత, సులభతర విధానాలపై కమిటీని ఏర్పాటు చేసామన్నారు. రాష్ట్రానికి ఆదాయాలను సమకూరు ≫7

# మార్చి 13న ఎమ్మెల్సీ ఎన్నికలు

## 16న నోటిఫికేషన్ విడుదల

## 23 దాకా నామినేషన్లు

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపితో సహా తెలుగు రాష్ట్రాల్లో శాసనమండలి ఎన్నికలకు నగరా మ్రోగింది. త్వరలో ఖాళీ కానున్న స్థానాల్లో ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) షెడ్యూల్డ్ విడుదల చేసింది. ఏపీ, తెలంగాణాలోని ఉపాధ్యాయ, పట్టభద్రులు, స్థానిక సంస్థల్లో ఖాళీ అవనున్న స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి.ఏపీలో 3 పట్టభద్రులు,2 ఉపాధ్యాయ,8 స్థానిక సంస్థల స్థానాలు మొత్తం 13, తెలంగాణాలో ఒక్కో ఉపాధ్యాయ, స్థానిక సంస్థల స్థానాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీ పదవి కాలం మార్చి 29తో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ఇసి షెడ్యూల్ విడుదల చేసింది. ఎపిలోని ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు,కడప-అనంతపురం- కర్నూలు ఉపాధ్యాయస్థానాల్లో ఈసీ ఎన్నికలు నిర్వహించనుంది. అనంతపురం, కడప, నెల్లూరు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, చిత్తూరు. కర్నూలు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాల్లోను ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణాలోని హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ≫2



శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలో నింగికి గురిపెట్టిన ఎస్ఎస్ఎల్‌వి డి2 రాకెట్

## ఎస్ఎస్ఎల్‌వి డి2 నేడే ప్రయోగం

### 3 ఉపగ్రహాలతో నింగిలోకి

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** తక్కువ ఖర్చు, ఎక్కువ ఆదాయం లక్ష్యంగా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ రూపొందించిన ఎస్ఎస్ఎల్‌వి డి2 రాకెట్‌ను శుక్రవారం ఉదయం 9.18 గంటలకు ప్రయోగిస్తున్నారు. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి మూడు ఉపగ్రహాలతో కూడిన ఈ రాకెట్ నింగికి ఎగరనుంది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ రాకెట్ ప్రయోగానికి ముందురోజే సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమ్మ ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. రాకెట్ ప్రయోగ విజయం కోసం అమ్మణ్ణి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా రాకెట్ ప్రత్యేకతల గురించి కూడా ఆయన వివరించారు. 34 మీటర్ల ఎత్తు, రెండు మీటర్ల వ్యాసంతో సుమారు 120 టన్నుల బరువు కలిగిన ఎస్ఎస్ఎల్‌వి డి2 రాకెట్ మూడు ఉపగ్రహాలను 15 నిమిషాల ≫2



# అంతా గాంధీలే.. ఏరీ నెహ్రూలు!

## రాజ్యసభలో ప్రధాని మోడీ ఎద్దేవా

### వారు చల్లే బురద నుంచే కమలం వికసిస్తుందని వ్యాఖ్య

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ఆదాని వ్యవహారంపై పార్లమెంటు ఉభయసభల్లో విపక్షాలు పెద్ద ఎత్తున నిరసన తెలుపుతూ చర్చకు పట్టుబడుతున్న తరుణంలో రాజ్యసభలో గురువారం ప్రధాని మోడీ చేసిన ప్రసంగం ఆద్యంతం కాంగ్రెస్‌పై విమర్శలతో కొనసాగింది. మీరు ఎంతమేర బురద జల్లినా కమలం వికసిస్తూనే ఉంటుందని, మీరుజల్లిన బురద నుంచే మా కమలం వికసిస్తుందన్న అంశం గుర్తుంచుకోవాలని ఎద్దేవాచేసారు. గాంధీవారసులమని చెప్పుకునే నేతలు భారత ప్రథమ ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ అన్న సంగతి తెలిసిందేనని, గాంధీ అని పేరుపెట్టుకున్నవారు నెహ్రూ అని ఎందుకు పెట్టుకోరని ఆయన ప్రశ్నించారు. ఎక్కడయినా నెహ్రూ ప్రస్తావన తీసుకురాకపోతే వారు ఎంతో నిరాశకకు గురవుతారని, అలాంటి నాయకులు తమ పేర్లకు ఇంటిపేరుగా నెహ్రూపేరును ఎందుకు పెట్టుకోరని ప్రధానిమోడీ ప్రశ్నించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో గురువారం రాజ్యసభలో మాట్లాడుతూ ఈదేశం ఏ ఒక్క కుటుంబం ఆస్తి కాదని ఆయన పేర్కొన్నారు. నెహ్రూ ప్రస్తుత కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ ముత్తాతని అని ఆయన గుర్తుచేసారు. వివాదాలతోనే కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగిందని, ఆపార్టీనాయకులు మేం రాష్ట్రాలను ఇబ్బందులపాలుచేస్తున్నామని చెపుతున్నారని, ఎన్నికైన ప్రభుత్వాలను 90సార్లు కూలదోసిన ఘనత ఆ నాయకులున్న పార్టీదేనని ఒక కాంగ్రెస్‌ప్రధానమంత్రి ఎన్నికైన ప్రభుత్వాలను డిస్మిస్‌చేసేందుకు 356 అధికరణాన్ని 50సార్లు వినియోగించారని గుర్తుచేసారు.

ఆ ప్రధాన మంత్రి ఎవరో కాదు ఇందిరాగాంధీయేనని ప్రధానిమోడీ ప్రకటించిన వెంటనేసభలో అధికారపక్ష సభ్యులు, మంత్రులు పెద్ద పెట్టున బల్లలు చరిచి హర్షం ప్రకటించారు. హిండెన్‌బర్గ్ నివేదిక ఆధారంగా ఆదానిగ్రూపుపైవిచారణనుంచి తప్పించుకునేందుకే ప్రభుత్వం, ప్రధానిమోడీ ప్రతివిమర్శలకు దిగుతున్నారని కాంగ్రెస్, ఇతర విపక్షాల సభ్యులు పట్టుబట్టారు. ప్రధాని మోడీప్రసంగం ప్రారంభించినవెంటనే విపక్షసభ్యులు బలియనీర్ గౌతమ్ ఆదాని అవకతవకలు, కుంభకోణాలపై విచారణచేపట్టాలని డిమాండ్‌చేసారు. అమెరికా కేంద్రంగా ఉన్న షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చి బయటపెట్టిన నివేదికపై సమగ్ర విచారణ జరిపించాల్సిందేనని బడ్జెట్ సమావేశాలు ప్రారంభంనుంచి ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి. జాయింట్ పార్లమెంటరీ కమిటీ విచారణ లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలంటూ పట్టుబడుతున్నాయి. గురువారం సైతం ≫2



## రాజ్యసభ ఛైర్మన్ సీటులో పరుగుల రాణి

### పిటి ఉషకు అరుదైన గౌరవం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** పెద్దల సభలో అరుదైన సన్నివేశం చోటు చేసుకుంది. ప్రముఖ అథ్లెట్ పిటి ఉష గురువారం ఛైర్మన్‌కుర్చీలో కూర్చొని, రాజ్యసభ కార్యకలాపాలను పర్యవేక్షించారు. దీనికి సంబంధించిన విడియోను ఉష ట్విట్టర్‌లో షేర్ చేసి, తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఫ్రాంక్లిన్ డి. రూజ్‌వెల్ట్ చెప్పిన విధంగా గొప్ప స్థానం ఇంకా గొప్ప బాధ్యతను కలిగి ఉంటుంది. రాజ్యసభ సెషన్‌ను నిర్వహిస్తున్నప్పుడు నాకు అలాంటి భావనే కలిగింది. ప్రజలు నాపై ఉంచిన నమ్మకంతో ఈ ప్రయాణంలో మరింత పరిణితి సాధిస్తాను అని బాధ్యతలు నిర్వహిస్తోన్న విడియోను షేర్ చేశారు. దీంతో ఆమెకు ≫2

# 'అప్పర్ భద్ర'పై హాహాకారం

## ● నిధుల కేటాయింపు కోర్టు ధిక్కారం! ● కేసు విచారణలో ఉండగానే కేంద్ర జలశక్తి శాఖ అనుమతి ● కేంద్ర నిర్ణయంతో భగ్గుమంటున్న రాయలసీమ

**ఆర్.భోగేశ్వర్‌రెడ్డి / అనంతపురం**

కర్ణాటకలో భద్ర నదిపై నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ఎత్తిపోతల పథకంకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం, బడ్జెట్‌లో నిధులుకేటాయించడం వివాదాస్పందంగా మారింది. ఇది కోర్టుధిక్కార చర్యగా నీటిపారుదల నిపుణులు భావిస్తున్నారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యూనల్ ఇచ్చిన నీటి కేటాయింపులపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గతంలో సుప్రీం కోర్టులో కేసు వేయడం, ఆ కేసు విచారణలో ఉండగానే బచావత్ ట్రిబ్యూనల్ ఉత్తర్వులకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వ జలవనరుల శాఖ చకచకా అడుగులు వేయడం వివాదాస్పదంగా మారింది. బచావత్ ట్రిబ్యూనల్ ఆదేశాల ప్రకారం కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు కొత్త ప్రాజెక్టులు కట్టడానికి అవకాశం లేదు. అయినప్పటికీ కర్ణాటక ప్రభుత్వం చొరవతో తుంగభద్ర జలాశయానికి ఎగువ భాగంలో అప్పర్ భద్ర ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టింది. ఇందులోభాగంగా 17.40 టీఎంసీల నీటిని తుంగ నదిలో నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా భద్ర నదిలోకి తోడి పోసే విధంగా పథకాన్ని రూపొందించారు. ఆ తర్వాత భద్ర నది నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా 29.9 టీఎంసీల నీటిని తుంగ నది నుంచి భద్ర నది నుంచి వచ్చే నీటి ఆధారంగా ఎత్తిపోతల పథకాన్ని పెద్ద ఎత్తున అమలు చేయాలని పథకం రూపొందించారు.

ఈ నీటిని కర్ణాటకలోని చిక్మగలూరు, చిత్రదుర్గ, తుమకూరు, దవనగెర జిల్లాలకు విస్తారంగా సాగు నీరు, తాగునీరు అందించాలన్నదే ఈ ప్రాజెక్టు ఉద్దేశ్యం.

కాగునీటితోపాటు చెరువులకు కూడా నీరు ఇవ్వాలని రూపొందించారు. ఆ నాలుగు జిల్లాల్లో 5,57,258 ఎకరాలకు సాగునీరు అందించాలన్నది అప్పర్‌భద్ర పథకం లక్ష్యం. ఈ పథకం ప్రతిపాదనలను కర్ణాటక ప్రభుత్వం కేంద్ర జల వనరుల శాఖ (సిడబ్ల్యూసి)కి పంపింది. ఇందుకు కేంద్ర జల వనరుల శాఖ టెక్నికల్ అడ్వైజరీ కమిటీ 2020 డిసెంబర్ 24వ తేదిన అనుమతి ఇచ్చింది. కర్ణాటకలో జరగనున్న ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని కర్ణాటకలో ఉన్న బిజెపి ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం హడావుడిగా అనుమతులు ఇచ్చిందని రాజకీయ పార్టీలు ఆరోపిస్తున్నాయి. అనుమతులు కూడా గుట్టు చప్పుడు కాకుండా జరిగిపోవడం, ఆందోళన కలిగించే విషయం.

భద్ర నదిపై అప్పర్ భద్ర ఎత్తిపోతల పథకం పూరిస్థాయిలో చేపట్టేందుకు 16,125కోట్ల రూపాయలతో కర్ణాటక ప్రభుత్వం పంపిన ప్రతిపాదనను కూడా కేంద్ర జలవనరుల శాఖ ఆమోదించింది. 2021 సంవత్సరం మార్చి 25వ తేదిన కేంద్ర జలవనరుల శాఖ పరిధిలోని పెట్టుబడుల కమిటీ ఈ మేరకు అనుమతి ఇచ్చినట్లు తెలియవచ్చింది. ఇందులో భాగంగా 16,120 కోట్ల రూపాయల్లో 3,625 కోట్ల రూపాయలు కర్ణా ≫2



ఘటనా స్థలంలో మృతుల కుటుంబీకుల రోదన

# ఆయిల్ ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం

## ఏడుగురు కార్మికులు మృతి..పలువురికి గాయాలు..

### ఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ, కలెక్టర్, ఎమ్మెల్యే చినరాజప్ప, హౌసింగ్ ఛైర్మన్ దొరబాబు

### మృతుల కుటుంబాలకు రూ.3.50 కోట్ల పరిహారం

**పెద్దాపురం,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం జి.రాగంపేట ఆయిల్ ఫ్యాక్టరీలో గురువారం ఉదయం జరిగిన ఘోర ప్రమాదంలో ఏడుగురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. జి.రాగంపేటలోని అంబటి సుబ్బన్నకు చెందిన ఆయిల్ ప్యాక్టరీలో ఆయిల్ ట్యాంక్‌ను శుభ్రం చేస్తుండగా కార్మికులు జారిపడిపోయారు. ఘటనలో ఏడుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోగా, గాయాలపాలైన మరి కొంత మంది కార్మికులను ఆస్పత్రికి తరలించారు. ≫2



ఎస్సీ గురుకుల విద్యార్థులతో ముచ్చటిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

## జెఇఇ తొలివిడతలో ఎస్సీగురుకుల విద్యార్థుల ప్రతిభ


### మంత్రి మేరుగు నాగార్జున

**సచివాలయం, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** జేఈఈ తొలివిడత పరీక్షల్లో ఎస్సీ గురుకులాలకు చెందిన విద్యార్థులు కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా అద్భుతమైన ఫలితాలను సాధించారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు. ఈ పరీక్షలు రాసిన 189 మంది విద్యార్థుల్లో 151 మంది జేఈఈ పరీక్షకు అర్హత సాధించడంతో పాటుగా 93 మంది విద్యార్థులు ప్రస్తుతం సాధించిన ఫలితాలతోనే ఎన్ఐటీలలో సీట్లు పొందే అవకాశాన్ని దక్కించుకున్నారని వివరించారు. అన్ని సబ్జెక్టుల్లో ≫2

# నేడు సిబిఐ కోర్టుకు నిందితులు

## వివేకా హత్యకేసులో కీలక పరిణామం

**కడప క్రైం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో సిబిఐ విచారణలో దూకుడు పెంచింది. ఇప్పటికే పలు దఫాలుగా అనుమానం ఉన్న చాలా మందిని విచారించిన సిబిఐ ప్రస్తుతం కేసును పూర్తి చేసేందుకు తమ విచారణను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా శుక్రవారం హైదరాబాదు సీబీఐ ప్రత్యేక కోర్టుకు ఈ కేసులో ఉన్న ఐదుగురు నిందితులు హాజరు కావాలని ఆదేశించింది. ఇప్పటికే జైలులో ఉన్న యాదాటి సునీల్‌కుమార్, గజ్జల ఉమాశంకర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిలకు ప్రొడక్షన్ వారెంట్‌ను జారీ చేసింది. జైలు అధికారులు వీరు ముగ్గురిని హైదరాబాదు ప్రత్యేక కోర్టులో హాజరు పరిచేందుకు ఏఆర్ పోలీసుల ప్రత్యేక బలగాలకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో పాటు ఇప్పటికే బెయిల్‌పై ఉన్న వివేకా అత్యంత సన్నిహితుడు ఎర్రగంగిరెడ్డితో పాటు నిందితుడిగా ఉండి అప్రూవర్‌గా మారిన వివేకా మాజీ కారు డ్రైవర్ దస్తగిరిలకు సమన్లు జారీ చేసింది. ఎర్రగంగిరెడ్డి కేంద్ర కారాగారంలోని అతిథి గృహంలో గత శనివారం సీబీఐ అధికారులను కలిసి సమన్లు తీసుకోగా ఆదివారం దస్తగిరి సీబీఐ నుంచి సమన్లు తీసుకున్నారు. ≫2



# అమరావతే రాజధాని

## కేంద్రమే స్పష్టం చేసింది: చంద్రబాబు

**మంగళగిరి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** కేంద్రం శివరామకృష్ణ కమిటీ నివేదికను రాష్ట్రానికి పంపామని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ఎంపికచేసిందని కేంద్రం సుప్రీంకోర్టుకు ఇచ్చిన అఫిడవిట్‌లో స్పష్టంచేసిందని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఆనాటి ప్రభుత్వ నిర్ణయాన్ని ఆమోదించామని కేంద్రం ప్రకటించిందని కానీ ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వం తమను సంప్రదించకుండానే మూడు రాజధానులు చట్టం తెచ్చిందని కేంద్రం అఫిడవిట్‌లో స్పష్టంగా తెలిపిందన్నారు. వైఎస్సార్సీ ఎంపి విజయసాయిరెడ్డి పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్రం ఈ విషయాన్ని చెప్పిందని చంద్రబాబు గుర్తుచేశారు. మంగళగిరిలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ఆ పార్టీనేతల తీరుచూస్తే ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. రాష్ట్రానికి రెండు కళ్లలాంటి అమరావతి, పోలవరం దెబ్బతీశారని మండిపడ్డారు. అధికారంలోనికి రాకుముందు తాడేపల్లిలో ఇల్లు కట్టుకొని జగన్ ఏం చెప్పారు.అమరావతి రాజధానిగా ఉంటుందని అమరావతిని తెలుగుదేశం పార్టీ కంటే మిన్నగా అభివృద్ధి చేసి తీరుతామని చెప్పారా లేదా అని నిలదీశారు. రాజధానిపై చట్టం చేయడానికి వీల్లేదని హైకోర్టు కూడా స్పష్టంచేసిందని, ఏపి.పునర్విభజన చట్టం అందులో రాజధానిని ఏ విధంగా చేయాలో స్పష్టంగా పేర్కొందని చెప్పారు. విభజన చట్టం సెక్షన్‌లో 5లో ≫2



గురువారం గురుగ్రామ్‌లో జరిగిన 'కుటుంబసాధికారత' కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# అమరావతే రాజధాని

≫ రాజధానిపై స్పష్టంగా ఉన్నా.మూడు రాజధానులపై శాసనసభలో బిల్ పాస్ చేశారని కౌన్సిల్‌లో నానా యాగీ చేశారని దుర్వ్యవహారాన్ని మండిపడ్డారు.మూడు రాజధానుల బిల్లును కౌన్సిల్ సెలెక్ట్ కమిటీకి పంపిస్తే...వైసీపీ ప్రభుత్వం కౌన్సిల్ రద్దుకు సైతం తీర్మానం చేశారని ఆ తర్వాత కౌన్సిల్ రద్దు తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారని ఎద్దేవ చేశారు.రాజధాని కోసం 29వేల మంది రైతులు 34వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇచ్చారని అమరావతి రాజధానిపై 11,395కోట్లు ఖర్చుపెడితే జగన్ ప్రభుత్వం అమరావతిపై విషం జిమ్ముతుందని ఆగ్రహం వ్యక్తంచేశారు.రాజధాని రైతులు న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు పాదయాత్ర చేస్తే ఎన్ని ఇబ్బందులు పెట్టాలోఅన్ని ఇబ్బందులు పెట్టారన్నారు.లేని అధికారాన్ని ఆపాదించుకొని జగన్ రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని చంద్రబాబు నాయుడు విమర్శించారు.ఒక సైకో వల్ల రాష్ట్రం నాశనం కావడానికి వీల్లేదని చంద్రబాబు తేల్చి చెప్పారు. ప్రజాధనం దుర్వినియోగం చేసిన జగన్‌పై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అమరావతిపై వైకాపా చేసిన ఆరోపణలు అన్ని అసత్యాలని తేలిపోయిందన్నారు.అమరావతి నిర్మాణం ముందుకు సాగిఉంటే పన్నుల రూపేణా రాష్ట్రమంతటికి ఆదాయం వచ్చి ఉండేదనిపేర్కొన్నారు. జగన్‌రెడ్డి మభ్యపెట్టడంలోదిట్టని, దోచుకోవడంలో అనకొండ అని ధ్వజమెత్తారు. ఇప్పటికే రూ.45వేల కోట్లు కాజేసి గంజాయి రాజధానిగా విశాఖను మార్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పోలవరాన్ని నిర్వీర్యం చేసి గోదావరిలో ముంచేశారని దుయ్యబట్టారు.రుషికొండకు కూడా బోడిగుండు కొట్టించిన ఘనుడు జగన్ అని విమర్శించారు.

# నేడు సిబిఐ కోర్టుకు నిందితులు

≫ వీరిరువురు శనివారం రాత్రి బయలు దేరి హైదరాబాదులోని సిబిఐ కోర్టులో శుక్రవారం 10.30 గంటలకు హాజరు కావాలని ఆదేశించడంతో ఆ దిశగా కోర్టు ముందుకు వెళ్లేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. వివేకా హత్య కేసు జరిగి ఇప్పటికి దాదాపు 3 సంవత్సరాలు కావస్తున్నా అనేక కారణాల వల్ల ఈ కేసులో విచారణ పూర్తి కాకపోవడంతో వివేకా కుమార్తె సునీతారెడ్డి కేసును ఏపీలో కాకుండా తెలంగాణ, ఇతర రాష్ట్రాలకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో సుప్రీంకోర్టు కేసును హైదరాబాదులోని సీబీఐ ప్రత్యేక కోర్టుకు బదిలీ చేసింది. ఈ నేపథ్యంలో ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపీ అవినాష్‌రెడ్డిని గత నెల 20వ తేదీన సీబీఐ అధికారులు హైదరాబాదులోని కోఠీ సీబీఐ కార్యాలయంలో విచారణ చేపట్టారు. కాల్ డేటా ఆధారంగా అవినాష్ ఇచ్చిన సమాచారం మేరకు సీబీఐ ఏపీ సీఎం జగన్ వ్యక్తిగత సహాయకుడు ఓఎస్‌డీ కృష్ణమోహన్‌తో పాటు ఆయన సతీమణి వైఎస్.భారతి సహాయకుడు నవీన్‌కుమార్‌కు నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు వారిరువురిని కడప కేంద్ర కారాగారంలోని అతిథి గృహంలో గత వారంలో సిబిఐ అధికారులు రాంసింగ్ నేతృత్వంలో అధికారులు సుదీర్ఘంగా ఆరున్నర గంటల పాటు విచారించారు. వారి వద్ద నుంచి సమాచారం సేకరించి రికార్డు చేశారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:09/02/23

| DAY - SINGAM SERIES Dr No:173 | DAY - KUIL SERIES Dr No:173 |
|---|---|
| 1st Prize Rs.100000/- 427659 | 1st Prize Rs.100000/- 735890 |
| 2nd Prize Rs.7000/- 14458 | 2nd Prize Rs.7000/- 81214 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05551 11129 28115 33328 60615 | 13738 15575 19296 44701 49582 |
| 75251 75521 88103 89357 98538 | 51342 58491 73871 73992 83123 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0554 0627 1011 1538 2500 4911 5986 | 0977 2035 2199 3540 3803 4380 4434 |
| 7376 8801 8823 | 5415 8475 8624 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1589 2308 2708 2935 3747 6329 7926 | 1766 3714 4174 4982 5823 6261 6728 |
| 7961 7967 8148 | 8476 9577 9807 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0326 2190 3674 5230 6773 8003 9010 | 0000 1043 2654 4333 5931 7397 9252 |
| 0446 2341 3681 5288 6795 8182 9025 | 0030 1067 2729 4355 5947 7631 9341 |
| 0677 2526 3736 5384 7029 8207 9110 | 0072 1087 2915 4440 5965 7676 9351 |
| 0830 2586 4095 5402 7034 8300 9292 | 0217 1159 2927 4619 5997 7697 9371 |
| 0888 2596 4107 5524 7038 8511 9378 | 0238 1162 3012 4652 6154 7721 9501 |
| 0994 2727 4271 5565 7092 8513 9494 | 0281 1336 3107 4721 6422 7962 9562 |
| 1005 2737 4625 5897 7209 8523 9580 | 0294 1337 3290 4787 6463 8347 9593 |
| 1156 2756 4918 6059 7211 8537 9628 | 0302 1371 3310 4795 6579 8419 9806 |
| 1190 3065 5000 6118 7247 8643 9699 | 0336 1443 3339 4904 6635 8432 9842 |
| 1318 3256 5001 6277 7334 8695 9914 | 0771 1547 3366 5032 6640 8667 9856 |
| 1800 3335 5032 6279 7357 8702 | 0835 1617 3383 5048 6694 8836 |
| 1822 3452 5111 6284 7493 8890 | 0867 1948 3389 5057 6921 8971 |
| 1838 3478 5136 6381 7620 8895 | 0884 2210 3395 5218 7069 8997 |
| 1857 3502 5152 6505 7626 8976 | 0928 2262 3435 5654 7078 9167 |
| 2148 3531 5222 6743 7907 9004 | 1025 2481 4006 5811 7136 9214 |

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:09/02/23

| DAY - ROSA SERIES Dr No:173 | DAY - DEAR SERIES Dr No:173 |
|---|---|
| 1st Prize Rs.100000/- 124185 | 1st Prize Rs.100000/- 958447 |
| 2nd Prize Rs.7000/- 57117 | 2nd Prize Rs.7000/- 58343 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09238 24286 31797 39595 54029 | 04256 19612 25839 35794 42909 |
| 55719 66580 71162 71195 97480 | 45590 48101 79339 82681 99145 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2010 3878 4128 4162 4674 6644 6907 | 2047 2785 3860 4017 7184 8290 9207 |
| 8718 9575 9731 | 9291 9800 9940 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0170 0387 1033 1081 5137 5163 6199 | 1935 2710 3560 4703 5600 5668 6104 |
| 7755 7860 8274 | 6543 7655 8128 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0031 1388 2598 4246 6356 8014 9498 | 0047 1432 3553 5584 6735 7602 8943 |
| 0211 1459 2680 4355 6457 8030 9530 | 0163 1542 3618 5609 6824 7626 9158 |
| 0257 1575 2799 4406 6488 8033 9546 | 0178 1678 3675 5733 6897 7895 9159 |
| 0277 1633 2938 4790 6494 8047 9657 | 0294 1789 3755 5814 6992 8061 9302 |
| 0339 1694 3222 4876 6515 8174 9706 | 0636 1808 4147 5817 7070 8064 9333 |
| 0369 1711 3259 4944 7349 8364 9759 | 0876 1881 4227 5894 7087 8304 9399 |
| 0487 1885 3607 5141 7452 8497 9773 | 0944 2062 4239 6015 7103 8402 9643 |
| 0532 1933 3656 5246 7463 8576 9788 | 0966 2085 4621 6085 7120 8437 9681 |
| 0611 1942 3806 5310 7504 8845 9826 | 1145 2112 4829 6092 7158 8468 9890 |
| 0829 2128 3829 5486 7536 8954 9936 | 1163 2174 4880 6130 7192 8555 9977 |
| 0992 2157 3922 5530 7556 9296 | 1200 2192 5043 6345 7302 8695 |
| 0994 2203 3960 5596 7578 9340 | 1275 2341 5077 6357 7337 8921 |
| 1126 2250 4001 5800 7587 9363 | 1326 2526 5282 6535 7392 8927 |
| 1293 2341 4154 5956 7609 9372 | 1343 3063 5459 6698 7474 8934 |
| 1308 2469 4192 6215 7873 9477 | 1413 3227 5526 6729 7567 8942 |

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:09/02/23

| DAY - THANGAM SERIES Dr No:173 | DAY - VAIRAM SERIES Dr No:32 |
|---|---|
| 1st Prize Rs.100000/- 241374 | 1st Prize Rs.50000/- 354246 |
| 2nd Prize Rs.7000/- 85209 | 2nd Prize Rs.7000/- 79890 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11730 14731 24548 27691 33291 | 08468 10745 10803 29314 35243 |
| 44330 53860 67412 79942 81738 | 37020 44482 48687 66755 81684 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1752 1806 3147 3387 6857 7322 8207 | 0496 0513 2238 5645 6227 6993 7710 |
| 8812 8910 9293 | 7802 7854 9220 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0912 1078 3120 4155 5246 7165 8807 | 3247 4031 4068 4742 4783 6945 8177 |
| 9377 9549 9779 | 8330 8833 9592 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0025 1606 2811 3901 4752 6685 8855 | 0041 1508 2875 3906 6276 7203 8862 |
| 0095 1736 2858 3946 4832 6707 9120 | 0193 1630 3008 3979 6293 7243 8974 |
| 0147 1952 2978 4090 4885 6727 9130 | 0272 1712 3056 3998 6377 7326 9062 |
| 0221 1975 3014 4161 4938 7064 9270 | 0446 1814 3098 4000 6438 7365 9139 |
| 0286 1976 3100 4197 4998 7225 9294 | 0465 1925 3122 4435 6471 7559 9303 |
| 0299 1997 3183 4249 5132 7296 9523 | 0540 1928 3141 4620 6474 7633 9396 |
| 0362 2012 3185 4362 5284 7306 9622 | 0585 2047 3339 4853 6608 7653 9812 |
| 0443 2113 3218 4364 5345 7522 9707 | 0779 2073 3387 5005 6706 7669 9823 |
| 0775 2283 3424 4369 5421 7564 9827 | 0931 2100 3412 5178 6759 8253 9888 |
| 0946 2584 3445 4374 5488 7858 9896 | 1014 2107 3448 5305 6821 8294 9894 |
| 1087 2607 3515 4499 5652 8021 | 1052 2211 3545 5384 6824 8442 |
| 1107 2640 3518 4586 5990 8030 | 1053 2595 3623 5563 6940 8594 |
| 1146 2664 3672 4622 6180 8150 | 1111 2709 3671 5855 6942 8651 |
| 1217 2675 3850 4638 6194 8713 | 1170 2715 3723 6074 7019 8692 |
| 1546 2809 3884 4643 6646 8756 | 1218 2778 3792 6256 7152 8699 |

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:09/02/23

| DAY - NALLANERAM SERIES Dr No:173 | DAY - MANI SERIES Dr No:32 |
|---|---|
| 1st Prize Rs.50000/- 612120 | 1st Prize Rs.50000/- 249366 |
| 2nd Prize Rs.7000/- 41663 | 2nd Prize Rs.7000/- 14843 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09699 15073 24786 38582 45487 | 01938 07122 11031 34195 38599 |
| 53603 59691 66820 67476 99073 | 41238 53895 57067 59146 66393 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0013 1349 3097 4013 4869 5033 5285 | 0127 0210 2431 3058 5656 6427 7600 |
| 6507 8401 9538 | 8410 8526 9703 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0123 0516 1265 2948 3025 4108 7096 | 1749 4453 5563 5720 6019 8585 8751 |
| 9600 9733 9734 | 9294 9308 9938 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0140 1759 3265 4891 6278 7505 9004 | 0059 0914 2527 3974 5157 7023 8501 |
| 0210 1815 3287 4949 6354 7653 9090 | 0077 1054 2601 3987 5241 7070 8551 |
| 0400 1819 3392 5069 6472 7659 9100 | 0108 1157 2749 4094 5653 7084 8664 |
| 0528 2067 3425 5071 6508 7741 9203 | 0125 1205 2763 4433 5668 7139 8821 |
| 0709 2096 3597 5258 6678 7813 9359 | 0190 1208 2803 4520 5729 7155 8855 |
| 0775 2281 3857 5297 6723 8141 9490 | 0242 1389 2938 4527 5820 7311 9235 |
| 0786 2338 3864 5309 6744 8185 9634 | 0249 1420 2971 4679 6210 7388 9243 |
| 1194 2521 3896 5414 6818 8213 9646 | 0328 1484 3000 4725 6214 7416 9440 |
| 1241 2565 4177 5851 6939 8331 9858 | 0401 1623 3063 4754 6288 7567 9442 |
| 1326 2835 4194 5911 6957 8446 9936 | 0489 1632 3080 4775 6470 7788 9820 |
| 1372 3051 4303 5918 6958 8572 | 0524 1827 3204 4824 6481 7948 |
| 1377 3084 4431 5932 7162 8658 | 0584 1875 3212 4863 6486 8007 |
| 1401 3135 4527 5948 7211 8714 | 0632 2100 3500 4983 6705 8013 |
| 1559 3205 4554 6200 7349 8911 | 0651 2255 3578 5075 6813 8166 |
| 1679 3232 4570 6239 7356 8994 | 0754 2340 3811 5099 6919 8483 |

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:09/02/23

| DAY - KUMARAN SERIES Dr No:173 | DAY - VISHNU SERIES Dr No:173 |
|---|---|
| 1st Prize Rs.50000/- 822905 | 1st Prize Rs.50000/- 538946 |
| 2nd Prize Rs.7000/- 35837 | 2nd Prize Rs.7000/- 48364 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08796 21545 23861 24900 32822 | 05645 32237 35416 35662 44644 |
| 48912 56822 74710 80101 96039 | 50469 60867 82412 84701 89675 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1704 2268 3437 4021 4536 5306 6607 | 0448 0826 1270 3341 3758 6493 6861 |
| 7315 7601 9395 | 7417 8522 8805 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0275 1396 1742 2262 6989 8060 8651 | 0285 0579 1890 2262 6010 6200 7444 |
| 8749 8984 9986 | 8698 9144 9523 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0032 1057 2424 4001 5634 7328 9030 | 0056 2560 3597 4646 5974 7469 9154 |
| 0091 1392 2541 4032 5674 7603 9108 | 0136 2586 3661 4706 6134 7950 9160 |
| 0211 1395 2705 4142 5798 7785 9164 | 0481 2603 3842 4806 6232 7981 9171 |
| 0293 1421 2759 4366 5857 7831 9230 | 0556 2618 3911 4930 6242 8058 9187 |
| 0399 1431 2821 4396 5938 8106 9312 | 0914 2636 3934 4939 6392 8071 9308 |
| 0533 1493 2874 4487 5989 8151 9346 | 1042 2824 3967 4976 6500 8185 9329 |
| 0540 1504 2885 4588 6066 8158 9643 | 1045 2859 4259 4995 6682 8414 9357 |
| 0690 1549 2890 4920 6109 8431 9683 | 1072 3103 4325 5027 6790 8472 9595 |
| 0695 1607 2892 4953 6580 8487 9732 | 1353 3278 4345 5148 6842 8496 9665 |
| 0729 1799 3130 5008 6613 8491 9832 | 1478 3298 4373 5345 6899 8709 9915 |
| 0735 1828 3313 5199 7030 8579 | 1619 3315 4381 5473 6954 8790 |
| 0868 2022 3551 5217 7063 8582 | 1636 3469 4513 5562 6977 8920 |
| 0984 2237 3578 5340 7147 8704 | 1642 3553 4543 5587 7042 8944 |
| 0992 2374 3600 5407 7213 8899 | 1653 3569 4587 5715 7179 9078 |
| 0997 2418 3893 5415 7326 8940 | 2114 3572 4607 5931 7288 9142 |

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:09/02/23

| SWARNALAXMI SERIES Dr No:173 | DAY - LION SERIES Dr No:32 |
|---|---|
| 1st Prize Rs.50000/- 728720 | 1st Prize Rs.50000/- 638382 |
| 2nd Prize Rs.7000/- 63219 | 2nd Prize Rs.7000/- 73235 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17348 28211 39409 39933 41606 | 16395 16908 27421 38809 49766 |
| 52327 63820 74633 85760 96465 | 51512 62233 73451 84542 95213 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0071 5846 6217 6277 6501 6553 6699 | 1769 2724 3321 5049 5920 6591 7634 |
| 7416 8593 9094 | 9132 9420 9728 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0382 0642 2386 2410 4015 4497 4888 | 0150 1748 2137 2244 4255 4894 5825 |
| 5098 8059 8423 | 6390 6651 7862 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0048 1929 3036 4356 5852 7887 9131 | 0015 1944 3111 4092 5376 6776 8446 |
| 0129 1942 3178 4511 5952 7984 9159 | 0318 1985 3154 4166 5583 6845 8478 |
| 0245 1986 3202 4661 6138 8086 9444 | 0479 2039 3174 4247 5656 7039 8573 |
| 0472 2110 3215 4789 6242 8115 9586 | 0552 2056 3222 4327 5880 7055 8831 |
| 0582 2130 3265 4927 6418 8269 9587 | 0598 2106 3279 4378 5886 7183 9059 |
| 0699 2291 3417 4953 6430 8293 9589 | 0651 2128 3338 4390 5933 7241 9140 |
| 0999 2384 3443 5152 6584 8359 9613 | 0804 2175 3460 4403 6097 7380 9197 |
| 1006 2443 3586 5206 6723 8408 9621 | 0877 2204 3568 4463 6196 8023 9487 |
| 1157 2495 3642 5330 6740 8475 9691 | 1007 2305 3570 4540 6304 8078 9886 |
| 1280 2499 3702 5352 6961 8582 9843 | 1124 2483 3663 4561 6316 8138 9976 |
| 1356 2587 3863 5613 7058 8777 | 1138 2522 3835 4592 6377 8143 |
| 1534 2773 3912 5689 7080 8849 | 1418 2546 3836 4609 6378 8168 |
| 1630 2836 3922 5704 7295 8879 | 1767 2565 3857 4635 6467 8228 |
| 1687 2958 4076 5770 7343 8896 | 1794 2738 3928 4714 6552 8246 |
| 1704 3030 4243 5777 7654 9003 | 1795 3075 4056 5127 6678 8413 |

# ఘోర ప్రమాదం

≫ మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుందని సమాచారం.ఈ ఆయిల్ ప్యాక్టరీని నూతనంగా నిర్మిస్తున్నారని తెలిపారు.మృతి చెందిన వారిలో ఇద్దరికి పెద్దాపురం మండలం పులిమేరు,మరో ఐదుగురికి పాడేరుకు చెందిన వారిగా గుర్తించారు.ఈ ప్రమాదం జరిగిన సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని,పరిశీలించారు.ఘటనా స్థలంలో అందిన సమాచారం ప్రకారం ఆయిల్ ట్యాంకర్‌ను శుభ్రం చేయడానికి ఓ కార్మికుడు వెళ్లాడు.అతడు ప్రమాదవశాత్తు లోపలికి పడిపోవడంతో మరి కొందరు కార్మికులు అతడిని రక్షించే ప్రయత్నంలో వారు కూడా లోపలికి పడిపోయినట్లు తెలిపారు.ఈ ఘటనకు సంబంధించి కారణాలు పూర్తిగా తెలియాల్సి ఉంది.ఘటనా స్థలాన్ని కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ ఎం.రవీంద్రనాథ్‌బాబు,పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్,పెద్దాపురం వైఎస్సార్సీపీ అసెంబ్లీ ఇన్‌చార్జి దవులూరి దొరబాబు,జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మల రామస్వామి( బాబు),బీజేపీ,వామపక్షాలు,వివిధ పార్టీల నాయకులు కార్మిక సంఘాల నాయకులు అధికారులు పరిశీలించారు.మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలంటూ పలువురు పార్టీల నాయకులు పరిశ్రమ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.ఇటీవల నూతనంగా నిర్మించిన అంబటి ఆయిల్ పరిశ్రమలో పని చేయడానికి ఈనెల 2న పాడేరు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన విచ్చంగి నరసింహారావు (38),విచ్చంగి కృష్ణారావు (35),విచ్చంగి సాగర్ (20),అలాగే పాడేరు ప్రాంతం సంపాపుట్ గ్రామానికి చెందిన కుర్ర రామారావు ( 35),ఉండేద్పుట్టు గ్రామానికి చెందిన కొరకాడ బంజుబాబులు వచ్చారు.అలాగే పెద్దాపురం మండలం పులిమేరుకు చెందిన కట్టమూరి జగదీష్,యల్లమిల్లి దుర్గాప్రసాద్ కార్మికులుగా పనిచేస్తున్నారు.ఘటనా స్థలంలో మృతుల కుటుంబాల రోధన హృదయ విదారంగా మారింది.24 ఎత్తున ఉన్న ఏడు ట్యాంకర్‌లకు సంబంధించిన 5వ నంబరు ఎడిబుల్ ఆయిల్ ట్యాంకర్‌ను శుభ్రం చేస్తుండగా ఈ ఘటన జరిగిందని తెలిపారు.24 అడుగుల ఎత్తుగల ట్యాంక్‌లో ఊపిరాడక మృతి చెందారని తెలిపారు.ఒకరి వెనకాల మరొకరు దిగి మృతి చెందారన్నారు.ఆ ఇనుప ఆయిల్ ట్యాంక్ క్రింది భాగాన వెల్డింగ్ కట్టర్‌తో కట్ చేసి నూనె జిడ్డులో పడి ఉన్న మృతదేహాలను బయటకు తీసారు.క్షణాల్లో ఆ ప్రాంతమంతా శోకసంద్రంలో మునిగిపోయింది. జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా ఘటనపై ధర్యాప్తునకు ఆదేశించారు. ఆ దుర్ఘటన చాలా విచారకరమని, పరిశ్రమను తక్షణమే మూసివేయాలని ఆదేశించారు.నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి దవులూరి దొరబాబు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో మాట్లాడి మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షలు చొప్పున ప్రభుత్వ సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ ప్యాక్టరీ నుండి ఒక్కొక్క మృతుని కుటుంబానికి మరో రూ.25 లక్షలు అందించేందుకు నిర్ణయించి ప్రకటన చేసారు.దీంతో ప్రతీ బాధిత కుటుంబానికి రూ.50 లక్షల రూపాయలు అందించడంతో పాటు, బాధిత కుటుంబాల్లోని ఒక్కొక్కరికి పరిశ్రమలో ఉద్యోగం, ప్రభుత్వం నుండి జగనన్న ఇళ్లు అందిస్తామని ప్రకటించారు. దీంతో సాయంత్రం ఏడుగురు మృత దేహాలను కాకినాడ జనరల్ ఆస్పత్రికి పోస్ట్‌మార్టంనకు తరలించారు.కాగా పరిశ్రమ నిర్వహణకు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులున్నాయే విషయంలో ధర్యాప్తు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.అంతవరకు పరిశ్రమను సీజ్ చేస్తున్నట్లు తెలిపారు.అయితే మృతుల్లో విచ్చంగి సాగర్ అవివాహితుడు కాగా,కుర్ర రామారావుకు ఎనిమిది మంది పిల్లలున్నట్లు బంధువులు రోధిస్తూ తెలిపారు.మృతుని బార్య ఏడవ నెల గర్భవతి కావడంతో మరింత విచార వాతావరణం నెలకొంది.

# ఏరీ నెహ్రూలు!

≫ రాజ్యసభలో విపక్షాలు ఇదే విధంగా అనుసరించడంతో ప్రధానిమోడీ కాంగ్రెస్ శైలిపై తీవ్రస్థాయిలో విమర్శలుచేసారు. కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధికి ఆటంకాలు కలిగిస్తోందని, చిన్నదేశాలు ఓవైపు అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే భారత్ ఆరుదశాబ్దాలకాలం నష్టపోయిందని ఆయన పేర్కొన్నారు. సమస్యలకు శాశ్వతపరిష్కారం ఎప్పుడూ కాంగ్రెస్ చూపించలేదని అదే మా హయాంలో శాశ్వత పరిష్కారాలవైపు ముందుకు అడుగులువేస్తున్నట్లు ప్రధాని వివరించారు. కాంగ్రెస్ పార్టీ నిరంతరం కుట్రలతోనే కొనసాగిందని అందువల్లనే ఓటర్లు తిరస్కరించారని మోడీ పేర్కొన్నారు. కాంగ్రెస్‌తోపాటు విపక్షాలుకూడా ప్రధాని పైనే విమర్శలు ఎక్కుపెట్టాయి. గౌతమ్ ఆదాని అభివృద్ధికి, అధానిగ్రూపు కంపెనీలవృద్ధికి మోడీతో పాటు ఆయన ప్రభుత్వం కూడా ప్రోత్సాహం ఇచ్చిందని, లోక్‌సభ, రాజ్యసభల్లో తాము ప్రస్తావించిన అంశాలకు ప్రధానినుంచి జవాబు రాలేదని పేర్కొన్నారు. ప్రధానిమోడీపైనా, ఆదానిపైనా తాను చేసిన ప్రసంగంలోని భాగాలను ఎందుకు తొలగించారని రాహుల్‌ప్రశ్నించారు. అలాగే కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్‌ఖర్గే కూడా ఇదే విధమైన ఫిర్యాదులుచేసారు.

# విద్యార్థుల ప్రతిభ

≫ ఓవరాల్‌గా చిన్నటేకూరు శిక్షణా కేంద్రానికి చెందిన వరదా పవన్ కుమార్ 96.61, మల్లెపోగు అవన్ కుమాన్ 95.49, రవణ కిరణ్‌కుమార్ 95.39 పర్సంటైల్ సాధించగా ఈడ్పుగల్లుకు చెందిన మనోజ్ఞ 95.60, అడవి తక్కెళ్లపాడుకు చెందిన అజయ్ భార్గవ్ 93.63 పర్సంటైల్ సాధించి ఎస్సీ గురుకులాల్లో టాపర్స్‌గా నిలిచారని వివరించారు. గతంలో జెఇఇ పరీక్షల్లో సాధించిన ఫలితాల కంటే ఈసారి ఫలితాలు మెరుగ్గా వచ్చాయని తెలిపారు.

# 'అప్పర్ భద్ర'పై హాహాకారం

≫ టక రాష్ట్రం భరించే విధంగా మిగతా 12,500 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం భరించే విధంగా అనుమతులు ఇచ్చినట్లు తెలియవచ్చింది. కేంద్రం తన వాటా కింద ఇవ్వాల్సిన 12,500 కోట్ల రూపాయల్లో 5,300 కోట్లరూపాయలు ఇటీవల కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో కేటాయించడం తెలిసిందే. ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించడం ద్వారా అప్పర్ భద్ర గురించి ఆసక్తికర విషాలు బహిర్గతం అయ్యాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటి నుంచి ఏపి ప్రభుత్వం పలు సందర్భాలలో అప్పర్‌భద్ర నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ రావడం, సుప్రీం కోర్టులో కేసు వేయడం, ఆ కేసు విచారణ నడుస్తున్న నేపథ్యంలో అప్పర్‌భద్రకు కేంద్రం అనుమతులు, నిధులు ఇవ్వడంతో రాయలసీమ ప్రాంతం భగ్గుమంటోంది. దీంతో రాబోయే కాలంలో తుంగభద్ర, కృష్ణ పరివాహక ప్రాంతంలో దిగువ భాగంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాజెక్టుల పరిస్థితి ఆందోళన కరంగా తయారైంది. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యూనల్ ఇచ్చిన నీటిపై కాకి లెక్కలు పరిగణలోకి తీసుకుని కర్ణాటక ప్రతిపాదనలు పంపిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నీటి లెక్కలను నీటి పారుదల నిపుణులు, తప్పు బడుతున్నారు. కర్ణాటకలోని తుంగ, భద్ర నదుల ఆనకట్టలను ఆధునీకరించడం ద్వారా ఆదా అయ్యే నీరు, విజయనగర్ ఛానల్స్ నుంచి మిగులు నీరు పరిగణలోకి తీసుకోవాలని, ప్రతిపాదనలో చూపినట్లు తెలిసింది. అదే విధంగా అప్పర్‌భద్రకు బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యూనల్ కేటాయించిన 10 టీఎంసీల నీరు, బచావత్ ట్రిబ్యూనల్ కేటాయించిన 6టీఎంసీల నీటితోపాటు గోదావరి నదిపై పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా ఆదా అయ్యే నీటిలో 2.4 టీఎంసీల నీరు అప్పర్‌తుంగకు వస్తాయని తదితర నీటి లెక్కలను కలిపి 29.9 టీఎంసీలతో అప్పర్‌భద్ర ప్రాజెక్టు నిర్మాణంకు కర్ణాటక ప్రభుత్వం ప్రతిపాదనలు పంపగా కేంద్ర జలవనరుల శాఖ ఆమోద ముద్ర వేసినట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టుకు నీటి వివాదం, సుప్రీం కోర్టులో వ్యాజ్యం నడుస్తుండగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు అభ్యంతరాలను తోసిపారేసి అప్పర్‌భద్రపై కేంద్రం ముందుకు అడుగులు వేయడాన్ని నీటి పారుదల నిపుణులు తప్పు బడుతున్నారు. ఈ విషయంలో ప్రస్తుతం ఆంధ్ర, తెలంగాణ ప్రభుత్వాలు గట్టిగా చర్యలు తీసుకోకపోతే రాబోయే కాలంలో రాయలసీమ ప్రాజెక్టులతో పాటు కృష్ణ, తుంగభద్ర పరివాహక ప్రాజెక్టులకు ప్రమాదం వచ్చే అవకాశం ఉంది. ఇదే సమయంలో బచావత్ ట్రిబ్యూనల్ ప్రకారం కృష్ణ, తుంగభద్ర నదుల పరివాహక ప్రాంతంలో 75శాతం నీటి లభ్యత ఆధారంగా 2060టీఎంసీల నీరు నికర జలాలుగా గుర్తించారు. ఆ నికర జలాలను ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రాలకు దామాషా ప్రకారం బచావత్ ట్రిబ్యూనల్ పంచింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 800 టీఎంసీలు, కర్ణాటకకు 700 టీఎంసీలు, మహారాష్ట్రకు 560 టీఎంసీల నీటిని కేటాయించింది. ఇందులో తుంగభద్ర నది పరివాహక ప్రాంతంలో 75 శాతం నీటి లభ్యత ఆధారంగా 295 టీఎంసీల నీటిని కర్ణాటకకు 126 టీఎంసీలకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించింది. 295 టీఎంసీలకు మించి కర్ణాటక నీటిని వాడుకోవడానికి వీల్లేదు. ఇందులో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 126 నికర జలాల్లో హెచ్‌ఎల్‌సికి 32.5, ఎల్‌ఎల్‌సికి 29.5, కెసి కెనాల్‌కు 39.9, రాజోలుబండ డైవర్షన్ స్కీంకు 15.9, మరో ప్రాజెక్టు 49 టీఎంసీలు, మైనర్ ఇరిగేషన్‌కు 6.45 టీఎంసీల నికర జలాలను కేటాయించారు. తుంగభద్ర జలాశయంకుపై భాగంలో వర్షాలు రాని సంవత్సరాల్లోనూ, తుంగభద్ర జలాశయం పూడిక ఎక్కువగా ఉండటం వల్ల కేటాయించిన నికర జలాలే అందని పరిస్థితి పలు సందర్భాల్లో ఉంది. ఈ నేపథ్యంలో తుంగ, భద్ర నదుల నుంచి ఎగువ ప్రాంతంలో నికర జలాలను కర్ణాటక వాడుకోవడానికి అవకాశాలు లేవని నికర జలాలే అదనంగా లేవని నీటి పారుదల నిపుణులు చెబుతూ వస్తున్నారు. అయితే 2013 ప్రాంతంలో ఏర్పడిన బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యూనల్ ప్రకారం నికర జలాలు కాకుండా 65 శాతం పునరుత్పత్తి ద్వారా ఆదాయయ్యే నీటి ఆధారంగా నీటి లెక్కలను తేల్చి కర్ణాటకలోని అప్పర్‌తుంగకు 12 టీఎంసీలు, అప్పర్‌భద్రకు 10 టీఎంసీల నీరు సింగటూరుకు ఎత్తిపోతల పథకానికి 18 టీఎంసీలను కలిపి 40 టీఎంసీల నీటిని కేటాయించినట్లు తెలియవచ్చింది. ఈ విధంగా బ్రిజేష్‌కుమార్ ఇచ్చిన ట్రిబ్యూనల్ తీర్పుపై అప్పట్లో మిగుల జలాల ఆధారంగా ట్రిబ్యూనల్ తీర్పు ఇవ్వడాన్ని అప్పట్లో ఏపి ప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్‌ను దాఖలు చేసింది. బచావత్ ట్రిబ్యూనల్‌కు విరుద్ధంగా బ్రిజేష్ ట్రిబ్యూనల్ ఇచ్చిన తీర్పుపై 2014, 15 ప్రాంతంలో సుప్రీం కోర్టులో ఏపి ప్రభుత్వం కేసు వేసింది. ఈ కేసుపై ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రస్తావించకుండా తాజాగా అప్పర్ తుంగప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వడం, నిధులు కేటాయించడం చర్చనీయాంశంగా మారింది. సుప్రీం కోర్టులో ఒకవైపు కేసు విచారణ నడుస్తుండగా మరోవైపు అప్పర్ తుంగకు నిధుల కేటాయించడం, అనుమతులు ఇవ్వడాన్ని నీటిపారుదల నిపుణులు, రాజకీయ ప్రముఖులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం లోక్ సభలో ఈ విషయంపై ఆంధ్ర, తెలంగాణ లోక సభ, రాజ్య సభ సభ్యులు గట్టిగా ప్రశ్నించి కేంద్ర నిర్ణయాన్ని అడ్డుకుంటారని ఆశిద్దాం.



మీడియాతో మాట్లాడుతున్న ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్

# ఎస్ఎస్ఎల్‌వి డి2 నేడే ప్రయోగం

≫ ఒక్క సెకన్ల వ్యవధిలో భూమికి 450 కిలోమీటర్ల అంతరిక్ష కక్ష్యలో ప్రవేశపెడుతుందన్నారు. ఈ ఉపగ్రహాలు ఒకే కక్ష్యలో అంతరిక్షంలో చేరి తమ సేవలు అందించనున్నాయి. వీటిలో భారత శాస్త్రవేత్తలు రూపొందించిన 156.3 కిలోల బరువు ఉన్న ఇఒఎస్ 07 ఉపగ్రహం ముఖ్యమైనది. భూ పరిశీలన కోసం ఇస్రో ఈ ఉపగ్రహాన్ని రూపొందించింది. యుఎస్ఎకు చెందిన అంటారిస్ సాఫ్ట్‌వేర్ వారు రూపొందించిన 10.2 కిలోల బరువైన జానస్-1 ఉపగ్రహం సాంకేతిక పరిశోధనలకు ఉపయోగపడుతుంది. స్పేస్ కిడ్జ్ ఇండియా సహాయంతో దేశంలోని 750 మంది విద్యార్థినులు రూపొందించిన సమాచార ఉపగ్రహం 8.8 కిలోల బరువు ఉన్న ఆజాది-2 శాట్ కూడా ఇందులో ఉంది. ఈ మూడు ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చనున్న ఎస్ఎస్ఎల్‌వి డి-2 రాకెట్ ఈ సారి సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించారు. ఇస్రో చైర్మన్ కూడా ఉపగ్రహాల గురించి మాట్లాడుతూ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో తయారైనట్లు చెప్పారు. మూడు ఘన ఇంధన సాలిడ్ మోటార్లతో నిర్మించిన ఈ రాకెట్ శీర్ష భాగంలో ఉపగ్రహాలను అమర్చే విటిఎం పరికరంలో మాత్రమే 50 కిలోల ద్రవ ఇంధనాన్ని కౌంట్‌డౌన్ సమయంలో నింపనున్నారు. ఈ కారణంగా కేవలం ఆరున్నర గంటల కౌంట్‌డౌన్ సమయాన్ని తీసుకుంటున్నారు. 2022 ఆగస్టు 7న జరిగిన ఎస్ఎస్ఎల్‌వి డి1 రాకెట్ ప్రయోగ సమయంలో ఏడు గంటల కౌంట్ డౌన్ సమయాన్ని తీసుకుంటే ఈ సారి దాన్ని మరింత కుదించారు. అప్పుడు కూడా ఆ రాకెట్‌ను ఉదయం 9.18 గంటలకే షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి జరపగా, ఈసారికూడా అదే సమయానికి అదే లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగిస్తున్నారు. ఇదిలావుంటే రాకెట్ ప్రయోగ సమయంలో మన ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు యుఎస్ఎ శాస్త్రవేత్తలు, వందలాది మంది బుల్లి శాస్త్రవేత్తలు కూడా షార్‌లో సందడి చేస్తున్నారు. రాకెట్ ప్రయోగాన్ని వీక్షకుల గ్యాలరీ నుంచి తిలకించేందుకు ఇస్రో అవకాశం కల్పించింది. శ్రీహరికోటలో ఇటీవల వరుస ఆత్మహత్యల సంఘటనల తర్వాత జరుగుతున్న రాకెట్ ప్రయోగమిది. సిఐఎస్ఎఫ్ దళాలు ఆ దురదృష్టకర సంఘటనలను మరిచిపోయి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. కమాండెంట్ రేఖానంబియార్ ఆధ్వర్యంలో షార్‌లో సిఐఎస్ఎఫ్ దళాలు కూంబింగ్ నిర్వహించాయి. తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం కూడా అప్రమత్తమైంది. ఇస్రో చైర్మన్ మూడురోజులు ముందుగానే షార్ కేంద్రానికి చేరుకున్నారు. డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ఆధ్వర్యంలో ఇప్పటికే ఎంఆర్ఆర్ సమావేశాలు పూర్తి చేసి ప్రయోగానికి సిద్ధం చేశారు. తెల్లవారుజామున 2.18 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించనున్నారు. ఈ ప్రయోగం విజయవంతమై భారత 6వ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌక విజయవంతంగా అంతరిక్ష కక్ష్యను చేరితే అది సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టినట్లవుతుంది. దీని విజయంపై అటు శాస్త్రవేత్తలతో పాటు ఇటు దేశ ప్రజలు కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# చైర్మన్ సీటులో పరుగుల రాణి

≫అభినందన సందేశాలు వెల్లువెత్తాయి. గర్వంగా ఉంది ఉష. నువ్వు మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నాం. మరోసారి చరిత్ర సృష్టించు. నువ్వు మహిళలందరికీ స్ఫూర్తి అంటూ పోస్టులు పెడుతున్నారు. రాజ్యసభ చైర్మన్, డిప్యూటీ చైర్మన్ లేని సమయంలో వైస్ చైర్‌పర్సన్స్ కమిటీలోని సభ్యులు ఎవరో ఒకరు సభా అధ్యక్ష బాధ్యతలు చూస్తారు. గతేడాది రాజ్యసభకు నామినేట్ అయిన పిటి ఉష. ఈ కమిటీలో సభ్యురాలిగా ఉన్నారు. పయ్యోలి ఎక్స్‌ప్రెస్‌గా పేరొందిన ఆమె, ఆసియా గేమ్స్‌లో పలుమార్లు స్వర్ణ పతకం సాధించారు. 1984 లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో 400 మీటర్ల హర్డిల్స్ ఫైనల్‌లో నాలుగో స్థానంలో నిలిచారు. భారత ఒలింపిక్ సంఘం తొలి మహిళా ప్రెసిడెంట్‌గా ఎన్నికై చరిత్ర సృష్టించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు

≫స్థానంతో పాటు హైదరాబాద్ స్థానిక సంస్థల స్థానంలో ఇసి ఎన్నికలు నిర్వహించనుంది.ఎన్నికల నోటిఫికేషన్ ఫిబ్రవరి 16న విడుదలవుతుంది. నామినేషన్లకు చివరి తేది ఫిబ్రవరి 24గా ఉంది. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేది ఫిబ్రవరి27గా ఉంది. ఎన్నికల పోలింగ్ మార్చి 13వ తేదిన జరుగుతాయి.

## వారం - వర్జ్యం

**10-2-2023 శుక్రవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
మాఘ మాసం, కృష్ణ పక్షం, కారి ధనిష్ఠ
పంచమి తె.05-49; హస్త రా.09-41
శే.వర్జ్యం ఉ.06-58
తిరిగి వర్జ్యం తె.05-54 ల
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. ఆకస్మిక ధన లాభం.

**వృషభం:** కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** స్త్రీలకు శుభ యోగం. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. చర్చలు ఫలిస్తాయి.

**సింహం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**కన్య:** విద్యార్థులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**తుల:** కుటుంబంలో ఐకమత్యం కొరవడుతుంది. ముఖ్యమైన నిర్ణయాలు వాయిదా.

**వృశ్చికం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. సామాన్య ధన లాభాలుంటాయి.

**ధనుస్సు:** శుభ కార్యాలకు హాజరవుతారు. మీ మంచితనమే మీకు శ్రీరామ రక్ష.

**మకరం:** అదనపు బాధ్యతలు ఉంటాయి. సంయమనంతో వ్యవహరించండి.

**కుంభం:** చిరు వ్యాపారులకు సామాన్యం. ఉద్యోగ ప్రయత్నం ఫలించే సూచన.

**మీనం:** స్థిరాస్తులు కొనుగోలు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ప్రయాణ సూచన.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# మనం భక్తుల సేవకోసమే పని చేద్దాం!


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి

## గత యేడాది బంధువుల దర్శనాలకు ప్రాధాన్యం

## సామాన్యభక్తుల పాట్లు శివయ్యకే ఎరుక

## అధికారుల సమీక్షలో ఎంఎల్ఏ అసంతృప్తి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** 'మనం సేవకులం,భక్తులకు సుదర్శనంకోసమే పని చేద్దాం. చేయాలి, గత ఏడాది పోలీసులు, దేవస్థానం సిబ్బంది తమ బంధువుల దర్శనాలకు ఇచ్చిన ప్రాధాన్యత విధి నిర్వహణలో చూపలేదు. నేనేమో స్వామి గర్భగుడి వద్ద భక్తులకు సుదర్శనం కోసం కూర్చున్నాను. బంధువుల దర్శనాలకు ఏడాదంతా ఉపయోగించుకోండి శివరాత్రి పర్వదినాన ఒక్కరోజు స్వామి సేవలో తరించండి.గత ఏడాది ఎస్‌పి వచ్చి గేట్లు వేయకుంటే ఏం జరిగేదో ముక్కంటీశునికే ఎరుక. గత ఏడాది జరిగిన తప్పిదాలు ఈ ఏడాది జరగకుండా అధికారులు పని చేయండి. ఏ శాఖ ద్వారా తప్పిదం జరిగినా తాను ఉన్నతాధికారులకు మొహమాటం లేకుండా ఫిర్యాదు చేస్తామని శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల అధికారుల సమీక్షా సమావేశం స్పష్టం చేసారు.గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలనా భవనానికి సమీపంలో త్రినేత్ర అతిథి గృహం సమావేశం హాలులో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశంను ఎంఎల్‌ఏ ఏర్పాటు చేసారు. గత ఏడాది జరిగిన సంఘటనలకు సంబంధించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తీవ్ర మనోవేదనతో అధికారుల సమావేశంలో తన మనస్సులోని మాటను బయట పెట్టారు. గత ఏడాది తాను ఒకటిన్నర రోజు పాటు కనీసం భోజనం చేయకుండా పని చేసాను.

**ఆ ఒక్కరోజు సేవకులుగా పని చేయండి:**
సమీక్షా సమావేశంలో వివిధ శాఖల అధికారులు చేసిన,చేపట్టిన పనులకు సంబంధించి ఎంఎల్‌ఏ దృష్టికి తెచ్చారు. తరువాత ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన తప్పిదాలు ఈసారి జరగవనే భరోసా అధికారులు ఇచ్చిఉంటే తాను ఎంతో సంతోష పడేవాడినన్నారు. కానీ అలా కాకుండా 'భగవంతుని దయ వల్ల' అని చెప్పటం తనకు బాధేస్తుందన్నారు. గత ఏడాది ఆలయ సిబ్బంది, పోలీసులు ఎవరికి వారు తమ బంధువుల దర్శనాలకే పరిమితయ్యారు. ఈ ఏడాది అదే వాతావరణం చోటు చేసుకుంటే ఉద్యోగులు ఇంటికి వెళ్లక తప్పదన్నారు. ఇక శివరాత్రి రోజు అందరం 'శివసేవకులమే' అని పని చేయాలి. ప్రతి ఒక్కరు దేవస్థానం సిబ్బంది, ధర్మకర్తల మండలి 'శివమాలను' ధరించాలని శాసనసభ్యుడు సూచించారు. వచ్చిన భక్తులకు సుదర్శనం జరిపించి జనం ఆశీర్వదం అందుకుంటామని పిలుపు నిచ్చారు.గత ఏడాది మధ్యాహ్నం 3గంటలకు ఎస్‌పి వచ్చి గేట్లకు తాళాలు వేయకుంటే ఏం జరిగి ఉండేదో ఆ ముక్కంటీశునికే ఎరుక అని సమీక్షలో వివరించారు.అలాంటి సంఘటనలు మరో సారి పునరావృతం కాకుండా పని చేయాలన్నారు. అధికారులకు ఏం సదుపాయాలు కావాలన్నా అందించుటకు ప్రభుత్వం సిద్దంగా ఉంది కానీ శివరాత్రి పర్వదినాన, లింగోద్భవం సందర్భంగా సిబ్బంది విధులను విస్మరిస్తే సహించేది లేదని ఎంఎల్‌ఏ స్పష్టం చేసారు.ముఖ్యంగా దేవస్థానం సిబ్బంది ఓవర్‌యాక్షన్ తగ్గించాలి.వ్యాపారధోరణి మానుకోవాలని సూచించారు.ఆ ఒక్క రోజూ అందరం వచ్చిన భక్తులకు సేవలందించి పునీతులౌతామని పిలుపు నిచ్చారు.ముఖ్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధనరెడ్డి పిలుపు నిచ్చారు.

**కొత్తదనం ఉండాలి:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏటా నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో పాత అలంకరణలే కాకుండా కొత్తదనం కల్పించాలని సూచించారు. ముఖ్యంగా అకట్టుకునే విధంగా లైటింగ్ ఉండాలన్నారు. పారిశుద్ధ్యంలో ఎక్కడా ఇబ్బంది రాకూడదన్నారు. క్యూలైన్లు చక్కగా ఉండాలన్నారు. ట్రాఫిక్‌కు సంబంధించి ముందుజాగ్రత్తగా చర్యలు తీసుకోవాలన్నారు.
అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటుపనులు నిలిపి వేసి రథోత్సవం పూర్తి అయిన వెంటనే పనులు ప్రారంభించి రెండు నెలల్లో పూర్తి చేయాలని విద్యుత్ శాఖను ఆదేశించారు.సమీక్షా సమావేశంలో ఎంఎల్ఏ బియ్యపు మధుసూధన రెడ్డితోపాటు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికెసాగర్‌బాబు, ఇఇ మురళీధర్‌రెడ్డి, డివైయస్‌పి విశ్వనాధం, సిఐ అంజూయాదవ్, ఆలయ ప్రధాన అభిషేకం గురుకుల్ డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, పౌరోహితులు అర్ధగిరి మున్సిపల్ కమిషనర్ బి.బాలాజి నాయక్, శానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు,రఘునాథ్‌రెడ్డి బోర్డు సభ్యులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


రాగిజావ పంపిణీలో భాగస్వామ్యం ఒప్పందం అనంతరం సిఎం జగన్‌ను అభినందిస్తున్న సత్యసాయి ట్రస్టు చైర్మన్ రత్నాకర్,ఇతర ప్రతినిధులు

## ఆరోగ్యవంతమైన సమాజానికి పిల్లల పోషణపై

# అత్యంత శ్రద్ధ అవసరం : సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆరోగ్యవంతమైన సమాజం వర్థిల్లాలంటే పిల్లల పోషణ విషయంలో అత్యంత శ్రద్ద అవసరమని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.పిల్లల్లో ముందుగానే ఆరోగ్య సమస్యలను గుర్తించి,వారి పట్ల శ్రద్ధవహించాలన్నారు. బాలలు ఆరోగ్య సమస్యలను అధిగమించేందుకు వారికి పాఠశాలలు, పూర్వ ప్రాథమిక విద్యాకేంద్రాల్లోగుడ్డుతో పాటుగా రాగిజావను అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం మార్చి 2నుంచి అమలులోకి వస్తోందని వివరించారు. జగనన్న గోరుముద్దలో మరో పోషకాహారంగా రాగిజావను ప్రభుత్వం చేర్చింది. మధ్యాహ్న భోజన పథకం గోరుముద్దలో పిల్లల్లో కాల్షియం, ఐరన్ లోపాలు లేకుండా నివారించడానికి రాగి జావను ఇవ్వాలన్నది ప్రభుత్వ నిర్ణయం.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి సత్యసాయి సేవా ట్రస్టు భాగస్వామ్యం అవుతుంది.గురువారం ముఖ్యమంత్రి జగన్ సత్యసాయి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ రత్నాకర్ ఇతర ప్రతినిధులు సిఎం జగన్‌ను కలిసి ఆయన సమక్షంలో రాగిజావను గోరుముద్దలో అంశంగా చేసేందుకు ఒప్పందం (ఎంవోయూ) చేసుకున్నారు.
ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ రాగి జావను మధ్యాహ్నం భోజనంలో ఇవ్వడానికి ముందుకు వచ్చిన సత్యసాయి సేవా ట్రస్టు భాగస్వామ్యం అవుతున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేసింది.రాష్ట్ర విద్యామంత్రి బొత్స సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం సత్య సాయి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ రత్నాకర్ మీడియాతో మాట్లాడుతూ రాగిజావ కార్యక్రమంలో తమ సంస్థ భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. బాబా వారు సేవా కార్యక్రమాలకు ముఖ్యంగా పిల్లల ఆరోగ్యం,వైద్యసేవల పట్ల శ్రద్ద చూపించాలని ఆదేశించే వారన్నారు.సీఎం జగన్ బాలల ఆరోగ్యంపట్ల చూపిస్తున్న శ్రద్ధను గమనించి ఈ కార్యక్రమంలో అంతర్భాగమయ్యామన్నారు.

## మూడు ఉపగ్రహాలప్రయోగం విజయవంతం కావాలి

### శ్రీవారిని ప్రార్థించిన ఇస్రో బృందం

**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** ఇస్రో శుక్రవారం ఉదయం ప్రయోగించనున్న మూడు ఉపగ్రహాలు విజయవంతం కావాలని శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు ఇస్రో డైరెక్టర్ ఏకె పాత్ర, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసగుప్త తెలిపారు. పిఎస్ఎల్‌విడి 2 రాకెట్ మూడు ఉపగ్రహాలను మోసుకుని రోదసిలోకి దూసుకెళ్లనుందన్నారు. ఈ ప్రయోగాలకు ముందు ఆనవాయితీగా కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకోవడం కోసం వచ్చామన్నారు. శ్రీవారి పాదాల చెంత నమూనాలు ఉంచి పూజలుచేశారు.

## తిరుమల కొండపై మాంసాహార భోజనం

### షికారీలు పొరబాటుచేశారంటున్న టిటిడి

**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలకొండపై అపవిత్రం చేసేలా ఏకంగా మద్యం సేవించి మాంసాహార భోజనం ఉంచుకోవడం సంచలనంగా మారింది. నిత్యం భక్తుల రద్దీతో ఉండే షాపింగ్‌కాంప్లెక్స్ ప్రాంతంలో ఏకంగా కొందరు షికారీలు తమతమ వ్యాపారాలు చేసుకుంటూ గురువారం ఉదయం మాంసాహార భోజనం గిన్నెల్లో కలిగిఉన్నారు. స్థానికులు ఈ విషయాన్ని విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. విజిలెన్స్ అధికారులు అక్కడకుచేరుకుని షికారీలను అదుపులోకి తీసుకున్నారు. తిరుపతినుంచి తిరుమలకు తమ వ్యాపారాల కోసం పలువురు షికారీలు ద్విచక్రవాహనాలపై వస్తుంటారు. కొండపై అడవి కోళ్ళు, జింకలు,కుందేళ్ల వన్యప్రాణులు ఉంటాయి. ఈ మాంసం భోజనం కలిగివున్న షికారీలను కౌన్సిలింగ్ చేసి వదలిపెట్టారు.

## రోడ్డు ప్రమాదంలో బిటెక్ విద్యార్థులు మృతి

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** మోటారు సైకిల్‌పై వెళ్తున్న ఇరువురు ఇంజనీరింగ్ విద్యార్థులు లారీ ఢీకొన్న ప్రమాదంలో వారు దుర్మరణం చెందిన సంఘటన ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం బైపాస్ రోడ్డులో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో వేగవరం నోవా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కొట్టేటి సాయి (మల్లవరం, గోకవరం మండలం), మేకా జానకీ రామ్ ( రేపల్లె, గుంటూరు జిల్లా) అనే ఇరువురు విద్యార్థులు మృతి చెందినట్లు గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ పరారయ్యాడు. జంగారెడ్డిగూడెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# తిరుమలలో వసతి కల్పనలో మార్పులు!



## మరింత పారదర్శక విధానం దిశగా చర్యలు

## గది ఖాళీచేసే సమయంలోనూ ముఖగుర్తింపు!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు చేరుకుంటున్న భక్తులకు వసతి కల్పనలో ప్రస్తుతం అమలవుతున్న విధానంలో మరికొంత మార్పు చేయాలనే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఆలోచన చేస్తున్నారు. ప్రస్తుతం పలు రకాలుగా కొండపై గదిని పొందుతున్న భక్తులు సిఫార్సులేఖలతో బాటు తమ ఆధార్‌కార్డు ఆధారం సమర్పిస్తున్నారు. సామాన్యభక్తులు ఆధార్‌కార్డుతో సిఆర్‌ఓ విచారణ కార్యాలయం వద్ద క్యూలైన్‌లో నిలబడి గదిని పొందుతున్నారు.తిరుమలలో భక్తులకు సిఆర్‌ఓ, పద్మావతి, ఎంబిసి, కౌస్తుభం విచారణ కార్యాలయాల వద్ద గదుల కేటాయింపు జరుగుతుంది. గదిని తీసుకునే సమయంలో భక్తుడి ఫోటోను కౌంటర్ సిబ్బంది చిత్రీకరిస్తున్నారు. తిరిగి గదిని ఖాళీ చేసేసమయంలో గదిని పొందిన భక్తుడే ఉండాల్సిన అవసరంఉండదు. ఆ భక్తుడు గదిని పొందిన సమయంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న మొబైల్‌నంబర్‌కు ఎస్ఎంఎస్ వస్తుంది. ఆ కోడ్‌నంబర్‌తో గదిని ఎవరైనా ఖాళీ చేసేలా సదుపాయం ఉంది. దీనివల్ల గదిని తీసుకున్న కొందరు భక్తులు ఆగదిని ఖాళీ చేసినా మళ్లీ ఇతర భక్తులకు అలాట్‌మెంట్ చేస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. ఈ కారణంగా ఇందుకు నూతన విధానం అమలుచేసి గదిని పొందిన భక్తుడే తిరిగి ఆ గదిని ఖాళీచేయడానికి బయోమెట్రిక్ విధానంగానీ, ముఖగుర్తింపు (ఫేస్‌రికగ్నిషన్)విధానం అమలు చేయాలని చర్చిస్తున్నారు. దీనివల్ల గదిని పొందిన భక్తులు 24గంటల్లోపే ఖాళీ చేసిన వెంటనే ఆ గదికి సంబంధించి పొరబాట్లుగానీ, 24గంటలు దాటిన తరువాత మళ్లీ పొడిగింపు వంటి సమస్యలు తలెత్తవని భావిస్తున్నారు. తిరుమలలో వసతి కల్పనకు సంబంధించి 7,500వరకు గదులు ఉండగా ఇందులో 7వేల గదులు రోజువారీగా భక్తులకు కేటాయిస్తున్నారు. 50 రూపాయల అద్దె గదుల నుంచి 6,800 రూపాయలవరకు అద్దె గదులు ఉన్నాయి. 50,100 రూపాయల అద్దె గదులకు 500 రూపాయలు కాషన్ డిపాజిట్ చెల్లించాల్సి వస్తుంది. మిగిలిన అద్దెగదులకు అద్దెకుసమానంగా డిపాజిట్ డిజిటల్ పేమెంట్స్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం గదులు తీసుకున్న భక్తులే ఖాళీచేసే సమయంలో వారి వేలిముద్రగానీ, ముఖగుర్తింపుతో సాఫ్ట్‌వేర్ తీసుకు రావాలని యోచిస్తున్నారు. ఈవిధానం ప్రయోగాత్మకంగా వారంరోజులు పరిశీలించి భక్తుల నుంచి అభిప్రాయాలు తీసుకున్నతరువాత రానున్న వేసవి నాటికి పూర్తిస్థాయిలో అమలుచేసేదిశగా చూడనున్నారు. ఇప్పటికే తిరుమలలో సామాన్యభక్తుకు వసతి కల్పనకు సంబంధించి ఇబ్బందులు తలెత్తకుండా విఐపి బ్రేక్ దర్శన సమయాన్ని కూడా ఉదయం 8గంటలకు మార్పుచేశారు.దీనివల్ల విఐపి భక్తులు బ్రేక్ దర్శనం రోజు నేరుగా తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకుని వెళుతున్నారు. అయితే వివిఐపిలు మాత్రం ఇప్పటికీ ముందురోజురాత్రి తిరుమలకు చేరుకుని తిరిగి మరుసటిరోజు ఉదయం గదిని ఖాళీ చేయడం జరుగుతోంది.

# కృష్ణా-మాగనూరు మధ్య నూతన బ్రాడ్‌గేజ్ లైన్ ప్రారంభం



**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్-మునీరాబాద్ నూతన రైల్వే లైన్ ప్రాజెక్టులో భాగంగా కృష్ణా-మాగనూర్ స్టేషన్‌ల మధ్య 12.7 కిలోమీటర్ల దూరం మేర కొత్త బ్రాడ్‌గేజ్ విద్యుత్ రహిత ప్రధాన లైన్ పనులు పూర్తి అయి ప్రారంభించబడింది. ఇది తెలంగాణ అండ్ కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు పరిధిలో ఒక ముఖ్యమైన ప్రాజెక్టు. మహబూబ్‌నగర్-దేవరకద్ర విభాగం ఇప్పటికే సికింద్రాబాద్-కర్నూల్ మధ్య గల సెక్షన్‌లో ఉంది. ఇప్పుడు ఈ కొత్త లైన్ దేవరకద్ర నుంచి ప్రారంభమవుతుంది. ఇప్పుడు మిగిలి ఉన్న మాగనూరు-కృష్ణా మధ్య గల చివరి భాగం పనుల పూర్తితో మహబూబ్‌నగర్-మునీరాబాద్ నూతన లైన్ ప్రాజెక్టు భాగమైన దేవరకద్ర-కృష్ణా మధ్య 66 కిలోమీటర్ల మేర దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని మొత్తం పనులు పూర్తి కావడంతోపాటు ప్రారంభించడం జరిగింది. మహబూబ్‌నగర్-మునీరాబాద్ నూతన లైన్ ప్రాజెక్ట్ చేపట్టేందుకుగాను రూ.3543 కోట్ల తాజా అంచనా వ్యయంతో మంజూరు చేయబడింది. దేవరకద్ర-కృష్ణ మధ్య 66 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న పనులను పూర్తి చేసేందుకు దక్షిణ మధ్య రైల్వే ద్వారా తాజా, సవరించిన అంచనా వ్యయం రూ.943కోట్లు. దేవరకద్ర-జక్లెయిర్ మధ్య 28.3 కిలోమీటర్ల సెక్షన్ మార్చి 2017లో, జక్లైర్-మక్తల్ మధ్య 11.5 కిలోమీటర్ల సెక్షన్ 2020 ఆగస్టులో, మక్తల్-మాగనూరు మధ్య 13.3 కిలోమీటర్లు విస్తరించి ఉన్నా సెక్షన్ పనులు మార్చి 2022లో పూర్తయ్యాయి. ఇప్పుడు మాగనూరు-కృష్ణల మధ్య గల చివరి భాగమైన 12.7 కి.మీ నిడివి గల నూతన రైల్వే లైన్ పనులు పూర్తితో దక్షిణ మధ్య రైల్వే పరిధిలోగల మొత్తం సెక్షన్ పనులు పూర్తి అయినట్లైంది. దేవరకద్ర, కృష్ణా మధ్య విభాగంలో పనులు పూర్తి కావడంతో ఇప్పుడు ఈ లైన్ గుండా హైదరాబాద్ నుంచి దక్షిణాది రాష్ట్రాల్లోని రాయచూర్, గుంతకల్లు, బళ్లారి, హుబ్లీ, గోవా వంటి అనేక ముఖ్యమైన నగరాలకు అత్యంత అందుబాటులో ఉండే మార్గం మారనుంది. ఇప్పుడు ఇతర మార్గాల ద్వారా రవాణా చేస్తున్న ఇనుప ఖనిజం, సిమెంట్, ఉక్కు మొదలైన ఇతర భారీ వస్తువులను నూతనంగా నిర్మించిన ఈ ప్రత్యామ్నాయ మార్గంలో రవాణా చేయవచ్చు. ఈ నూతన ప్రాజెక్టు హైదరాబాద్, కర్ణాటక రాష్ట్రాల మైనింగ్ బెల్ట్ మధ్య రైళ్ల అనుసంధానతను విస్తరించడంతోపాటు ప్రయాణికుల, వస్తువుల రవాణా రెండింటికీ ప్రయోజనం చేకూరుతుంది. తెలంగాణ ప్రాంతానికి చెందిన ఈ ప్రధాన ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడంతో కీలక పాత్ర వహించిన నిర్మాణ శాఖకు చెందిన అధికారులను అలాగే హైదరాబాద్ డివిజన్‌కు చెందిన అధికారులను, సిబ్బందిని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అభినందించారు. ఈ ప్రాజెక్టు పూర్తి కావడం ద్వారా కొత్త ప్రాంతాలకు రైళ్ల అనుసంధాన ప్రక్రియ సుగమమైందని అలాగే సరుకు రవాణాతోపాటు ప్రయాణికుల రవాణాకు మరిన్ని రైళ్లను ప్రవేశ పెట్టడంలో సహాయపడుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు.


అంజంజి వినాయకుని ఆలయంలో సంకట హార చతుర్థి పూజలు

## అంజంజి వినాయకునికి సంకట చతుర్దశి హోమాలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురువారం సంకటహర చతుర్థశి సందర్భంగా అంజంజి వినాయకునికి ప్రత్యేక పూజలు, హోమాలు, అలంకారాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు.గతంలో ఏడాదికి ఒక సారి నిర్వహించే పూజలను ప్రస్తుతం ప్రతి నెల ఆర్జిత సేవగా మార్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పలు మార్పులు చేర్పులు, కొత్త సేవలను ప్రవేశపెట్టారు. గురువారం సంకట చతుర్థశిని పురస్కరించుకొని అంజంజి వినాయక స్వామివద్ద గణపతి హోమా పూజలు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరు పూజలు జరుపుకునే విధంగా నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుత పూజలకు ప్రాశస్త్యం పెరుగుతుంది. పూజలు జరిపించుకునే వారి సంఖ్య కూడా పెరుగుతుంది. మొదట ఆలయపౌరోహితులు కలశ స్థాపన పూజలు నిర్వహించారు.
గణపతి హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. తరువాత అంజంజి వినాయకుని ఆలయంలో వెలసిన మూల విరాట్టుకు విశిష్ట అలంకారాలు నిర్వహించారు.ధూప దీప నైవేద్యాలు నివేదించి పూర్ణ హారతులు అందించారు.ఈ కార్యక్రమాల్లో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఏర్పాట్లను ఆలయ ఇన్స్పెక్టర్లు హరి యాదవ్, వేదపండితులు అర్ధగిరి అర్చకులు విశ్వనాథ్ శర్మ, పరిచారకులు రాకేష్‌శర్మ,ధర్మకర్తల మండలి సభ్యులు హాజరయ్యారు.


ఇసుకరీచ్ వద్ద రోడ్డుపై నిరసన తెలుపుతున్న దృశ్యం

## పెద్దపప్పూరు ఇసుకరీచ్ వద్ద హైడ్రామా

### ఇసుక తవ్వకాలకు అనుమతి లేదంటూ జెసి ప్రభాకర్‌రెడ్డి ఆందోళన

### ఆందోళనకు అనుమతి లేదంటూ ప్రభాకర్‌రెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు

**పెద్దపప్పూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** అనంతపురం జిల్లా పెద్దపప్పూరు ఇసుక రీచ్‌వద్ద గురువారం తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్ రెడ్డి, పోలీసుల నడుమ హైడ్రామా నడిచింది. పెద్దపప్పూరు గ్రామసమీపంలో పెన్నానదిలో ఇసుక తవ్వకాలకు అనుమతి లేదంటూ గురువారం జె.సి ప్రభాకర్‌రెడ్డి తన అనుచరగణంతో నేరుగా ఇసుక రీచ్‌కు చేరుకుని ప్లకార్డులు పట్టుకుని ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న ఇరువురు సిఐలు, ముగ్గురు ఎస్ఐలు, స్పెషల్‌పార్టీ పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఆందోళనకు అనుమతి లేదంటూ పోలీసులు....అక్రమంగా ఇసుకరీచ్ నిర్వహిస్తుంటే పోలీసులు, గనులశాఖ అధికారులు ఏమి చేస్తున్నారంటూ జె.సి ప్రభాకర్‌రెడ్డి పోలీసులతో వాదనకు దిగారు. ఇసుక రీచ్ అనుమతులు వుంటే చూపాలని లేని పక్షంలో జెసిబిలను, టిప్పర్లను సీజ్ చేసి కేసులు నమోదుచేయాలని జె.సి ప్రభాకర్‌రెడ్డి పట్టుబట్టారు. ఈ విషయంపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి రిసీవ్డ్‌కాపీ ఇవ్వాలని పోలీసులను జె.సి ప్రభాకర్‌రెడ్డి కోరారు. రిసీవ్డ్ కాపీ ఇస్తామంటూనే ఆయనను పోలీసులు జీపులో ఎక్కించుకుని శింగనమల వైపు వెళ్లారు. దీంతో పోలీసు జీపును జె.సి అనుచరులు ఇతర వాహనాల్లో అనుసరించారు. మార్గమధ్యంలో పోలీసులు వారిని అడ్డుకుని పెద్దపప్పూరు పోలీసుస్టేషన్‌కు తీసుకొచ్చారు. దాదాపు మూడు, నాలుగు గంటల తరువాత జె.సి ప్రభాకర్‌రెడ్డిని పోలీసులు పెద్దపప్పూరు పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చి ఆయనపై కేసు నమోదు చేసి స్టేషన్ బెయిల్‌పై విడుదలచేశారు. ఈ సమయంలో పెద్దఎత్తున జె.సి అనుచరులు పోలీసుస్టేషన్ ముందు ఆందోళనకు దిగారు. పెద్దపప్పూరు పోలీసుస్టేషన్‌లో మనుషులను చంపిన చరిత్ర వుందని మా నాయకున్ని ఏమి చేస్తున్నారంటూ పోలీసులపై జె.సి అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా ఇసుక రీచ్ యదావిధిగా కొనసాగుతుండడం కొసమెరుపు.

## షార్‌లో హెచ్‌ఇఎంఎస్ఐ సిల్వర్ జూబ్లీ వేడుకలు ప్రారంభించిన సోమనాథ్

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ హై ఎనర్జీ మెటీరియల్స్ ఇండియా లిమిటెడ్ (హెచ్‌ఇఎంఎస్ఐ) రజతోత్సవ వేడుకలు గురువారం సాయంత్రం ప్రారంభించారు. శ్రీహరికోటలో జరిగిన ఒక కార్యక్రమంలో ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ ఈ వేడుకలను మొదలుపెట్టారు. 1998లో హెచ్‌ఇఎంఎస్ఐ కార్యక్రమాలు మొదలయ్యాయి. కేవలం అంతరిక్ష పరిశోధనా సంస్థ మాత్రమే కాకుండా దేశంలోని వివిధ రక్షణ, ఇతర ముఖ్యమైన రంగాల ప్రముఖ తయారీ కేంద్రాలు కలిసి ఒక గ్రూప్‌గా ఏర్పడి ఈ సంస్థను కొనసాగిస్తున్నాయి. రాకెట్ టెక్నాలజీని మరింత అభివృద్ధి పరచడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. చైర్మన్‌తో పాటు షార్ డైరెక్టర్ రాజరాజన్, గ్రూప్ డైరెక్టర్ కనకరాజు, దేశంలోని వివిధ ఇస్రో కేంద్రాల డైరెక్టర్లు, సీనియర్ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# భార్య శవాన్ని మోసుకెళ్తున్న అభాగ్యుడికి ఖాకీల సాయం


భార్యశవాన్ని భుజానవేసుకుని తీసుకువెళ్తున్న భర్త సాములు

**విజయనగరం (ప్రభాతవార్త) :** భార్య శవాన్ని భుజాన మోసుకొని వెళ్లిన భర్త.. కొడుకు మృతదేహాన్ని చేతలపై తీసుకెళ్లిన తండ్రి.. ఇలాంటి వార్తలను అప్పుడప్పుడూ పేపర్లు, టీవీల్లో చూస్తుంటాం. ప్రైవేట్ అంబులెన్స్‌లకు డబ్బులు ఇవ్వలేక.. ప్రభుత్వ ఆస్పత్రులను అంబు లెన్స్‌లను పంపించక.. కొందరు అభాగ్యులు.. భుజాలపైనా తమ అయినవారి మృతదేహాలను తీసుకెళ్లిన ఘటన గతంలో పలు చోట్ల జరిగాయి. ఈ కాలంలోనూ ఇలాంటి హృదయ విదారకర ఘటనలు జరగడం శోచనీయం. తాజాగా విజయనగరం జిల్లాలో కూడా ఇలాంటి ఘటనే జరిగింది. ఆస్పత్రిలో మరణించిన భార్య మృతదేహాన్ని ఇంటికి తరలించేందుకు డబ్బులు లేకపోవడంతో.. ఆమె భర్త భుజాలపైనే మృతదేహాన్ని తీసుకెళ్లాలనుకున్నాడు. అది కూడా తక్కువ దూరంకాదు. ఎపి నుంచి ఒడిశాకు..! అతడి కష్టాన్ని చూసి.. పోలీసులు చలించి పోయారు. అంబులెన్స్ ఏర్పాటు చేసి.. స్వస్థలానికి పంపించారు. పోలీసులంటే కాఠిన్యం అనే అందరూ అనుకునేది.. కరకు ఖాకీ దుస్తుల వెనుక చల్లని మనసుంటుందని నిరూపితమైన ఘటన ఇది. నిరుపేదలు దేశంలో చచ్చిన తరువాత కూడా వారికి కాటికి చేరడం కూడా కష్టమే అనే మరో జీవన సత్యాన్ని సైతం ఆవిష్కృతమైన సంఘటన ఇది. మార్గమధ్యంలోనే భార్య కన్నుమూస్తే ఆమె శవాన్ని 130 కిలోమీటర్లు మోసుకుని వెళ్లేందుకు సిద్ధమైన ఓ అభాగ్యుని దీన గాథ ఇది.
బుధవారం ఒరిస్సాకు చెందిన ఇది గురు అనే మహిళ విశాఖ జిల్లాలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చేరగా బతికే అవకాశం లేదని డాక్టర్లు చెప్పారు. దీంతో భర్త సాములు ఆమెను ఆటోలో కోరాపుట్ జిల్లాలోని సరోడా గ్రామానికి బయల్దేరాడు. ఖర్మ బాలేదు పేదవాడికి చావు కూడా కష్టంగానే వస్తుంది.. అందుకే ఆటో విజయనగరం రాగానే గురు ఆటోలోనే కన్నుమూసింది. ఇక శవాన్ని నేను అంతదూరం తేలేను అంటూ 2000 లాక్కుని ఆటోడ్రైవర్ అక్కడే దించేశాడు. సాములుకు తెలుగు రాదు.. చేతిలో చిల్లిగవ్వ లేదు.. జీవితాంతం భార్యను ఆదరిస్తానని పెళ్లినాడు ఇచ్చిన మాట గుర్తొచ్చింది. ఇక ఏం ఆలోచించలేదు.. జస్ట్ 130 కిమి నడిచేద్దాం అని నిర్ణయించుకుని భార్యను భుజాన వేసుకున్నాడు.. కన్నీళ్లు దారి కప్పేస్తున్నాయ్.. అడుగులు తడబడుతున్నాయ్.. భుజాన భార్య వేలాడుతోంది.. అయినా సాములు నడుస్తూనే ఉన్నాడు. ఈ విషయం ఏదోలా పోలీసులకు చేరింది. వెంటనే సీఐ తిరుపతి రావు, ఎస్సై కిరణ్ కుమార్ హుటాహుటిన వచ్చి సాములుకు ఊరడించి కాసిన్ని నీళ్ల తాగించి.. చేతిలో కొంత నగదు పెట్టి, అంబులెన్స్ ఏర్పాటు చేసి వారిని స్వగ్రామానికి పంపారు. పోలీసుల సహాయానికి సాములు కన్నీళ్ళతో కృతజ్ఞత తెలుపగా గురు శవాన్ని తీసుకుని అంబులెన్స్ ఒరిస్సావైపు దారితీసింది.

వార్త

కొన్ని విషయాలను వెల్లగక్కేముందు ప్రవర్తన, ప్రదేశం, సమయం అనే మూడు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.

-సాది

# ఫీజుల భారం తగ్గించలేరా?

ఒళ్లిఒర్లి వారుపోతారు, వండకతిని మనం పోదాం అన్నట్లుగా ఉంది ఫీజుల విషయంలో కొన్ని ప్రైవేట్ సంస్థల పాలకులు వ్యవహరిస్తున్న తీరు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటేఎక్కువ వసూలు చేయరాదని, చట్టపరమైన చర్యలు తప్పవని పాలకులు పదేపదే హెచ్చరిస్తున్నారు. కొన్ని విద్యాసంస్థలకు నోటీసులు కూడా ఇస్తున్నారు. మరొకపక్క ఈ ఫీజులభారం మోయలేమని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కొన్ని సందర్భాల్లో రోడ్లెక్కుతున్నారు. పాలక పెద్దలను కలిసి తమ గోడును విన్నవించుకున్నారు. కానీ ఇవేమీ పట్టనట్లుగా కొన్ని యాజమాన్యాలు వ్యవహరిస్తూ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఈ విద్యాసంవత్సరానికి సంబంధించి ఇంకా పరీక్షలు పూర్తికాలేదు.పరీక్షలకు తేదీలు మాత్రమే ప్రకటించారు. కానీ వచ్చే విద్యాసంవత్సరానికి సంబంధించి ఫీజుల వసూళ్ల కార్యక్రమం ఆరంభమైంది. కొన్ని యాజమాన్యాలు ఫీజులు రెట్టింపు చేశారు. ఈ దోపిడీ ఎల్‌కెజి నుంచి ఆరంభమవుతున్నది. ఎల్‌కేజికి లక్షలాది రూపాయలు వసూలు చేసేపాఠశాలలు పుట్టుకొచ్చాయి. పిల్లలనే కాదు వారి తల్లిదండ్రులను కూడా ఇంటర్‌వ్యూ చేసి ఆర్థికస్తోమత అంచనా వేసుకొని సీట్లు ఇస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలకు లోబడే తాము ఈ సీట్లు కేటాయిస్తున్నట్లు నామమాత్రపు రశీదులు ఇస్తున్నారు. ఏయే పాఠశాలల యాజమాన్యాలు ఇలా అధికఫీజులు వసూలు చేస్తున్నాయో కొన్ని నిర్దిష్టమైన ఆరోపణలతో గతయేడాది ఫిర్యాదు చేశారు. అంతకు ముందు కూడా ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి. తల్లిదండ్రులతో సంబంధిత అధికారులు, మంత్రులు చర్చలు కూడా జరిపారు. కానీ యాజమాన్యాలను మాత్రం ఈ దోపిడీ నుంచి అదుపు చేయలేకపోతున్నారు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు రకరకాల పేర్లతో వసూలు చేయసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వం రూపొందించిన చట్టం కానీ, నిబంధనలు కానీ అలాంటి వారిని ఏమీ చేయలేకపోతున్నాయి. విద్యనే కాదు విద్యార్థులతోసహా సంస్థలను అమ్ముకునే దుర దృష్టపు రోజులు దాపురించాయి. పుస్తకాల మోత కూడా పెరిగిపోయింది. ఇందులో కూడా ఆదాయం చూసుకుంటున్న సంస్థలు లేకపోలేదు. బాలబాలికలకు పుస్తకాల బరువు, తల్లిదండ్రులకు ధనభారం మోయలేనంతగా పెరిగిపోయింది. ఈ విద్యావ్యాపారం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. ఏనాటి నుంచో ఉంది. కానీ రానురాను పెరిగిపో తుండడం ఆందోళన కలిగించే అంశం. ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలేకానీ, ప్రైవేట్ బడులులేవు. ఎక్కడో పట్టణాల్లో అక్కడక్కడ ప్రైవేట్ బడులు నడిచేవి. వాటిలో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవికావు. లాభనష్టాలతో సం బంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు ప్రజలకు సేవలు అందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల వాటిని అరికట్టాల్సిన అవసరం ఆనాడు లేకపోయింది. అందుకే చట్టాల అవసరాలు అంతగా తలెత్తలేదు. కానీ పరిస్థితులు మారిపోయాయి. ఎయిర్ కండిషన్ రూమ్‌లు, బస్సులు, డ్రస్సులు అంటూ ప్రతి దాంట్లో వ్యాపార ధోరణితో కొన్ని యాజమాన్యాలు వ్యవహరించడం అత్యంత దురదృష్టకరం.పోనిప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుస్తున్నాయంటే అదీలేదు. అసలు తనిఖీలే కరవైపోయాయి. సైన్స్ ల్యాబ్‌లు, ఆటస్థలం, గ్రంథాలయం వంటి ప్రాథమిక వసతులు కూడా ఉన్నా లేకపోయినా పట్టించు కోవడం లేదు. ఇరుకుగదుల్లో, గాలి, వెలుతురు లేకుండా ఉన్న భవనాల్లో నడుపుతున్నారు. ఇదంతా ఒక ఎత్తు అయితే అసలు అనుమతులు లేకుండా నడుస్తున్న విద్యాసంస్థలు ఎన్నో ఉన్నాయి. ఈ విద్యాసంవత్సరానికి సంబంధించి కూడా దాదాపు ఇరవైకి పైగా కళాశాలలకు గుర్తింపు లేదని ఆ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు వేరే గుర్తింపు పొందిన కళాశాలల నుంచి పరీక్షలు రాయాలని ఘనత వహించిన ఇంటర్మీడియేట్ బోర్డు ఆదేశాలు ఇచ్చింది. ఇంతకాలం ఏమిచేసినట్టు? తీరా పరీక్షలు వస్తున్న సమయంలో ఆదేశాలు వస్తే ఆ విద్యార్థుల పరిస్థితి ఏమిటి? పాఠశాలలు కూడా ఎన్నో అనుమతులు లేకుండా నడుస్తున్నాయి. ఇవేమీ రహస్యంగా మూడోకంటికి తెలియకుండా నడిచేవి కాదు. బాహా టంగా బోర్డుపెట్టి ప్రకటనలు ఇచ్చుకుంటూ ఇంటింటికి తిరిగి తల్లిదండ్రుల ఒప్పించి తమ పాఠశాలల్లో చేర్చుకుంటున్నారు. ఇలా అక్రమంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనంగా ఉంటున్నారు. ఎప్పుడో ఒకసారి విద్యాసంవత్సరం ఆరంభంలో అలాంటి పాఠశాలల్లో చేర్చవద్దని పత్రికా ప్రకటనలు ఇచ్చి తమ బాధ్యత తీరినట్లుగా చేతులు దులుపుకుంటున్నారు. వారిపై క్రిమినల్ కేసులు ఎందుకు పెట్ట లేకపోతున్నారో అర్థంకాదు. ఉన్నత విద్య పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది సామా న్యులకు అందుబాటులో లేకుండాపోతున్నది. కొన్ని ప్రైవేట్ కాలేజీలు ఇంటర్మీడియేట్ రెండేళ్లకు అన్ని ఖర్చులతో కలిసి పది లక్షల రూపాయల వరకు వసూలు చేస్తున్నాయి. ఇంజినీరింగ్ విద్యపరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఇప్పటికే లక్షలాది మందిఇంజినీర్లు ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఇక మెడికల్ విద్య అనేది అందని ద్రాక్షపండుగా తయారైంది. మెడికల్ సీటు ఎనభై లక్షలనుంచి కోటి వరకు అమ్ము కుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విద్యావ్యాపారం గూర్చి పాలకులకు తెలియంది ఏమీలేదు.అంతా బహిరంగమే.చదివిన వారిని, చదువుకుంటున్నవారిని ఎవరిని అడిగినా కథలు కథలుగాచెప్తారు.ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం.

కవి బాధ్యత జాతిని గురించి పరిశీలించడమే కానీ, వ్యక్తిని గురించి ఆలోచించడం కాదు.



శామ్యూల్ జాన్సన్

ప్రపంచంలో ఎలాంటి సన్నాహం అవసరం లేని వృత్తి రాజకీయాలు ఒక్కటే.



రాబర్ట్ లూయిస్ స్టీవెన్‌సన్

## ప్రజావాక్కు

### పౌర స్పందనకు తిలోదకాలు!

నేటి స్వార్థపూరిత సమాజంలో 90శాతం జనాభా నీతి,నిజాయితీ,న్యాయం,మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారు. వారికి చేసిన మేలును తుంగలోతొక్కి చిన్న, పెద్దమనుషులు అని చూడకుండా తమకు గిట్టనివారిపై దారికాచి దౌర్జన్యాలు, దాటి హత్యాయత్నానికి పాల్పడుతున్నారు. కుటుంబ తగాదాలు, అణచివేత ధోరణి, పాతకక్షలతో కక్ష సాధిస్తున్నారు. అందులో సంఘం, కులాలు,పాలొళ్లవంటి వర్గీయుల్లోని అమాయకులను ఘోరమైన చిత్రహింసలకు గురి చేస్తున్నారు. జుట్టుపట్టి కొట్టి, బూతులు తిడుతూ మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారు. అయితేకళ్లముందే ఇంతజరుగుతున్నా తమకు పట్టనట్టు సమాజం, ప్రజలు, పౌరులు ప్రతిస్పందనకు తిలోదకాలిస్తున్నారు. అన్యాయాన్ని అడ్డుకోకుండా చోద్యం చూస్తున్నారు. అంతేకాకుండా నిజమేదో,అబద్ధమేమిటోతెలుసుకోకుండానే బాధితులనే ఈసడిస్తూ ఆరోపణలు, విమర్శలు చేయడం గమనార్హం.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### చిట్‌ఫండ్స్ మోసాలు అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్‌చిట్‌ఫండ్స్ మోసాలు శృతిమించిపోతూ ఉన్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొన్నిచిట్‌ఫండ్స్ సంస్థలు ప్రజలు,ఉద్యోగులు, ఉపాధ్యాయుల నుండి చిట్టీలు వేయించుకుని ప్రతినెలా చిట్టీ డబ్బులు తీసుకుని చిట్టీ పూర్తి అయిన తర్వాత కూడా చిట్టీల డబ్బులు ఇవ్వకపోవడంతో వారు నరకయాతన పడుతూ ఆయాచిట్‌ఫండ్స్ సంస్థలు ముందుధర్నాలు,గొడవ చేస్తున్న సందర్భాలుఎక్కువగా ఉంటున్నాయి.అనేక చిట్‌ఫండ్స్ సంస్థలు చిట్ వసూళ్ల పేరు మీద కోట్లాది రూపాయలు కూడబెట్టి ఇల్లు, భూములు కొంటూ వారి ఆస్తులు పెంచుకుంటూచీటీలు వేసేవారికి ఎగనామం పెడుతూ ఉన్నారు. పోలీసుశాఖ స్పందించి చిట్‌ఫండ్స్ సంస్థల ఆగడాలను అరికట్టి చిట్టీదారులకు డబ్బులు అందేలాచర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రజల తీర్పుతో మార్పురావాలి

మేధావులు, ఐఎస్, ఐపిఎస్‌లు నిజాయితీపరులు రాజకీయాల్లోకి వచ్చారు. పార్టీలు పెట్టారు ఎన్నికల్లో పోటీ చేశారు. అయితే ప్రజలు వీరి పార్టీలను ఆదరించలేదు. పోటీ చేసిన వారిని గెలిపించలేదు. జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలకు చెందిన రౌడీలు,గూండాలు,అవినీతిపరులు, నేరచరితగలవారు కోటీశ్వరులను గెలిపించారు. వారిచేతులకి అధికారాన్ని అందించారు. ఇలా చేసి ప్రజలుచాలా పెద్దతప్పుచేశారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### మంత్రి ధర్మాన వ్యర్థ ప్రేలాపనలు!

చంద్రబాబు వస్తే ముందు తుపాకీ పేలేది వలంటీర్ మీదేనని మంత్రిధర్మాన బెదిరింపులు హాస్యాస్పదంగా ఉన్నాయి. వలంటీర్ల మీద విశ్వాసం లేకే వారి మీద నిఘా పెట్టారు. వారిపై ఓ చదువు, సంధ్యలేని మరో క్లస్టర్ ఇన్‌ఛార్జీని నియమించారు. అధికారంలోకి వస్తే వలంటీర్లకు మెరుగైన అవకాశాలు కల్పిస్తామని చంద్రబాబు ఇప్పటికే చెప్పారు. నిజానికి ఈ వలంటీర్లుగా సేవలు కొనగిస్తున్న వారంతా వైకాపా కార్యకర్తలుకాదు. కుటుంబాలు గడవక వేన్నీళ్లకు చన్నీళ్ల తోడైనట్లుగా జీవనం కోసం గతిలేక విధులు నిర్వహిస్తున్నారు. వారి మీద వార్డు మెంబర్ల నుంచి మంత్రుల వరకు పెత్తనం చెలాయిస్తున్నారు. ఈ ఒత్తిళ్ల తట్టుకోలేక గడచిన మూడు సంవత్సరాల్లో యాభైశాతం మంది గుడ్‌బై చెప్పారు.ఇంకా చెప్పాలంటే ఈ అసమర్థ పాలనతో వలంటీర్లతోసహా ఎవరూ సంతోషంగా లేరు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అందరిని ఆకర్శిస్తున్న ప్లాస్టిక్ దుస్తులు

ప్రధాని మోడీ నిన్నటి రోజున ధరించిన నీలిరంగు జాకెట్ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. అందుకు కారణం ఆ జాకెట్ వాడిపారేసిన ప్లాస్టిక్ బాటిళ్లతో తయారు చేయడం. ఆ జాకెట్ ధరించి ప్రధాని మోడీ పార్లమెంటుకు హాజరు కావడం ప్రపంచఅధినేతలకు స్ఫూర్తిదాయకంకావాలి.ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఈ జాకెట్‌ను ఇండియా ఎనర్జీ వీక్ కార్యక్రమంలో ప్రధానిమోడీకిబహుకరించింది.పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్న భారతదేశ ప్రధాని రీసైకిల్ చేసిన బాటిళ్లతో తయారైన వస్త్రం ధరించడం అందరికీస్ఫూర్తిదాయకం. కేవలం28 బాటిళ్లతో ఒక వ్యక్తికి అవసరమైన దుస్తులు తయారు చేయవచ్చని తయారీ సంస్థ తెలిపింది.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పెరుగుతున్న నిరుద్యోగం

దేశంలో,రాష్ట్రంలోనిరుద్యోగంరోజురోజుకూ పెరిగిపోతూ ప్రస్తుతం గత 40ఏళ్లలో కెల్లా గరిష్ట స్థాయికి చేరుకుందన్న సెంటర్ ఫర్ మానిటరింగ్ ఫర్ మానిటరింగ్ ఎకనామీ వారి వార్షిక నివేదికఆందోళన కలిగిస్తోంది. కరోనా సమయంలో మూతబడిన అయిదులక్షలచిన్న,మధ్యతరహా పరిశ్రమలు ఇంతవరకు తెరుచుకోకపోవడం కూడా నిరుద్యోగం పెరిగిపోవడానికి ఒక కారణం. పట్టణాలు,నగరాల్లో నిరుద్యోగశాతంలో పెరుగుదల కనిపించింది. ఈ తరహా పరిణామాలు ఈ మధ్యకాలంలో ఎప్పుడూ లేవని, తక్షణమే నివారణ చర్యలను తీసుకోవాల్సి ఉంటుందన్న నిపుణుల హెచ్చరికలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గ్రామీణ యువతకు నాణ్యమైన విద్య అందేనా?

**ఈ డిజిటల్ యుగంలో సాంకేతికత సమాజంలోని ప్రతి అంశాన్ని స్పృశిస్తున్నప్పుడు, దానిని నాట కీయంగా మారుస్తున్నప్పుడు, గ్రామీణ విద్య కూడా సాంకేతికతను సముచితంగా ఉపయోగించడం ద్వారా గొప్పగా ప్రయోజనం పొందుతుంది. ఆన్‌లైన్ బోధనను సులభతరం చేసే స్మార్ట్‌తరగ తులు నిర్వహించాలి. తరగతులకు హాజరుకాలేని విద్యార్థులకు బోధించడం కోసం దీనిని ఉపయోగించాలి. గ్రామీణ విద్యకు ఈ-లెర్నింగ్ టెక్నాలజీలు అవసరం. ఇదే కాకుండా గ్రామీణ భారతదేశంలోని విద్యావ్యవస్థలో ఆడియో, వీడియో సమావేశాలు భాగం చేయాలి. పాఠశాలల్లో ఉపాధ్యాయులకు గాడ్జెట్లు సరిగా లేవు. కాబట్టి విద్యార్థులకు నోట్లు, నోటీసులు ఇవ్వడానికి ఉపా ధ్యాయులకు ప్రింటర్లు, ల్యాప్‌టాప్‌లు ఇవ్వాలి.**

దండంరాజు రామచందర్ రావు

భారతదేశానికి గ్రామాలు పట్టుకొమ్మలు, పునాదులు వంటివి కూడా. అలాంటి గ్రామాల్లో ఉన్న యువకులకు ఉచితంగా విద్యాబుద్ధులు నేర్పించే బాధ్యత ప్రభుత్వానిదే. అన్ని దానముల కంటే విద్యాదానం గొప్పది. విద్య లేనివాడు వింత పశువు అను సామెతలు వాడుకలో ఉన్నాయి. అందుకోసం భారతదేశం అంతటా సార్వత్రిక విద్యను విస్తృతస్థాయిలో ఏర్పాటు చేయాలి. ఫలితంగా అధిక యువ జనాభా ఆర్థిక వ్యవస్థకు దోహదకారిగా ఉంటుంది. గత మూడు దశాబ్దాలుగా భారతదేశంలో విద్య చాలావరకు మెరుగుపడింది. చాలా మంది పిల్లలకు పాఠశాలలు అందుబాటులోకి వచ్చాయి. విద్యార్థుల సంఖ్య, హాజరు రెండూ అత్యధిక స్థాయిలో ఉన్నాయి. పిల్లల ఉచిత, నిర్బంధ విద్య (ఆర్‌టిఇ) చట్టం, 2009 విద్యార్థులకు నాణ్యమైన విద్యకు భరోసా కలిగిస్తున్నది. ఈ చట్టం ఫలితంగా అన్ని ప్రాంతీయ, సాంస్కృతిక, సామాజిక ఆర్థిక సంస్థల్లో సవాళ్లు, విస్తారమైన మానవ వనరుల నిజమైన సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి, దేశాన్ని విద్యాపరంగా వెనుకబడి ఉంచకుండా దోహదం చేస్తున్నది. ప్రతి సంవత్సరం దాదాపు 30 మిలియన్ల మంది యువత దేశంలో జోడించబడుతున్నారు. ఏదిఏమైనప్పటికీ భారతదేశం అంతటా సార్వత్రిక విద్యను సాధించకపోతే భారతదేశం అధిక యువజనాభా ఆర్థిక వ్యవస్థకు నిరోధకంగా ఉంటుంది. విద్యను మెరుగుపరచడం అనేది పెట్టుబడికి కీలకమైన అంశం. దాని యువ శ్రామికశక్తిని ప్రభావితం చేయడం ద్వారా స్థిరమైన ఆర్థిక వృద్ధిని సాధించడానికి దోహదపడుతుంది. ప్రాథమిక విద్యలోని బలహీనమైన పునాది లక్షలాది మంది పౌరుల జీవితాలను, వృత్తిని, ఉత్పాదకతను పెడదారిన నడిపిస్తుంది. జనాభాలో దాదాపు 80 శాతం మంది గ్రామీణంలో నివసిస్తున్నందున అక్కడ విద్యపై ఎక్కువ శ్రద్ధ పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. పాఠశాలలకు హాజరయ్యే గ్రామీణ విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ ఐదవ తరగతి తరువాత చదువుతున్న విద్యార్థులు ఎక్కువ మంది విద్యార్థులు రెండవ తరగతి పాఠ్యపుస్తకాన్ని చదవలేకపోతున్నారని, సాధారణ గణిత సమస్యలను పరిష్కరించలేకపోతున్నారని వివిధ నివేదికలు తెలుపుతున్నాయి. అంతేకాకుండా గణితం పఠనం స్థాయి మరింత అతి తక్కువ స్థాయిలో ఉంటున్నది. భారతదేశంలోని గ్రామీణ విద్యావ్యవస్థను పీడిస్తున్న కొన్ని ప్రధాన సమస్యలు నాణ్యత, బోధనా అభ్యాస సౌకర్యాలు, ప్రాథమిక మౌలిక సదుపాయాలకు సంబంధించినవి. ఉపాధ్యాయుల కొరత, గైర్హాజరు, బోధనలో నాణ్యతాలోపం నేరుగా అభ్యాసన ఫలితాలపై ప్రభావం చూపుతుండగా, తరగతి గదులు, బెంచీలు, బ్లాక్‌బోర్డులు, ఆటస్థలాలు,మరుగుదొడ్లు, నీరు మొదలైన వాటిలో పేలవమైన, సరిపోని మౌలిక సదుపాయాలు కూడా నాణ్యమైన విద్యను అందించడానికి, తయారు చేయడానికి ఆటంకం కలిగి



స్తాయి. ఫలితంగా పిల్లలు ఈ పాఠశాలపై ఆసక్తి కనపరచడం లేదు. భారతదేశాన్ని బలమైన దేశంగా మార్చడానికి ప్రాథమిక, గ్రామీణ స్థాయిలలో పునాది వేయాలి. కాబట్టి విద్య,నాణ్యత మొదటి నుండి అద్భుతమైనదిగా ఏర్పరచాలి. బోధనా విధానంలో ప్రతిభను పెంపొందించే విధానాల నుంచి విద్యావ్యవస్థలో పూర్తి సంస్కరణ అవసరం. ఉపాధ్యాయులు విద్యకు వెన్నెముక. ఉత్తమ ఉపాధ్యాయులను నియమించడానికి వారిని నిమగ్నమైన, ప్రేరణంగా ఉంచడానికి, వారిని మరింత జవాబుదారీగా చేయడం ద్వారా వారి గైర్హాజరీని తగ్గించడానికి, వారి నైపుణ్యాలను పెంపుదల చేయడానికి క్రమం తప్పకుండా సేవా శిక్షణ, సామర్థ్యాన్ని పెంపొందించడానికి అన్ని ప్రయత్నాలు చేయాలి. పాఠశాలల్లో ముఖ్యంగా గ్రామాలలో విద్యార్థుల హాజరును మెరుగుపరచడానికి, పాఠశాల పాఠ్యాంశాల్లో పాఠ్యేతర కార్యకలాపాలు, వినోదాత్మక అభ్యాస వ్యాయామాలు ఉండాలి. విద్య, పాఠ్యపుస్తకాలను ఆసక్తికరంగా మార్చాలి. వారి సంస్కృతి, వారి సంప్రదాయాలు, విలువలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు కూడా ఉండాలి. తద్వారా వారికి చదువుపై ఆసక్తి ఏర్పడుతుంది. ఉచిత విద్య ఉన్నప్పటికీ చాలా మంది డ్రాప్-అవుట్ల వెనుక ఉన్న కారణాలను కనుగొనాలి. ఎందుకంటే ఇది పురోగతి రహదారికి ఆటంకంగా ఉంటుంది. విద్య, ప్రాముఖ్యతను వారికి అర్థమయ్యేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ఖచ్చితంగా సహాయకరంగా ఉంటుంది. వీధి నాటకాలు, తల్లిదండ్రులతో త్రైమాసిక ప్రాతిపదికన సమావేశాలు నిర్వహించడం ద్వారా విద్యార్థి తన జీవితంలో రాణించగలడు. ఆడపిల్లల చదువుకు పెద్దపీట వేయాలి. మన దేశంలో బాలికా విద్య అభివృద్ధి చెందినప్పటికీ ఈ రంగంలో చాలాకృషి చేయాల్సి ఉంది. ఈ డిజిటల్ యుగంలో సాంకేతికత సమాజంలోని ప్రతి అంశాన్ని స్పృశిస్తున్నప్పుడు, దానిని నాటకీయంగా మారుస్తున్నప్పుడు, గ్రామీణ విద్య కూడా సాంకేతికతను సముచితంగా ఉపయోగించడం ద్వారా గొప్పగా ప్రయోజనం పొందుతుంది. ఆన్‌లైన్ బోధనను సులభతరం చేసే స్మార్ట్‌తరగతులు నిర్వహించాలి. తరగతులకు హాజరుకాలేని విద్యార్థులకు బోధించడం కోసం దీనిని ఉపయోగించాలి. గ్రామీణ విద్యకు ఈ-లెర్నింగ్ టెక్నాలజీలు అవసరం. ఇదే కాకుండా గ్రామీణ భారతదేశంలోని విద్యావ్యవస్థలో ఆడియో, వీడియో సమావేశాలు భాగం చేయాలి. పాఠశాలల్లో ఉపాధ్యాయులకు గాడ్జెట్లు సరిగా లేవు. కాబట్టి విద్యార్థులకు నోట్లు, నోటీసులు ఇవ్వడానికి ఉపాధ్యాయులకు ప్రింటర్లు, ల్యాప్‌టాప్‌లు ఇవ్వాలి. సాంకేతికతను ఉపయోగించడం ద్వారా అర్హత లేని ఉపాధ్యాయుల సమస్యను కూడా పరిష్కరించవచ్చు. గ్రామీణ పాఠశాలల్లో డిజిటల్ కంప్యూటర్, ఎయిడెడ్ విద్యను ప్రవేశపెట్టిన ప్రతిచోటా డ్రాపౌట్ రేట్లు చాలావరకు తగ్గాయి. ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంలో అనేక కార్యక్రమాలు గ్రామీణ భారతదేశాన్ని సాంకేతిక పరిజ్ఞానం, మెరుగైన విద్యను అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. ఈ ప్రయత్నాలు సానుకూల ఫలితాలను ఇచ్చాయి. అత్యవసర భావంతో సరైన పరిష్కార చర్యలు చేపట్టాలి. గ్రామీణ పిల్లలకు మెరుగైన అభ్యాస వాతావరణాన్ని సృష్టించాలి. తద్వారా వారు దేశ నిర్మాణ ప్రక్రియలో పాల్గొనగలుగుతారు. భావి భారత పౌరులుగా ఎదగడానికి ఎంతో సహాయకారిగా ఉంటుందని అనడంలో సందేహం లేదు. ●

# పేదలకు మరింత భరోసా ఇచ్చిన బడ్జెట్

సంపత్ గడ్డం

తెలంగాణ రాష్ట్రం అంతా ఉత్కంఠగా ఎదురుచూసిన 2023-24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ దేశం నివ్వెరపోయేలా గర్వంగా ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కేవలం 9 సంవత్సరాల్లోనే దేశ ప్రపంచ స్థాయి గుర్తింపును అందుకోగలిగింది. అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకువస్తున్న అనేక సంక్షేమ ఆవిష్కరణలు అనే విషయాన్ని చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్రం అనేక త్యాగాలతో ఏర్పడిన రాష్ట్రం. నీళ్లు, నిధులు నియామకాల విషయంలో విద్య, ఉద్యోగ, రైతాంగాన్ని ఉమ్మడి రాష్ట్రంలో పూర్తిగా నిర్లక్ష్యం జరిగి నామరూపాలు లేకుండా తెలంగాణను విధ్వంసం చేసే ప్రయత్నం జరిగింది. కానీ ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని ఆవిష్కరిస్తున్నారు. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు అనే మాటను సాక్ష్యాత్కరిస్తున్నారు. గ్రామస్థాయి నుంచి అభివృద్ధికి విశేష కృషి జరుగుతోంది. మానవీయ పథకాలలో గుణాత్మక మార్పుకోసం కెసిఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారనడానికి 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెటే సాక్ష్యంగా నిలుస్తుంది. కేంద్రం చేయని పని తెలంగాణ చేసి చూపుతుంది. దేశంలో ఉన్న ప్రభుత్వ పెద్దోళ్లకు అండగా నిలిచే ఎన్నికల పద్ధులతో వివక్షకు పాల్పడుతుంది. కానీ తెలంగాణ రాష్ట్రం సబ్బండ వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పేదలను పెద్దోళ్లుగా నిలిపేలా ఈసారి బడ్జెట్ ఉండడం పేదలకు నిజంగా కొండంత ధైర్యాన్నిచ్చినట్లయింది. గత సంవత్సరం మార్చిలో ప్రవేశపెట్టిన బడ్జెట్ 2లక్షల 56వేల కోట్లు కాగా ఈసారి అదనంగా దాదాపు మూడు లక్షల కోట్లకు దగ్గరగా 2 లక్షల 90వేల 396 కోట్లు ప్రవేశపెట్టి పేదల, బడుగు, బలహీన వర్గాల గుండెలకు అండగా నిలబడింది. సమగ్రాభివృద్ధే లక్ష్యంగా కొండంత భరోసానిచ్చింది. తెలంగాణ ప్రగతిని ప్రపంచ నలుమూలల వ్యాపింపచేసేలా ఆర్థికభరోసా ఇచ్చింది. తెలంగాణ ఏర్పడిననాటి నుంచి ఓ మోడల్ రాష్ట్రంగా అభివృద్ధి పరుచుకుంటూ సంపదను పెంచుతూ పేదలకు పంచుకుంటూ పోతుంది. ఎటువంటి అంకెల గారడీ లేదు. ఎటువంటి ప్రలోభాలులేవు. ఒకనాడు వ్యవసాయమంటేనే దండగా అని భావించే పరిస్థితులు. కరెంటు కష్టాలు, నీటి సమస్యలతో తల్లడిల్లిన నేల నేడు అన్నపూర్ణగా విరిసిల్లుతుంది. యేటేటా రైతును రాజును




చేసేందుకు బడ్జెట్ ఉంచుతోంది. నాడు ఆత్మహత్యలు కలిగిన తెలంగాణగా ఉంటే నేడు తెలంగాణ రైతన్న దేశానికి అన్నం పెట్టేస్థాయికి ఎదిగారు. ఈసారి రైతాంగానికి కెసిఆర్ పెద్దపీట వేశారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్‌సబ్సిడీలు మాఫీతోపాటు వ్యవసాయానికి 26వేల కోట్లు కేటాయించడంతోపాటు రైతురుణ మాఫీకి ఆరువేల కోట్లు కేటాయించి వారిని అగ్రస్థానంలో ఉంచారు. ఒకనాడు పేదోళ్లు చదవడానికి ఏ అవకాశం లేని తెలంగాణలో నేడు 1002 గురుకులాల ద్వారా ఐదు లక్షల మంది విద్యార్థులు ఇంగ్లీషుమీడియం విద్యనభ్యసించడం పేదోళ్ల ఇళ్లల్లో విజ్ఞానవంతమైన కాంతులు ప్రకాశించేలా కృషి జరుగుతుంది. అందుకోసం మరింత మెరుగైన విద్యాప్రమాణాలు పెంచి రేపటి గుణాత్మక సమాజానికి విద్యనే ప్రధాన ఆయుధం కాబట్టి విద్యాశాఖకు 19వేల 90కోట్లు కేటాయించడం తెలంగాణ విద్యారంగం అతితొందరలోనే ఆధునీకరణ సాధిస్తుందని చెప్పవచ్చు. వైద్యం అందక కార్పొరేట్ వైద్యం చేయించుకోలేని దిక్కులేని పరిస్థితుల్లో నుంచి నేడు సాంకేతిక ప్రమాణాలతో ప్రభుత్వ దవాఖానాల్లో వైద్యం అందుతుంది. వైద్యం,ఆరోగ్య సంక్షేమానికి 12వేల కోట్లు కేటాయించడమంటే ఆరోగ్య తెలంగాణ కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది. ముఖ్యంగా దళితుల జీవితాల్లో గుణాత్మక మార్పు తెచ్చే పథకం దళితబంధు. ఒకప్పుడు ట్రాక్టర్, కారు డ్రైవర్లుగా ఉన్న దళితులు నేడు వాటికి యజమానులు అవుతున్నారు. 10 లక్షల యూనిట్‌తో దళితులను వ్యాపారవేత్తలుగా చేయడానికి కృషి ముమ్మరంగా సాగుతోంది. అందుకు 17,700 కోట్ల బడ్జెట్ ఉండడం దళితుల ఆర్థిక అభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఎస్సీల సంక్షేమానికి ఎస్సీ ప్రత్యేకనిధి కింద 36వేల 750 కోట్లు కేటాయించడం శుభపరిణామం. ఎస్టీ ప్రత్యేక నిధి కింద 15వేల 233 కోట్లు, మహిళాశిశు సంక్షేమానికి 2131 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి 2200ల కోట్లు కేటాయించి సబ్బండ వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి గుండె నిబ్బరం ఇచ్చేలా తెలంగాణ సర్కారు మరోసారి రూపకల్పన చేయడం శుభపరిణామం. ఇప్పటికే అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తూ దేశానికి తెలంగాణ దిక్సూచిగా మారింది. తను ఎదుగుతూ ప్రపంచస్థాయి పరిశ్రమలకు తెలంగాణ వేదికగా నిలుస్తోంది. అడుగడుగునా దగాపడ్డ తెలంగాణ నేడు అద్భుత శక్తిగా అవతరిస్తుంది. ఆధునికతతో తెలంగాణ విజ్ఞానవంతంగా రాణిస్తుంది. పల్లెల్లోని ప్రతిభను ప్రపంచస్థాయికి పరిచయం చేస్తూ తెలంగాణ గొప్పశక్తిగా అవతరిస్తున్నది. అసలైన దేశ సంపదగా కృషి చేయాలి. ●

# ఎగువభద్ర నిర్మాణంతో ఎడారి కానున్న రాయలసీమ

డా.యం. సురేష్‌బాబు

బచావత్ ట్రిబ్యునల్ నీటి కేటాయింపులు చేయకున్నా 29.5 టిఎంసి నీటిని వినియోగించుకోవడానికి అప్పర్ భద్ర ప్రాజెక్టు ద్వారా కర్ణాటక ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కర్ణాటక ఎగువ భద్ర ప్రాజెక్టుతో రాయలసీమ ఎడారిగా మారుతుంది. ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా గుర్తించడంతో తెలుగు రాష్ట్రాలకు నీటి కష్టాలు తప్పవు. కర్ణాటకలో నిర్మిస్తున్న అప్పర్ భద్ర ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో రూ. 5,300 కోట్లు కేటాయించడం రాయలసీమ నీటి వనరులకు తీవ్ర ప్రమాదంగా మారింది.నిత్యం కరవులకు గురవుతున్న రాయలసీమ జిల్లా ప్రజలకు కొంతవరకైనా సాగు, తాగునీరు అందించే తుంగభద్ర ప్రాజెక్టుపైన నిర్మించే 'ఎగువభద్ర' వల్ల రాయలసీమఎడారిగా మారనున్నది. రానున్న ఎన్నికల్లో గెలవడం కోసం రాయలసీమను బలిపెట్టడానికి సిద్ధమై అప్పర్ భద్ర ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తున్నది.రాయలసీమ డిక్లరేషన్ అంటూ హడావుడి చేసిన ఆంధ్ర బిజెపి నాయకులు మౌనముద్రలో ఉన్నారు. రాష్ట్ర నీటి వాటాను, ప్రభుత్వ అభ్యంతరాలను ఏ మాత్రం ఖాతరు చేయకుండా 'అప్పర్ భద్ర'కు అనుమతులు, నిధులు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం నిరంకుశ చర్యలపై పోరాడాల్సిన వైసిసి, టిడిపి తక్షణ రాజకీయ ప్రయోజనాల కోసం తాపత్రయపడుతున్నాయి. తుంగ,భద్ర నదుల ద్వారా వచ్చే నీటిని తుంగభద్ర డ్యామ్‌లో నిల్వ చేసి అక్కడి నుండి కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటు, ప్రస్తుత తెలంగాణ రాష్ట్రాలకు దామాషా ప్రకారం పంపిణీ జరిగింది. కర్ణాటకలో ప్రస్తుతం భద్రావతి నది పైభాగాన కర్ణాటక పశ్చిమ ప్రాంతంలో అప్పర్ భద్ర మేజర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. తుంగ,భద్ర నదుల నుండి నీటిని తోడుకోవడం ద్వారా కర్ణాటకలోని వెనుకబడిన చిత్రదుర్గ, చిక్‌మగళూరు, దావణగెరె, తుముకూరు జిల్లాల్లో దాదాపు, 2,25,515 హెక్టార్లకు సాగునీరు అందించడానికి ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు. ఖరీఫ్ సీజన్‌లో నికరమైన నీటిని ఈ జిల్లాలకు అందించడం, భూగర్భ జలాలను అభివృద్ధి చేయడం, తాగునీటి కోసం 367 చెరువులను 50 శాతం సామర్థ్యంతో నింపడం ఈ ప్రాజెక్టుప్రధాన లక్ష్యాలుగా కర్ణాటక ప్రభుత్వం నిర్ణయించింది. 2018-19 ధరల ప్రకారం ఈ ప్రాజెక్టు అంచనా రూ. 21,473.67 కోట్లు. ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విన్నవించడం, కేంద్రం ఆమోదించడం జరిగింది. కృష్ణా బేసిన్‌లో భాగంగా ఉన్న తుంగభద్ర డ్యామ్‌పై దిగువనున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అభిప్రాయాలను,అభ్యంతరాలను ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోలేదు. రెండు దశల్లో పూర్తి చేయనున్న ఈ ప్రాజెక్టు ద్వారా మొదటి దశలో 17.4 టిఎంసిలు, రెండవ దశలో 29.9 టిఎంసిల నీటిని కర్ణాటక తుంగభద్ర డ్యామ్‌లోకి రాకుండా తోడేసుకుంటుంది. ఆ మేరకు దిగువనున్న హెచ్‌ఎల్‌సి, ఎల్‌ఎల్‌సి, పోతిరెడ్డిపాడు, రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ కింద ఉన్న ఆయకట్టు పూర్తిగా నష్టపోతుందని ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో తీవ్ర అభ్యంతరాలు పెట్టాయి. చట్టాల మీద, ప్రజాస్వామ్య వ్యవస్థ



మీద ఏమాత్రం గౌరవం లేని కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా అప్పర్ భద్ర నిర్మాణానికి సిద్ధమైంది. ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక కర్ణాటకలోని కరవుప్రాంతాలను అభివృద్ధి చేయడంకంటే ఈప్రాజెక్టు గురించి నాలుగు జిల్లాల్లో ప్రచారం చేసుకొని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి లబ్ధిపొందడమే ప్రధానఅంశంగా ఉంది. పాలకుల నిర్లక్ష్యం కారణంగానే సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం జరగడం లేదు. కృష్ణా,తుంగభద్ర నదులలో నీరుఉన్నా ప్రతియేటా రాయలసీమకు కరవు తప్పడం లేదు. ప్రభుత్వాలు ప్రకటనలు, బూటకపు వాగ్దానాలకే పరిమితమయ్యారు. రాయలసీమలోని ఎనిమిది జిల్లాల్లో సిద్ధేశ్వరం అలుగు ఉద్యమం స్ఫూర్తితో చట్టబద్ధ నీటిహక్కుల సాధనకు ప్రజా ఉద్యమం చేసి సిద్ధేశ్వరం అలుగు సాధించేవరకు పోరాడాల్సిన అవసరం ఉంది. దాదాపు శతాబ్దం పాలకుల నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యం. ఫలితంగా రతనాల సీమగా ఉండాల్సిన రాయలసీమ నేడు కరవుసీమగా మారి ప్రపంచం ముందు సాయం కోసం దీనంగా నిలబడిన దైన్యస్థితి. రాయలసీమకు నికరజలాల కేటాయింపులో అన్యాయం జరిగింది. అదే సందర్భంలో 133.7 టిఎంసిలలో కనీసం సగం నీటిని కూడా వాడుకోలేకపోతున్నారు. ప్రాజెక్టుల వారీగా పరిశీలిస్తే తుంగభద్ర హైలెవల్ కెనాల్‌కి ఉన్న 32.5 టిఎంసిలలో 17,18 టిఎంసిలు మాత్రమే వాడుకుంటున్నారు. ఎల్ఎల్సీ 29.5 టిఎంసిలలో 11 టిఎంసిలు మాత్రమే వాడుకుంటున్నారు. కెసి కెనాల్‌కు 39.9టిఎంసిలు ఉండగా ప్రభుత్వం కాకి లెక్కలుచెప్పి 50,60టిఎంసిలు డ్రా అవుతున్నట్లు చూపిస్తున్నారు. కాని వాస్తవంలో 15 టిఎంసిలు మాత్రమే వాడుకుంటున్నారు. భైరవానితిప్ప 4.9 టిఎంసిలలో కేవలం 0.5 టిఎంసిలు వాడుకుంటున్నారు. ఎస్‌ఆర్బీసీలో 19 టిఎంసిలు ఉన్నా అందులో ఉపయోగించుకుంటున్నది 7,8 టిఎంసిలు మాత్రమే. స్థూలంగా చెప్పాలంటే రాయలసీమకు అధికారికంగా హక్కుగా ఉన్న 133.7 టిఎంసిలలో దాదాపు సగం అంటే 65 టిఎంసిలను వాడుకోవడం లేదు. దీని ఖరీదు వరిపంట అయితే కనీసం 5,6లక్షల ఎకరాలు, అదే డ్రిప్ లాంటి వ్యవసాయం అయితే 13లక్షల ఎకరాలు పంట నీటిని వాడుకోలేని పరిస్థితి. ఇవికాక శ్రీశైలంలోని క్యారి ఓవర్ కింద 60 టిఎంసిలు, పట్టిసీమ నిర్మాణం ద్వారా 45 టిఎంసిలు, పులిచింతల ద్వారా ఒప్పందం మేరకు 54 టిఎంసిలు, వాడుకోవాలి. అంటే దాదాపు 159టిఎంసి ఇంకా రాయలసీమ వాడుకోవడానికి అవకాశం ఉంది. అధికారికంగా ఉన్న 133.7 టిఎంసిలనే వాడుకునే ఏర్పాట్లు లేనప్పుడు ఇంకా అవకాశం ఉన్న 159 టిఎంసిలను ఎలా వాడుకోవాలి. నీటి నిల్వ చేసుకునే ఏర్పాట్లు తగినంతగా సీమలో లేవు.అవకాశం ఉన్న శ్రీశైలంలో 854 అడుగుల ఎత్తుకు నీటిని ఉంచకుండా 69 జిఓ ద్వారా 834 అడుగుల వరకు నీటిని కృష్ణాడెల్టాకు తీసుకువెళ్లుతుండడం వలన సీమకు నీటి కష్టాలు వచ్చాయి. అందుకే జి.ఓ 69ని రద్దు చేసి శ్రీశైలం నీటి మట్టాన్ని 854 అడుగులు ఉండేలా చూడాలి. శ్రీశైలంకి 86 కిలోమీటర్ల పైన 860 అడుగుల ఎత్తులో సిద్ధేశ్వరం అలుగును నిర్మించాలి. సీమపైన ఇతర రాష్ట్రాలు ప్రాజెక్టులు కడుతున్నాయి. అవి తర్వాత కాలంలో నికర జలాల ప్రాజెక్టులుగా మారిపోతే సీమకు నీటిమీద కనీస హక్కుకోల్పోతుంది. శ్రీశైలం ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం పూడికవల్ల 140 టిఎంసిలు తగ్గింది. శ్రీశైలం భద్రత రీత్యా ఒత్తిడి తగ్గించాల్సిన అవసరాన్ని సిడబ్ల్యూసి ఎప్పుడో గుర్తించింది. పోలవరం పూర్తి అయితే కృష్ణాడెల్టా అవసరం తీరుతుంది. కనుక రాయలసీమ శ్రీశైలం నీటిని వినియోగించే అవకాశాలు తక్కువ. తెలంగాణకు నాగార్జున సాగర్ ద్వారా99.5 టిఎంసిల నీటిని శ్రీశైలం నుంచి నీరు తీసుకునే హక్కు ఉంది. ప్రారంభంలో ఆ నీటిని తీసుకుంటే కనీస నీటి మట్టం నిర్వహణ సాధ్యంకాదు. అందువలన రాయలసీమ నీటి అవసరాలకు సిద్ధేశ్వరం ఖచ్చితంగా కీలకం. దాన్ని సాధించుకోవడం రాయలసీమ ప్రజల కర్తవ్యం. ●

# మసీదుల్లో మహిళల నమాజ్‌కు అనుమతి

## సుప్రీంకు ముస్లిం పర్సనల్ లాబోర్డు కీలక సూచన



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** దేశంలోని మసీదుల్లో ముస్లిం మహిళలను నమాజ్ చేసుకునేందుకు ప్రస్తుతం అనుమతించడం లేదు. మరోవైపు దేశంలో మహిళల్ని ఇలా అడ్డుకోసం లింగ సమానత్వ సూత్రాలకు విరుద్ధమంటూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలవుతున్నాయి. దీంతో ప్రార్థనాస్థలాల్లో మహిళల్ని అడ్డుకోవడం సరికాదని గతంలోనే పేర్కొంది. ఈ కారణంతోనే కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి దేవస్థానంలోనూ మహిళల ప్రవేశానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇదే క్రమంలో మసీదుల విషయంలోనూ ముస్లిం పర్సనల్ లా బోర్డు అభిప్రాయం కోరింది. దేశంలోని మసీదుల్లో మహిళల్ని నజామ్ చేసుకునేందుకు అనుమతించడవచ్చా లేదా అనే అంశంపై తమ అభిప్రాయాన్ని అఫిడవిట్ రూపంలో చెప్పాల్సిందిగా సుప్రీంకోర్టు ముస్లిం పర్సనల్ లా బోర్డును కోరింది. దీనిపై స్పందించిన అఃల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు, మసీదుల్లోకి నమాజ్ చేసేందుకు మహిళల ప్రవేశానికి అనుమతి ఉందని గురువారం సుప్రీంకోర్టుకు వెల్లడించింది. ఈ మేరకు అఫిడవిట్ దాఖలు చేసింది. అయితే పురుషుల్ని, మహిళల్ని ఒకే వరుసలో నమాజ్ చేసేందుకు అనుమతించే విషయంలో మాత్రం అభ్యంతరాలు ఉన్నాయని వెల్లడించింది. ఇది ఇస్లాం సుత్రాలకు విరుద్ధమని తెలిపింది. మసీదుల్లో మహిళల్ని నమాజ్‌కు అనుమతించేట్లయితే వేర్వేరు ప్రాంగణాల్లో అనుమతించాలని సుప్రీంకోర్టుకు ముస్లిం పర్సనల్ లా బోర్డు సూచించింది. ఇస్లాం మత గ్రంథాలు, సిద్ధాంతాలు, మత విశ్వాసాలను పరిగణనలోకి తీసుకుంటే, మసీదుల్లో నమాజ్ కోసం మసీదుల్లోకి మహిళల ప్రవేశం అనుమతించవచ్చని ముస్లిం పర్సనల్ లా బోర్డు సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొంది. ఎక్కడ కొత్త మసీదులు నిర్మించినా మహిళలకు తగిన స్థలం కల్పించే అంశాన్ని గుర్తుంచుకోవాలని బోర్డు ముస్లిం సమాజానికి కూడా విజ్ఞప్తి చేసింది. 2020లో ఫర్హా అన్వర్ హుస్సేన్ షేక్ అనే మహిళ సుప్రీంకోర్టులో మహిళలకు మసీదుల్లో నమాజ్‌కు అనుమతించాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. దేశంలోని మసీదుల్లోకి ముస్లిం మహిళల ప్రవేశాన్ని నిషేధించే చర్యల్ని చట్టవిరుద్ధమైనవి, రాజ్యాంగ విరుద్ధమైనవిగా ప్రకటించాలని కోరారు. ఈ పిటిషన్‌ను మార్చిలో సుప్రీం కోర్టులో విచారించబోతోంది.

# సుప్రీంకు చేరిన అదానీ వ్యవహారం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** అదానీ గ్రూప్ సంస్థలపై హిండెన్‌బెర్గ్ నివేదిక దేశంలో తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. ఈ వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలని లేదా కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని గత కొన్ని రోజులుగా పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో వివాదం సుప్రీంకోర్టుకు చేరింది. అదానీ వ్యవహారంపై దర్యాప్తునకు ఆదేశాలివ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలైంది. దీనిపై సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం విచారణ చేపట్టనుంది. అదానీ గ్రూప్‌పై హిండెన్‌బెర్గ్ ఇచ్చిన నివేదికపై దర్యాప్తు చేసేందుకు సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి పర్యవేక్షణలో ఓ కమిటీని ఏర్పాటు చేసేలా కేంద్రానికి ఆదేశాలివ్వాలని కోరుతూ న్యాయవాది విశాల్ తివారీ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అత్యవసర విచారణ చేపట్టాలని సిజెఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ ధర్మాసనం ముందు అభ్యర్థించారు. ఈ పిటిషన్‌ను స్వీకరించిన సర్వోన్నత న్యాయస్థానం దీనిపై శుక్రవారం విచారణ జరుపుతామని తెలిపింది. దీనిపై గత వారం కూడా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. అదానీ గ్రూప్ సంచలన నివేదిక ఇచ్చిన ఆ సంస్థ మార్కెట్ విలువ పతనానికి కారణమైన హిండెన్‌బెర్గ్ రీసెర్చ్ సంస్థ యజమాని నాథన్ అండర్సర్, అతడి అనుచరులపై దర్యాప్తునకు ఆదేశించాలని సీనియర్ న్యాయవాది ఎంఎల్ శర్మ పిటిషన్ దాఖలు చేశారు.

దీనిపై కూడా శుక్రవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టనుంది. అదానీ గ్రూప్ తన షేర్లలో అవకతవకలకు పాల్పడు తోందని, ఖాతాల్లోనూ మోసాలు చేస్తోందంటూ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదిక తీవ్ర దుమారానికి దారితీసిన విషయం విదితమే. ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించింది.


# త్రిపుర ఎన్నికల్లో 45 మంది కరోడ్‌పతులు

**అగర్తలా, ఫిబ్రవరి 9:** త్రిపుర అసెంబ్లీకి ఈనెల 16న జరగనున్న ఎన్నికల్లో పోటీచేస్తున్న 259 మంది అభ్యర్థుల్లో 45 మంది కోటీశ్వరులున్నారు. 41 మందిపై క్రిమినల్‌కేసులు ఉన్నట్లు ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎడిఆర్‌ప్రకటించింది. కోటీశ్వరుల్లో అధికార బిజెపికి చెందిన అభ్యర్థులు 17 మందివరకూ ఉంటే టిప్రామోతాకి చెందినవారు తొమ్మిది మంది, సిపిఎం అభ్యర్థులు ఏడుగురు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుఆరుగురు కోట్లకు పడగలెత్తితే తృణమూల్‌కాంగ్రెస్‌కు చెందిన వారు నలుగురు ఉండగా ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు కూడా కోటీశ్వరులేనని ఆనివేదిక చెప్పింది. త్రిపుర ఉపముఖ్యమంత్రి జిష్ణుదేవ్‌వర్మ 15.58 కోట్ల ఆస్తులతో అత్యంత ధనవంతునిగా ఉన్నారు. 13.90 కోట్ల ఆస్తులతో రాష్ట్రముఖ్యమంత్రి డాక్టర్ మాణిక్‌సాహా నిలిచారు. ఇక 41 మంది అభ్యర్థులు తమపై క్రిమినల్ కేసులున్నట్లు అఫిడవిట్‌లో తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీకి చెందిన 13 మంది అభ్యర్థుల్లో ఏకంగా ఏడుగురిపై క్రిమినల్‌కేసులున్నాయి.

# టర్కీకి రావద్దు.. సాయం పంపితే చాలు

## పాకిస్థాన్‌కు ముఖంమీదనే చెప్పిన టర్కీ

**ఇస్లామబాద్,ఫిబ్రవరి 9:** భూకంపబాధిత టర్కీ దేశంలో పర్యటించి తమ సానుభూతి సాయం అందచేసేందుకు వెళ్లాలని ప్రయత్నించిన పాక్‌ప్రధాని షాబాజ్ షరీఫ్‌కు చుక్కెదురయింది. భూకంపపీడిత తమ దేశంలోని ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా పాక్‌ప్రధానికి ఆతిథ్యం ఇచ్చేందుకు టర్కీ ప్రస్తుతం తుర్కియే సిద్ధంగా లేదని ఆదేశంనుంచి సందేశం రావడంతో పాక్ ప్రభుత్వ పెద్దలు అవాక్కయ్యారు. పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌కు తుర్కియే మిత్రదేశం కావడంతో ప్రధాని షరీఫ్ ఆదేశానికి స్వయంగా వెళ్లి సంఫీుభావం ప్రకటించాలని నిర్ణయించారు. అయితే తుర్కియే దేశం ఇప్పటికే భూకంపం దెబ్బకు ఎంతమంది చని పోయారో తెలియదు, భారీ స్థాయిలో ఆస్తినష్టం వాటిల్లింది. సహాయక చర్యలకే సమయం సిబ్బంది చాలడంలేదు మీరు ఇక్కడ ఏముందనిచూసేందుకు వస్తారు. మీకు విఐపి సాంప్రదాయాలు ఇచ్చే పరిస్థితి లేదు మీకు ఆతిథ్యం ఇచ్చేందుకు తమ దేశం ప్రస్తుతంసుముఖంగా లేదని పాక్ ప్రధానికి ముఖంమీదనే చెప్పినట్లు ఆదేశం సందేశం పంపించింది. తన మిత్రదేశంనుంచి ఇలాంటి సందేశం వస్తుందని పాక్ ఎంతమాత్రం ఊహించలేదు. పాక్ సమాచార మంత్రి మరియం ఔరంగజేబ్ మాట్లాడుతూ ప్రధాని షరీఫ్ అంకారా బయలుదేరి వెళతారని, తుర్కియే అధ్యక్షుడు ఎర్డొగాన్‌ను కలిసి సంఫీుభావం తెలుపుతారని ప్రధాని పర్యటన కారణంగా ఎపిసి సమావేశం వాయిదాపడిందని చర్చించి తర్వాత తేదీ నిర్ణయిస్తామని వెల్లడించారు. కానీ కొద్ది గంటల తర్వాతే తుర్కియే ప్రధాని ప్రత్యేక సహాయకుడు ఆజమ్‌జమీల్ ట్వీట్ ఆశ్చర్యం అనిపించింది. షరీఫ్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు తమ దేశం సుముఖంగా లేదని ఆమె తెలిపారు. సహాయక సిబ్బందిని పంపిస్తే చాలని మీరు రానవసరం లేదని ఆమె ట్వీట్‌చేసారు. దీనితో తమ ప్రధాని టర్కీ పర్యటన వాయిదాపడిందని పాకిస్థాన్ కవర్‌చేసుకోవాల్సి వస్తోంది.





# భారతీయ పౌరసత్వం వదులుకున్న వారు 16 లక్షలు

## తొమ్మిదేళ్లలో యేటికేడాది పెరుగుతున్న దరఖాస్తులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** విదేశాంగశాఖపరిధిలో నమోదయిన వివరాలప్రకారం 2011నుంచి సుమారు 16 లక్షలమంది భారతీయ పౌరసత్వాన్ని వదులుకున్నారని కేంద్ర విదేశాంగమంత్రి జైశంకర్ పార్లమెంటుకు వివరించారు. 2018లో ఈ సంఖ్య 1,34,561 మంది కాగా 2019లో 1,44, 017మంది, 2020లో 85,256, 2021లో 1, 63,370 మందివరకూ భారతీయ పౌర సత్వాన్ని త్యజించారని ఆయన తెలిపారు. గత ఏడాది అక్టోబరువరకూ చెప్పాలంటే 1,83,741 మంది తమ భారతీయపౌరసత్వం వదులుకున్నారని తెలిపారు. 2011నుంచి మొత్తంగా సాలీనా కలిపిన గణాంకాలు 16,21,561 మంది భారతీయ పౌరసత్వం వదులుకున్నట్లు తెలిపారు. బంగ్లాదేశ్, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ దేశాలు మినహా ఇతర దేశాలనుంచి భారతీయపౌరసత్వం తీసుకున్నవారు 2015లో 93మంది, 2016లో 153, 2017లో 175, 2018లో 129, 2న019లో 113, 202027, 2021 42 మంది భారతీయ పౌరసత్వం తీసుకోగా గత ఏడాది మొత్తంగా 60 మంది భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తుచేసుకున్నట్లు తెలిపారు.

# ప్రపంచంలో 67.68 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు

## 67.76 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు

**జెనీవా, ఫిబ్రవరి 9:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గురువారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 67.68 కోట్లమందికికరోనాసోకి 67.76 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 64.94 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో 24.51కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 20.09 లక్షలమంది చనిపోయారు. మరో 6458 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.08 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.01 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.38 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.02 లక్షలమంది చనిపోయారు. మరో 8349 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.88 కోట్లకు పైగా నమోదుకాగా మరో 33.45 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.34 కోట్లమంది కరోనాసోకి వారిలో 15.32 లక్షలమంది చనిపోయారు. మరో 15,786 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.78 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.78 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.48 లక్షలమంది చనిపోయారు. మరో 10,217 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.60 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,58,711 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తూనే ఉన్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 2,58,535 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,58,048 మందిపరిస్థితి విషమించింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.39 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 25,471 మందిచనిపోయారు. రికవరీలు 1.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,35,090 మంది ఇప్పటిక ీఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు ఆదేశాలు నివేదికలు పంపించాయి.

# ఆటో లారీ ఢీ: ఐదుగురు విద్యార్థులు మృతి

**రాయ్‌పూర్, ఫిబ్రవరి 9:** ఛత్తీస్‌ఘర్‌లో ఘోరమైన రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. కాంకేర్‌జిల్లా భాను ప్రతాప్‌పూర్‌లో జరిగిన ఈ ప్రమాదంలో ఐదుగురు విద్యార్థులు మృతిచెందారు. మరో ఏడుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను చికిత్సకోసం సమీప ఆసుపత్రికి తరలించారు. భాను ప్రతాప్‌పూర్ కాంకేర్‌మధ్యకోరేర్ సమీపంలో ఆటోను లారీఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఆటోలో ప్రయాణిస్తున్న ఐదుగురు విద్యార్థులు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఐదుగురు గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న జిల్లా యంత్రాంగం సంఘటనా స్థలానిక ఇచేరుకుని దర్యాప్తుప్రారంభించింది. ప్రమాదంపై కేసును కూడా నమోదుచేసారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 108, మృతి ఒకరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,748

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి 9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 108 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,748 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,51,219మంది కోలుకోగా 1781 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,748కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,226కి చేరగా,79,88,724 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,946కి చేరింది.అందులో 67,57,153మంది కోలుకున్నారు.71,578మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73.077 చేరింది.అందులో 40,32,654మంది కోలుకున్నారు. 40,309 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,691కి చేరింది.అందులో 35,56,610 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# రాజకీయ చైతన్యం ఉన్న త్రిపురలో ఓటరుగా నమోదుకు అవాంతరాలెన్నో!

## 16న రాష్ట్రంలో పోలింగ్

## 29వ యేట ఓటరుగా గుర్తింపు కార్డు వచ్చింది: శరణార్థి ధర్మేంద్రరియాంగ్



**హాడుక్‌లావో, ఫిబ్రవరి 9:** త్రిపురలో రాజకీయ చైతన్యం, స్పృహ ఎక్కువగా ఉన్నప్పటికీ ధర్మేంద్ర రియాంగ్ (29) ఇప్పటికీ ఓటు హక్కు పొందగలిగాడు. అయితే ఆయన తనకు 18 యేళ్లు రాగానే ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎంతగానో ప్రయతి ్నంచినా తాను ఏ రాష్ట్రానికి చెందినవాడో స్పష్టత లేదు. దాంతో ఆయన ఓటరుగా నమోదు కావడానికి ఇంతకాలం పట్టింది. అలాగే. జనవరి 2020లో జరిగిన చతుర్భుజ ఒప ్పందం వరకు దాదాపు 40 వేల మంది ఇతర బ్రూ గిరిజన తెగల ప్రజల మాదిరిగా ధర్మేంద్రరియాంగ్ కూడా తన ఎన్నికల గుర్తింపుపై ఉన్న అనిశ్చితిని తొలగించుకునేందుకు రెండు రాష్ట్రాలు మిజోరం, త్రిపుర మధ్య తిరుగుతూనే ఉన్నారు. ప్రస్తుతానికి వస్తే ఈ నెల 16న త్రిపురలో ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నో అవంతరాల తర్వాత తాను మిజోరంలో ఓటరుగా తన ఓటు హక్కును వినియోగించుకో బోతున్నాను. ఓటు వేయగలుగుతున్నందుకు తానెంతగానో అనుభూతి చెందుతున్నానని ధర్మేంద్ర రియాంగ్ అన్నారు. తిరువనంతపురంలోని ఓ హోటల్‌లో వంటమనిషి పనిచేసే ధర్మేంద్ర రియాంగ్ ఎంతో ఆనందంగా తన ఫొటోతో కూడా ఓటరు గుర్తింపు కార్డు ప్రదర్శిస్తున్నాడు. బ్రూ గిరిజన తెగకు చెందిన శరణార్ ్థ కుటుంబాల్లో ఒకటైన రియాంగ్ కుటుంబంలోని అయిదుగురు నటుంబస్తిలోని హడుక్‌లావోలో శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకున్నారు. ఈ ప్రాంతం జాతీయ రహదారి 8కి మూడు కిలోమీటర్ల దూరంలోని త్రిపురకు చెందిన దలాయ్ జిల్లాకు దారి తీస్తుంది. కొత్తగా ఏర్పరచిన నివాస ప్రాంతంలో 11 కుటుంబాలకు పాట్లు కేటాయించగా ఆ కుటుంబాల్లో రియాంగ్ కుటుంబం కూడా ఒకటి. ఈ ప్రాంతంలో దాదాపు 60 కుటుంబాలకుపైగా ప్లాట్లు కేటాయించారు. త్రిపుర రాష్ట్ర రాజధాని అగర్తల నుంచి దాదాపు 75 కిమీ దూరంలో హడుక్‌లావో నటున్‌బస్తీ ఉన్నది. మిజోరాం రాష్ట్రంలో మమిత్ జిల్లాలోని గ్రామం నుంచి నటున్‌బస్తీకి వెళ్లాలంటే ప్రజా రవాణా సదుపాయం ద్వారా ఆరు గంటలు పడుతుంది. ఈ గ్రామంలోనే ధర్మేంద్రరియాంగ్ పుట్టారు. రియాంగ్‌కు ఇప్పుడు ప్రాంతం గురించేమీ గుర్తులేదు. 1997లో గిరిజన జాతుల మధ్య చెలరేగిన హింస, విధ్వంసం కారణంగా బలవంతంగా రియాంగ్ కుటుంబం అక ్కడ నుంచి త్రిపురలోని సహాయ పునరావాస శిబిరానికి వెళ్లిపోవాల్సి వచ్చింది. నైసింగ్‌పారాలోని సహాయ పునరావాస శిబిరంలో తమ కుటుంబం ఉన్నప్పుడు తాను కేరళ నుంచి అతికష్టంగా 30 రోజులు సెలవు తీసుకుని వచ్చే వాడిని. ఓటరు గుర్తింపు కార్డ పొందడానికి తాను ఈ ప్రాంతంలో అంతకు మూడింతల సమయాని ్న గడిపాను. మొత్తానికి తాను ఓటరు గుర్తింపు కార్డు పొందానని ఈ నెల 16న తాను ఓటు వేయబోతున్నట్లు ధరేం ద్ర రియాంగ్ తెలిపారు. మిజోరాం రాష్ట్రానికి పక్కనే ఉన్న ఉత్తర త్రిపుర జిల్లాలోని కాంచన్‌పూర్, పానీసాగర్ సబ్‌డివిజన్లలోని ఆరు పునరావాస శిబిరాల్లో నైసింగ్‌పారా కూడా ఒక పునరవాస శిబిరం. అయితే ఈ శిబిరాల్లో తలదాచుకున్నవారిలో శరణార్థుల్లో తొలుత వచ్చిన శరణార్థులు దలాయి జిల్లాలోని హడుక్‌లావో, దుక్‌లాయి గ్రామాల సమీపంలో 2021 సంవత్సరం ఏప్రిల్‌లో స్థిరనివాసం ఏర్పచుకున్నారు. రాష్ట్రంలోని 80వేల కొత్త ఓటర్లలో దాదాపు 5,645 బ్రూ గిరిజన తెగ కుటుంబాలకు చెందిన 14,054 మంది ఉన్నారని త్రిపుర ప్రధాన ఎన్నికల అధికారి కిరణ్‌కుమార్ దినకర్‌రావు గిట్టె అన్నారు. అయితే బ్రూ గిరిజన తెగల ప్రజలు ఓటర్లుగా నమోదు చేసుకునే ప్రక్రియ కొనసాగుతున్నదని ఆయన అన్నారు.




# భారత్‌పై ఆంక్షలు విధించబోం

## రష్యా చమురు కొనుగోలుపై అమెరికా


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** రష్యా నుంచి చమురు దిగుమతుల్ని భారత్ గణనీయంగా పెంచుకుంటోంది. ఈ విషయంలో పాశ్చాత్య దేశాల ఒత్తిళ్లకు ఏమాత్రం తలొగ్గకుండా వ్యవహరిస్తోంది. ఉక్రెయిన్‌పై యుద్ధం నేపథ్యంలో ఆయా దేశాలు రష్యా చమురుపై విధించిన ఆంక్షల్ని భారత్ అవకాశంగా మార్చుకుంది. పలు దేశాల నుంచి వ్యక్తమైన విమర్శలకు స్వతంత్ర విదేశాంగ విధానంతో గట్టిగా బదులిస్తోంది. తాజాగా అమెరికా ఈ వ్యవహారంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై తమకు ఎటువంటి అభ్యంతరం లేదని అగ్రరాజ్యం స్పష్టం చేసింది. భారత్‌పై ఆంక్షలు విధించే ఆలోచనేమీ లేదని తేల్చి చెప్పింది. ఈ విషయాన్ని ఆ దేశ విదేశాంగ శాఖలో ఐరోపా, యురేషియా వ్యవహారాలను పర్యవేక్షించే అసిస్టెంట్ సెక్రెటరీ ఆఫ్ స్టేట్ కరెన్ డాన్‌ఫ్రైడ్ చెప్పారు. భారత్-అమెరికా మధ్య సంబంధాలు చాలా బలమైనవని తెలిపారు. ఉక్రెయిన్ ప్రజలకు భారత్ అందిస్తున్న మానవతా సాయాన్ని డాన్‌ఫ్రైడ్ కొనియాడారు. ఇది యుద్ధాలకు సమయం కాదని, చర్చలు, దౌత్యం ద్వారా సమస్యల్ని పరిష్కరించుకోవాలన్న ప్రధాని మోడీ హితవును కూడా స్వాగతిస్తున్నామన్నారు.

**అందుకే ఆంక్షలు విధించబోం:** మాస్కో నుంచి న్యూఢిల్లీ చమురు కొనుగోళ్లపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, ఈ దశాబ్దం చివరికల్లా రష్యా చమురు, గ్యాస్ 50శాతానికి తగ్గిపోతుందని డాన్‌ఫ్రైడ్ అన్నారు. ఈ నేపథ్యంలో ఆయా దేశాలపై ప్రత్యేక ఆంక్షల వల్ల అంతర్జాతీయంగా పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చునని తెలిపారు. అందుకే రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై తమకు ఎలాంటి ఇబ్బందిలేదని స్పష్టం చేశారు. రష్యా చమురుపై విధించిన ఆంక్షల ఫలితం ఇప్పటికే కనిపిస్తోందన్నారు. ఆ దేశ బడ్జెట్‌లో లోటు ద్వారా ఈ విషయం స్పష్టమవుతోందన్నారు.

**రష్యా నుంచే 28శాతం:** రష్యా నుంచి మన దేశానికి ముడిచమురు దిగుమతులు అంతకంతకూ పెరుగుతున్నాయి. జనవరి నెలలో ఎప్పుడూ లేని స్థాయికి చేరాయి. ఒకప్పుడు ఒక శాతం కూడా లేని దిగుమతులు ఇప్పుడు ఏకంగా 28శాతానికి చేరినట్లు ఎనర్జీ కార్గో ట్రాకర్ వోర్టెక్సా ఇటీవల వెల్లడించింది. ఉక్రెయిన్‌పై సైనిక చర్యకు ముందు రష్యా నుంచి మన క్రూడాయిల్ దిగుమతులు కేవలం 0.2 శాతం మాత్రమే. ఉక్రెయిన్‌పై దాడి తర్వాత పశ్చిమ దేశాలు ఆ దేశంపై ఆంక్షలు విధించాయి. దీంతో ఆదాయం కోసం ముడి చమురును రాయితీ ధరకే ఆ దేశం అందిస్తోంది. దీంతో చైనా, భారత్ ఆ దేశ నుంచి తక్కువ ధరకే ముడిచమురును దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే జనవరిలో రష్యా ముడిచమురు వాటా 28శాతానికి చేరింది. డిసెంబర్‌లో ఈ వాటా 26శాతంగా ఉంది. రష్యా తర్వాత ఇరాక్ 20శాతం, సౌదీ అరేబియా 17శాతం, అమెరికా 9శాతం, 26 శాతంగా ఉంది. రష్యా తర్వాత ఇరాక్ 20శాతం, సౌదీ అరేబియా, 17శాతం, అమెరికా 9శాతం, యుఎఇ 8శాతం అత్యధికంగా మన దేశానికి చమురును సరఫరా చేస్తున్నాయి.

# కొలీజియం సిఫారసులు అవసరమైతే వెనక్కి పంపించవచ్చు

## పార్లమెంటులో న్యాయశాఖ మంత్రి కిరణ్‌రిజిజు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** సుప్రీంకోర్టు కొల్లిజియం వ్యవస్థపై కేంద్రం వర్సెస్ సుప్రీంకోర్టుమధ్య నలుగుతున్న వివాదం నేపథ్యంలో కొల్లిజియం సిఫారసులపై కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్‌రిజిజు పార్లమెంటులో తన వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు కొల్లిజియంవ్యవస్థకు 10 ప్రతిపాదనలను మరోసారి పరిశీలించాలని కోరినట్లుకేంద్రమంత్రి రాజ్యసభలో ప్రకటించారు. ఈ పది ప్రతిపాదనల్లో కొల్లిజియం తనముందున్న సిఫారసులనే మూడు కేసులకు చేసిందని, మిగిలిన ఏడు ప్రతిపాదనలను కొల్లిజియం అదనపు సమాచారం హైకోర్టుకొల్లిజియంనుంచి కోరిందని చెప్పారు. సుప్రీంకోర్టు కొల్లిజియం వ్యవస్థ సిఫారసు చేసిన పది ప్రతిపాదనలను ఇటీవలే తిరిగి పరిశీలించాలని వెనక్కిపంపించినట్లు తెలిపారు. ప్రభుత్వానికి వచ్చిన వివిధ నివేదికలు, సమాచారం ఆధారంగా కొల్లిజియం సిఫారసులు పునఃపరిశీలనచేయాలనికోరినట్లు తెలిపారు. గతంలో కూడా కేంద్రం కొన్ని కొల్లిజియం సిఫారసులను వెనక్కిపంపించిన అంశాన్ని ఆయన గుర్తుచేసారు. గతంలోకూడా ఇలా వెనక్కిపంపించిన ప్రతిపాదనలను కొల్లిజియం మరోసారి పరిశీలనచేసిందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న హైకోర్టు న్యాయమూర్తుల నియామకాల విధానంలో హైకోర్టు చీఫ్‌జస్టిస్ పంపించిన ప్రతిపాదనలను సుప్రీంకోర్టుద్వారా న్యాయశాఖకు వస్తుందని అన్నారు. ఇద్దరు అత్యంత సీనియర్లుగా ఉన్న న్యాయమూర్తులను సుప్రీంకోర్టు నియామకాలకు సిఫారసులు అందుతాయన్నారు. అభ్యర్థులపై వచ్చిన సమగ్ర సమాచారం ఆధారంగా కేంద్ర న్యాయశాఖమంత్రి ఈ సిఫారసులను అంగీకరించడం జరుగుతుందన్నారు. ఈ మొత్తం సమాచారాన్ని భారత ప్రధాన న్యాయమూర్తికి పంపించి ఆయన సలహా కోరతామని, తదనంతరం ప్రభుత్వం హైకోర్టులనుంచి వచ్చిన ఈప్రతిపాదనలన్నింటినీ సుప్రీంకోర్టు కొల్లిజియంకు పంపించడం జరుగుతుందని కిరణ్ రిజిజు వెల్లడించారు.

# వాజ్‌పేయి మాటలు ఇంకా రికార్డుల్లోనే

## ప్రసంగ పదాల తొలగింపులపై ఖర్గే



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** అమెరికాకు చెందిన హిండెన్‌బెర్గ్ సంస్థ అదానీ గ్రూప్‌పై ఇచ్చిన నివేదిక రాజకీయ దుమారం రేపుతూనే ఉంది. దీనిపై ప్రధాని మోడీని ఉద్దేశిస్తూ కాంగ్రెస్ అగ్రనేతలు పార్లమెంట్‌లో చేసిన వ్యాఖ్యలు రికార్డుల నుంచి తొలగించారు. ఇప్పటికు రాహుల్ గాంధీ విమర్శల్లోని కొన్ని పదాలను తొలగించగా, తాజాగా మల్లికార్జున ప్రసంగం విషయంలోనూ అదే పరిస్థితి ఎదురైంది. దీనిపై ఆయన రాజ్యసభ చైర్మన్‌ను ప్రశ్నిం చారు. 'నా ప్రసంగంలో ఎవరిపట్లా అమర్యాదకరమైన, నిందారోపణలు ఉన్నాయని నేను అను కోవట్లేదు. అందులోని కొన్ని పదాలను వక్రీకరించారు. మీకు అనుమానం ఉంటే, దాన్ని ఇంకో రూపంలో స్రాతవించి ఉండాల్సింది. కానీ మీరు ప్రసంగంలోని కొన్ని పదాలు తొలగించాలని చెప్పారు. గతంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి, మారో మాజీ ప్రధాని పివి నరసింహారావుకు వ్యతిరేకంగా వాడిన పదం ఇంకా రికార్డుల్లో ఉంది' అని ఖర్గే గుర్తుచేశారు. అలాగే బుధవారం ప్రధాని ప్రసంగంపై ఖర్గే మీడియాతో మాట్లాడారు. 'అదానీ అంశంపై మేం అడిగిన ప్రశ్నలకు ప్రధాని సమాధానం ఇవ్వలేదు. ఆయన ఎప్పుడూ వాస్తవ సమస్యను దారిమళ్లిస్తూ మాట్లాడతారు' అని విమర్శలు చేశారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో అదానీ వ్యవహారంపై రగడ నడుస్తోంది.

# చైనా చొరబాట్లపై ఆధారాలతో మాట్లాడాలి

## అధిర్‌రంజన్‌కు అమిత్‌షా క్లాస్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** భారత్‌లోకి చైనా చొరబాట్లు పెరుగుతున్నాయంటే లోక్‌సభలో విపక్షనేత ఆధిర్‌రంజన్‌చౌదరి చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తీవ్రంగా వ్యతిరేకించారు. వార్తాపత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా మాట్లాడవద్దని, అధికారిక పత్రాలుంటే వాటి ఆధారంగా వ్యాఖ్యలుచేయాలని హోంమంత్రి హితవు పలికారు. పార్లమెంటులో వాస్తవాధీనరేఖ వెంబడి చొరబాట్లపై ఎందుకు చర్చించడంలేదని ఆధిర్‌రంజన్ లోక్‌సభలో చర్చకు తెరతీసారు. దివంగత ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ సైతం పార్లమెంటులో ఈ చర్చకు అనుమతించారని గుర్తుచేసారు. దీనిపై అమిత్‌షా మాట్లాడుతూ ఈ చర్చను వేలాది ఎకరాలభారతభూమి నష్టపోయినపుడు అనుమతించారని, ఇపుడు అలాంటి పరిస్థితులే లేవని అసలు ఆక్రమణలే లేనపుడు చర్చలు ఎలా అనుమతిస్తామని అమిత్‌షా స్పందించారు. ఎవరు ఎలా మాట్లాడినా అభ్యంతరం లేదని, వార్తాపత్రికల కథనాలు కాకుండాపార్లమెంటు రికార్డుల ఆధారంగా మాట్లాడితే ఎలాంటి ఆక్షేపణ ఉండదని అమిత్‌షా మరోసారి చురకలు వేసారు. కేంద్ర న్యాయశాఖమంత్రి కిరెన్ రిజిజు కూడా ఆధిర్‌రంజన్ వ్యాఖ్యలకు స్పందించారు. ఆధిర్ పార్లమెంటులో మాట్లాడుతూ బిజెపి ఎంపి తాపిర్ గావ్ చైనా ఆక్రమణలు జరుగుతున్నట్లు వెల్లడించిన అంశాన్ని అమిత్‌సా ఇటు కిరణ్‌రిజిజు ఈ వ్యాఖ్యలను ప్రతిఘటించారు.

# అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు అనుమతులివ్వడంపై పోరాడుతాం

**- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి - ఇరిగేషన్ రంగాన్ని నిర్వీర్యం చేసిన ఘనుడు చంద్రబాబు - ఆయన హయాంలోనే కర్ణాటక రాష్ట్రం అనేక ప్రాజెక్టులు నిర్మించుకుంది**

**అనంతపురం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త బ్యూరో:** అప్పర్‌భద్ర ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వడంపై రాష్ట్ర ప్రభుత్వం పోరాడుతుందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం ఆయన అనంత



పురంలో విలేక రులతో మాట్లా డారు. వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి బతి కున్నంత కాలం అప్పర్ భద్ర ప్రాజెక్టు కు ఎలాంటి కేటాయిం పులు, అనుమ తులు రాలేద న్నారు. 2010లో కృష్ణావాటర్ 9 టీఎంసీలను కేటాయించారు. 2011లో దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లి స్టే తెచ్చింది. ఈ రోజుకు కూడా అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు కేటాయింపులు లేవు. అలాగే పట్టిసీమ డైవర్షన్ ద్వారా గోదావరి నీటిని కృష్ణా బేసిన్‌కు మళ్లించారనే సాకుతో తమ రాష్ట్రానికి అదనంగా 25 టీఎంసీల నీటిని కేటాయించాలనే వాదనను తీసుకొచ్చిన కర్ణాటక రాష్ట్రం ఆ నీటిని కూడా అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు వినియోగించుకోవడానికి డిపిఆర్ పొందుపరిచింది. 2017లో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే కర్ణాటక ప్రభుత్వం అప్పర్ భద్ర ప్రాజెక్టు కోసం ఫేజ్-2 ఫారెస్ట్ క్లియరెన్స్ అనుమతులు తెచ్చుకుంది. అలాగే స్టేజ్-2 ఎక్స్‌ఫాన్స్‌నకు కూడా అనుమతులు తీసుకున్నారు. అయితే చంద్రబాబు ప్రభుత్వం ఏ మాత్రం స్పందించలేదు. అభ్యంతరాలు చెప్పలేదు. దీనిపై మన రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో అఫిడవిట్ ఫైల్ చేయడం జరిగింది. 2019లో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత పలు మార్లు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కేంద్రానికి లేఖలు రాశారు. అయినా కూడా 2020లో కేంద్ర ప్రభుత్వం దాదాపు 29 టీఎంసీలపైగా అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు నీటిని కేటాయించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో అఫిడవిట్ ఫైల్ చేసింది. కేంద్ర ప్రభుత్వం తాజా నిర్ణయంపై కచ్చితంగా న్యాయ పోరాటం చేస్తామన్నారు. రైతులు, వ్యవసాయం, సాగునీటి రంగంపట్ల చంద్రబాబు హయాంలో జరిగిన నిర్లక్ష్యపు ఆనవాళ్లు ఈ రోజుకు కూడా చేదు గుళికలు అందించే పరిస్థితి కనిపిస్తోంది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న 1995-2004లో దేశ రాజకీయాలను శాషించానని చెప్పుకునే కాలం. కర్ణాటకకు చెందిన దేవేగౌడ ప్రధానిగా ఉన్న సమయంలో కేంద్రం ఏఐబిపి అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చి వేల కోట్ల రూపాయల నిధులను కర్ణాటకకు ఖర్చు చేశారు. ఇదే సమయంలో ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచారు. నారాయణపూర్ డ్యాం నిర్మించారు. కర్ణాటకలో వారు పెట్టుకున్న లక్ష్యంలో కేవలం 2.5 లక్షల ఎకరాల మినహా మొత్తం సాగు యోగ్యం కాని భూములను సాగులోకి తెచ్చుకున్నారు. అది కర్ణాటకకు సువర్ణయుగం, చంద్రబాబు ఎంత గొప్ప మహానుభావుడు అంటే మనసులో మాట పేరు ఈఒ తన ఆత్మకథ రాసుకున్న పుస్తకంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేయడం దండగ. ఆ డబ్బులు తిరిగి రావు. కాబట్టి ఆ మేరకు నిధులు ఇతర రంగాలకు మళ్లించడం సబబు అని సెలవు ఇచ్చాడు. వ్యవసాయం దండగ అని చంద్రబాబు మాట్లాడిన విషయం రాష్ట్రానికి తెలుసు. చంద్రబాబు హయాంలో ఇరిగేషన్ కోసం కర్ణాటక ప్రభుత్వం 100 రూపాయలు ఖర్చు చేస్తే ఏపిలో చంద్రబాబు 50 నుంచి 60 రూపాయలు ఖర్చు చేశారన్నారు. ఇరిగేషన్ రంగాన్ని నిర్వీర్యం చేశాడు. కర్ణాటక ప్రభుత్వం బాగా దూకుడుగా ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకొచ్చిన కాలంలో చంద్రబాబు మన రాష్ట్రంలో నిర్వీర్యం చేశాడు. 2004లో చంద్రబాబు దిగిపోయే నాటికి 2003-04లో 1600 కోట్లు ఖర్చు చేస్తే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వచ్చిన తర్వాత 2004-05లో 3,300 కోట్లు, ఆ తర్వాత 6వేల కోట్లు, 9వేల కోట్లు, 12వేలకోట్లు, 16వేల కోట్లు కేటాయించి సాగునీటి రంగాన్ని కొత్త పుంతలు తొక్కించారన్నారు. కోటి ఎకరాల సాగునీటి లక్ష్యంగా లక్ష కోట్లతో జలయజ్ఞం పథకాన్ని తీసుకొచ్చారన్నారు. చంద్రబాబ నిస్సాయుత వల్లే కర్ణాటక రాష్ట్రం అనేక ప్రాజెక్టులను పూర్తి చేసుకుంది. ఈ పాపానికి చంద్రబాబును జైల్లో పెట్టడమా, ఉరి తీయడమా ఏది కరెక్టో ప్రజలే చెప్పాలని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఆలయ నూతన పాలక మండలి ఆధ్వర్యంలో హుండీలు లెక్కింపు



**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో గురువారం రక్షక సిబ్బంది, బ్యాంకు అధికారులు సమక్షములో స్వీయ పర్యవేక్షణలో 41 హుండీలు లెక్కించగా 15 రోజులకు గాను రూ.2,33,26,526/-లు నగదుగాను, 728 గ్రాములు బంగారం రూపకంగాను, 5 కేజీల 210 గ్రాములు వెండిరూపకం గాను, ఆన్‌లైన్ హుండీ ద్వారా రూ.31,056/-లు లభించిందని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. ఈ హుండీ లెక్కింపుల్లో నూతనముగా ఎన్నికైన పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబుతో సహా సభ్యులు కేసరి నాగమణి, కట్టా సత్తయ్య, బుద్దా రాంబాబు, దేవిశెట్టి బాలకృష్ణ, బచ్చు మాధవీకృష్ణ, నిడమానూరి కళ్యాణి, నంబూరి రవి, చింకా శ్రీనివాసరావు'లు హుండీ లెక్కింపును పర్యవేక్షించారు.

**- పాలక మండలి చైర్మన్‌కు సత్కారం :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నూతనముగా ఏర్పాటు కాబడిన ఆలయ ట్రస్ట్ బోర్డుకు కార్యవర్గ చైర్మన్‌గా నియమితులైన కర్నాటి రాంబాబును కొండ దిగువ కనకదుర్గా నగర్‌లో కనకదుర్గా మల్లేశ్వర ఆటో యూనియన్ డ్రైవర్లు, బోర్డు మెంబర్లు ఆటో యూనియన్ సభ్యులు కుమార్, ట్రేడ్ యూనియన్ వైఎస్ఆర్‌సిపి నగర అధ్యక్షులు విశ్వనాధ రవి మరియు ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**- నిత్యాన్నదానానికి విరాళం :** దుర్గమ్మ సన్నిధిలోని నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన మేకల సుబ్బారావు, నాగలక్ష్మి కుటుంబ సభ్యులు రు.1,00,000/-ల విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. వారికి అమ్మవారి దర్శనం కల్పించి, దర్శనానంతరం, వేద పండితులు ఆశీర్వచనం చేయగా, అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మొమెంటోలను అందజేశారు.

# సిఎం వైఎస్ జగన్‌పై కలిసికట్టు పోరాటం

దళిత మహిళా డాక్టర్‌పై డిప్యూటీ సిఎం వేధింపులు

యధేచ్ఛగా భూకబ్జాలు, ఎర్రచందనం స్మగ్లింగ్

దేశం హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి

జగన్‌ను చూసి పారిపోతున్న పరిశ్రమలు

జాతీయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజం



**చిత్తూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** పథకాల పేరిట మభ్యపెడ్తున్న సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై కలసికట్టు పోరాటం చేసి ప్రజలకు విముక్తి కల్పించడానికి ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలలపి జాతీయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. పాలసముద్రం మండలం ఆముదాల పంచాయతీ రంగాపురం గ్రామంలో గురువారం యువగళం పాదయాత్రలో భాగంగా బహిరంగ సభలో నారా లోకేష్ పాల్గొని ప్రసంగించారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఏకపక్ష నిర్ణయాలతో రాష్ట్రంలో ప్రగతి అటకెక్కిందని రోపించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి మక్కువ చూపిన పారిశ్రామిక వేత్తలు ప్రస్తుతం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని చూపి పారిపోతున్నాయని ధ్వజమెత్తారు. తెలుగుదేశం ప్రభుత్వం కృష్ణాపురం రిజర్వాయర్ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తే ప్రస్తుత డిప్యూటీ సిఎం నారాయణస్వామి ఈ నిధుల్లో వాటాలు అడుగటంతో పనులు నిలిచిపోయాయి న్నారు. డిప్యూటీ సిఎం నియోజకవర్గంలో దళిత మహిళా డాక్టర్‌కు రక్షణ కరువైందన్నారు. పెనుమూరు పిహెచ్‌సిలో విధులు నిర్వహిస్తున్న మహిళా డాక్టర్ అనితారాణిని వైకాపా నాయకులు వేధింపులకు పాల్పడినా దళిత డిప్యూటీ సిఎంగా వుండి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ధ్వజమెత్తారు. గంగా ధర నెల్లూరు నియోజకవర్గం నుండి అనునిత్యం ఇసుక అక్రమ రవాణా చేస్తూ అధికార వైకాపా నాయకులు కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఒక్క కోట్రకొన ఇసుక రీచ్ నుండి రోజుకు కర్నాటక రాష్ట్రంకు 50 ట్రిప్పర్ల ఇసుక అక్రమ రవాణా అవుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని నీవానది, ఎల్లంపల్లి రీచ్‌ల నుండి రోజు ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా పోలీసులు, రెవెన్యూ అధికారులు పట్టించు కోకుండా వైకాపా నాయకులకు సహకరిస్తున్నారని ఆరోపించారు. తెలుగుదేశం అధికారంలో వున్న సమయంలో రాష్ట్రం ఈజ్‌ఆఫ్ డూయింగ్, అభివృద్ధి, సంక్షేమంలో నెంబర్‌వన్‌గా వుండేదని సిఎంగా వైఎస్ జగన్ బాధ్యతలు తీసుకొన్నప్పటి నుండి రాష్ట్రం గంజాయి, ఎర్రచందనం, భూదందా, ఇసుక మాఫియా తదితరాల్లో నెంబర్‌వన్‌గా నిలుస్తోందని ధ్వజమెత్తారు. తాను అధికారంలోకి వస్తే దశలవారీగా మద్యపాన నిషేధం చేస్తానని చెప్పిన సిఎం వైఎస్ జగన్ ఇప్పుడు మద్యం తయారీ నుండి అమ్మకాల వరకు తన బినామీల ద్వారా నిర్వహిస్తూ రోజుకు కోట్ల రూపాయలు కొల్లకొడుతున్నారని ఆరోపించారు. ప్రస్తుతం మద్యం దుకాణాల్లో లభ్యం అవుతున్న మందుతో పైరుకు పురుగులు మందులు కొట్టిని చావని పురుగులు ఈ మందు కొడితే చనిపోతున్నాయని అలాంటి నాసిరకం మద్యంను విక్రయించి ప్రజల ఆరోగ్యంతో సిఎం చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు. అమరరాజా బ్యాటరీస్ సంస్థ జిల్లాలో ఒక కొత్త పరిశ్రమల ఏర్పాటు చేయడానికి సిద్ధమై సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైఖరీ చూసి తెలంగాణకు తరలివెళ్ళిందని ఆరోపించారు. తిరుపతిలో జియో సంస్థ మానిఫ్యాక్చరింగ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ముందుకు వచ్చిందని వైఎస్ జగన్ అధికారంలోకి రావడంతో వెనక్కి వెళ్ళిందని ఆరోపించారు. రాష్ట్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంను అమలు చేస్తే తాము కట్టుబడి వుంటామని వైఎస్ రాజారెడ్డి రాజ్యంగం అమలు చేసే పోలీసులను గుర్తుపెట్టుకొని తాము అధికారంలోకి వస్తే వారి అంతు చూస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి అమరనాధరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు పులివర్తినాని, గంగాధరనెల్లూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ భీమినేని చిట్టిబాబు, తెలుగు రైతు అధ్యక్షుడు పాచిగుంట మనోహర్‌రెడ్డి, రాష్ట్ర దేశం కార్యదర్శి వెంకిటీల సురేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా తిరుపతి స్టేషన్ పునరాభివృద్ధి పనులు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** స్టేషన్‌కు ఇరువైపులా, అన్ని ప్లాట్ ఫారమ్‌లను కలుపుతూ ఎయిర్ కాన్స్ కోరు ్స నిర్మాణానికి సంబంధించిన పనులు ప్రారంభం - భూగర్భ ట్యాంకు నిర్మాణం పనుల కొరకు తవ్వకం పనులు, పునాదులకు కాంక్రీటింగ్ పనులు పూర్తి రాబోయే 40 ఏళ్లను దృష్టిలో ఉంచుకుని రైలు ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు దక్షిణ మధ్య రైల్వే, తిరుపతి స్టేషన్ పునరాభివృద్ధి పనులను చేపట్టింది. మే 2022లో ప్రారంభించిన ఈ పునరాభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ ప్రాజెక్టు పనులు సకాలంలో పూర్తయ్యేలా అన్ని స్థాయిలలో పర్యవేక్షిస్తున్నారు. ఈ పనులను చేపట్టేందుకు ఈ పిసి విధానంలో కాంట్రాక్టు అప్పగించడం జరిగింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి మొత్తం పనులు ఫిబ్రవరి 2025 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం ఉన్న తిరుపతి స్టేషన్ భవనానికి దక్షిణం వైపున కొత్త స్టేషన్ భవనం రాబోతోంది. జియోలాజికల్ సర్వే పూర్తయిన తర్వాత, క్యాంపు కార్యాలయం, కాంక్రీటు ల్యాబ్ అండ్ స్టోరేజీ షెడ్ల ఏర్పాటుకు సంబంధించిన పనులతోపాటు మిగిలిన పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయి. కొత్త స్టేషన్ భవనానికి పునాదులు కాంక్రీటింగ్ పనులు 100 శాతం పూర్తయ్యాయి. ఇప్పటి వరకు, ఫౌండేషన్‌లు, బేస్ మెంట్ ఫ్లోర్ యొక్క స్తంభాలు, రిటైనింగ్ వాల్‌లో సుమారు 7,450 క్యూబిక్ మీటర్ల కాంక్రీటును ఉపయోగించారు. తదుపరి దశలో బేస్‌మెంట్ ఫ్లోర్ కోసం కాంక్రీట్ స్లాబ్‌ను సెంట్రింగ్, షట్టరింగ్‌కు సంబంధించిన పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులు చురుగ్గా సాగుతున్నాయి. వీటికి సంబంధించిన పనులు ఇప్పటి వరకు దాదాపు 20 శాతం మేర పనులు పూర్తయ్యాయి. కొత్త స్టేషన్ భవనంలో 29 లక్షల లీటర్ల నీటిని నిల్వ చేసే సామర్థ్యంతో అండర్ గ్రౌండ్ వాటర్ ట్యాంకు ఏర్పాటు కానుంది. దీని కోసం, భూ గర్భ ట్యాంకు నిర్మాణం కోసం తవ్వకం పనులు, పునాధులకు కాంక్రీటింగ్ పనులు కూడా పూర్తయ్యాయి. తిరుపతి రైల్వే స్టేషన్‌ను



పునరాభివృద్ధిలో భాగంగా స్టేషన్‌కు రాకపోకలు సాగించే ప్రయాణికుల కోసం రెండు కొత్త ఎయిర్ కాన్ కోర్సులను నిర్మించాలని యోచిస్తున్నారు. ఈ ఎయిర్ కోర్సులు 35 మీటర్ల వెడల్పుతో ఉంటాయి. స్టేషన్‌లోని అన్ని ప్లాట్ ఫారంలను, స్టేషన్ భవనాలకు రెండు వైపులా (ఉత్తరం, దక్షిణం)కలుపుతాయి. ప్లాట్‌ఫారం నెంబర్ 4, 5లో ఎయిర్‌కోర్సుల పునాదుల కసం తవ్వకం పనులు ప్రారంభించబడింది. ఇందుకు సంబంధించి పనులు వేగంగా సాగుతున్నాయి. తిరుపతి స్టేషన్ పునారాభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని, తద్వారా పనులకు ఆటంకం కలగకుండా, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేస్తామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. స్టేషన్‌లో ప్రయాణికులకు, రైళ్ల రాకపోకలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అత్యంత జాగ్రత్తగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

# వైఎస్సార్సీ దోపిడీకి పోలీసు రక్షణా?

***- పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో మండి పడ్డ మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు***

**అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికార వైసీపీ నాయకుల దోపిడికి, యధేచ్ఛగా వారు సాగిస్తున్న అక్రమాలకు పోలసీఉలు వత్తాసు పలకడం చట్ట విరుద్ధమని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పెద్దపప్పూరు పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో వైసీపీ నాయకులు సాగిస్తున్న అక్రమ ఇసుక దోపిడిని ప్రశ్నించిన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రోజుకు 70 నుంచి 80 టిప్పర్లతో యదేచ్ఛగా వైసీపీ నాయకులు ఇసుకను దోచేస్తున్న స్థలాన్ని క్షేత్రస్థాయిలో జేసి ప్రభాకర్‌రెడ్డి పరిశీలించడం నేరమా అని ప్రశ్నించారు. వైసీపీ వారు సాగిస్తున్న అక్రమాల గురించి ప్రజల్లో చైతన్యం తీసుకు రావడానికి కృషి చేస్తున్న ప్రభాకర్‌రెడ్డిని ఉదయం నుంచి గార్ల దిన్నె, పామిడి, వజ్ర కరూరు, ఉరవకొండ పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిప్పడాన్ని ఆయన తీవ్రంగా తప్పు బట్టారు. ప్రతిపక్ష పార్టీ నాయకులను వేదించడానికే పోలీసు వ్యవస్థ ఉందా..? అంటూ నిలదీశారు. ఇంకెన్నాళ్లు వైసీపీ నాయకుల దోపిడీలను సమర్థిస్తారు. వాళ్ల



సాగిస్తున్న అక్రమాలకు కొమ్ముకాస్తారన్నారు. అనంతపురం జిల్లాలో వైసీపీ నాయకులు చేస్తున్న అక్రమ ఇసుక దందాపై సమగ్రమైన విచారణ జరిపించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే జేసి ప్రభాకర్‌రెడ్డిని బేషరతుగా విడుదల చేయాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. తప్పుడు కేసులు పెడితే తీవ్ర ప్రతి ఘటనను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# నెల్లూరు రూరల్ వైఎస్సార్సీ అభ్యర్థిని నేనే

*దమ్ముంటే నాపై పోటీ చేసి గెలవండి - ఇతర పార్టీ నేతలకు ఆదాల ప్రభాకర్‌రెడ్డి సవాల్*

**నెల్లూరు,ఫిబ్రవరి9 ప్రభాతవార్త-విద్య** రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీర్వాదంతో రానున్న ఎన్నికల్లో వైకాపా పార్టీ శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే అభ్యర్థిగా తానే పోటీ చేయనున్నానని ఎంపీ ఆదాలప్రభాకర్‌రెడ్డి స్పష్టంచేశారు. గురువారం నగరంలోని స్థానిక ఆయన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. రూరల్ అభ్యర్థిగా తనను అధిష్టానం ఎప్పుడో ప్రకటించిందని దానిని తానుకూడా స్పష్టచేస్తున్నాన్నారు.దమ్ముంటే ఇతరపార్టీల నేతలు ఎన్నికల్లో పోటీ చేసి తనపై నిగ్గిచూపించాలని సవాల్ విసిరారు. పార్టీనుండి బయటకి వెల్లిన కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి విలేకరుల సమావేశం పెట్టినప్పుడల్లా పచ్చి అబదాలు ఆడుతున్నారని ఆరోపించారు. గత 25 ఏళ్లుగా మచ్చలేని రాజకీయాలు చేశానని పేర్కొన్నారు. మూడున్నర సంవత్సరాల కాలంలో శ్రీధర్‌రెడ్డి రూరల్ ప్రాంతంలో చేసిన ఆరాచకాలు, అక్రమాలు తనకు తెలుసునన్నారు. ఇప్పటికైనా వీటిని వదిలేయ్యాలని కోరారు. తాను కాంట్రాక్టు పనిని చేసి రాజకీయల్లోకి వచ్చి ప్రజా సేవ చేస్తున్నానని, శ్రీధర్‌రెడ్డి ప్రజాసేవ మాటున దండకాలు సాగిస్తున్నారని దుయ్యబట్టారు. తాను ఎవ్వరిని దూషించే వాడిని కాదని, నిస్వార్థంగా ప్రజలకు సేవచేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో విజయాడెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, జెడ్పీ టిసీ మల్లు సుధాకర్‌రెడ్డి, కార్పోరేటర్లు నూనెమల్లిఖార్జునయాదవ్, నాయకులు స్వర్ణవెంకయ్యలు పాల్గొన్నారు.



# బిజెపిని గద్దె దింపడమే విసికె పార్టీ ఏకైక లక్ష్యం!

**- కేంద్ర ఆర్థిక మంత్రి రాజీనామా చేయాలి**

**- విసికె పార్టీ సౌత్ ఇండియా కో-ఆర్డినేటర్ బాలసింగం డిమాండ్**

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** సామాన్య ప్రజలు,రైతులు,కార్మికుల పట్ల వ్యతిరేక విధానంతో వ్యవహరిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపడమే తమ విడుదలై చిరుతైగల్ కట్చి(విసికె పార్టీ) ఏకైక లక్ష్యమని ఆ పార్టీ సౌత్ ఇండియా కో-ఆర్డినేటర్ బాలసింగం స్పష్టం చేశారు.గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన పార్టీ నేతలతో కలిసి మాట్లాడుతూ బిజెపికి దేశాన్ని పాలించే సామర్థ్యం,అర్హత లేదనే విషయం నరేంద్ర మోడీ తొమ్మిదేళ్ల పాలన రుజువు చేసిందన్నారు. పేదల ఆకలిచావులు,ఆత్మహత్యలు,ఆర్థికమాంద్యం,పారిశ్రామిక,వ్యవసాయ సంక్షోభం దేశాన్ని అతలాకుతలం చేస్తుంటే..మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులతో కలిసి ఫాసిస్టు పాలన కొనసాగిస్తోందని ధ్వజమెత్తారు.బిజెపి అనేది దేశద్రోహ పార్టీ అని,భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తూ పేద,మధ్యతరగతి ప్రజల భవిష్యత్తును అంధకారం చేస్తోందని మండిపడ్డారు.రాబోయే 2024 ఎన్నికల్లో బిజెపిని ఓడించడానికి ప్రజాస్వామిక శక్తులన్నీ ఐక్యంగా పోరాడాలని విజ్ఞప్తి చేశారు.వైసిపి,టిడిపి,జనసేన పార్టీలు దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాబోవు ఎన్నికల్లో బిజెపితో పొత్తులకు పోకుండా దూరంగా ఉండాలని ఆయా పార్టీల అధినేతలను కోరారు.అదానీ ఆర్థిక నేరాలపై హిండెన్ బర్గ్ నివేదిక వెల్లడించిన అంశాలపై నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తక్షణం తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.అలాగే గుజరాత్ అల్లర్లపై బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీపై నిషేధం ఎత్తివేసి,దీనిపై సుప్రీంకోర్టు జడ్జి నేతృత్వంలో విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజలకు తెలియచేయాలన్నారు.పార్లమెంట్‌లో కేంద్రం ప్రవేశపెట్టిన 2023-24 వార్షిక బడ్జెట్ అనేది కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడేలా ఉంది తప్ప సామాన్యులు,రైతులు,కార్మికులకు ఏమాత్రం ఆమోదయోగ్యంగా లేదని



విలేకరులతో మాట్లాడుతున్న విసికె పార్టీ సౌత్ ఇండియా కో-ఆర్డినేటర్ బాలసింగం

దుయ్యబట్టారు.రానున్న 2024 ఎన్నికల్లో ఏపిలోని 175 శాసనసభ స్థానాలతో పాటు 25 పార్లమెంట్ స్థానాల్లో విసికె పార్టీ పోటీ చేస్తుదన్నారు.దీనికోసం విసికె పార్టీ అధినేత తిరుమావళన్ రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించనున్నారన్నారు.ఈనెల 12న గుంటూరులో జరిగే బిపి మండల్ విగ్రహావిష్కరణ సభకు,23న విజయవాడలో జరిగే పార్టీ రాష్ట్ర కార్యాలయ ప్రారంభానికి,ఈ సందర్భంగా జరిగే జర్నలిస్ట్ డెమోక్రటిక్ ఫోరం(జెడిఎఫ్) ఆవిర్భావ సభకు తిరుమావళన్ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు.ఈ సమావేశంలో విసికె పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్,రాష్ట్ర కార్యదర్శులు డా॥మురుగేషన్ ప్రభు,బోకం రమేష్,ప్రచార కార్యదర్శి ముత్యాల మోహన్,సంయుక్త కార్యదర్శి పాలకుంట శ్రీనివాసులు,స్థానిక నాయకులు చౌడయ్య,దయాలన్ పాల్గొన్నారు.

# సిబ్బందికి అన్ని విధాల సహకారం అందిస్తా : డిటిసిపి విద్యుల్లత

**విజయవాడ,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** సిబ్బంది సమస్యల నివారణకు తన వంతు సహకారం అందిస్తానని డిటిసిప(డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ అధికారిణి) ఆర్.విద్యుల్లత హామీనిచ్చారు. గురువారం ఎపి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్స్ అసోసియేషన్ -2023 డైరీని ఆమె తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంఘ సభ్యులు సిబ్బందితో పాటు,మినిస్టీరియల్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలన్నారు. తాను కూడ సిబ్బంది సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు,ఉపాధ్యక్షులు కె.హరిదాస్, డి.అబ్దుల్ సత్తార్,అడిషనల్ డైరెక్టర్లు వి.సునీత,శ్రీనివాసులు,జోనల్ అధ్యక్షులు వసీం బేగ్,డైరీ కమిటీ చైర్మన్ డి.కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 22 నుండి శ్రీరామనవమి తిరునవాహ్నిక బ్రహ్మోత్సవాలు

## ● 30న శ్రీరామనవమి ● 31న పుష్కర సామ్రాజ్య పట్టాభిషేకోత్సవం



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం వైదిక కమిటీ గురువారం శ్రీరామనవమి తిరుకళ్యాణ నవాహ్నికబ్రహోత్సవాల వివరాలు వెల్లడించింది. శుభకృత్ నామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి బుధవారం నుండి చైత్ర శుద్ధ చతుర్ధశి + పూర్ణిమ బుధవారం వరకు అనగా 22.03.2023 నుండి 05.04.2023 వరకు వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకళ్యాణ నవాహ్నిక బ్రహ్మోత్సవములు జరుగనున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా చైత్ర శుద్ధ పాడ్యమి బుధవారం నుండి చైత్ర శుద్ధదశమి శుక్రవారం వరకు అనగా 22.03.2023 నుండి 31.03.2023 వరకు పుష్కర సామ్రాజ్యపట్టాభిషేక ప్రయుక్త ద్వాదశకుండాత్మక చతుర్వేదసహిత శ్రీరామాయణ మహాక్రతువు జరుగనుందని తెలియజేశారు. ఈ బ్రహోత్సవాలలో మొదటి రోజు నుండి చివరి రోజు వరకు జరిగే క్రతువులను దేవస్థాన వైదిక వివరంగా వెల్లడించింది. 22.03.2023న పాడ్యమి, బుధవారం, శోభకృత్ నామ సంవత్సరాది "ఉగాది" పండుగ, సాయంత్రం నూతన పంచాంగ శ్రవణం, తిరువీధిసేవలు ప్రారంభం అవుతాయని, పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక ప్రయుక్త ద్వాదశ కుండాత్మక చతుర్వేద సహిత శ్రీరామయణ మహాక్రతువు అంకురార్పణము జరుగనుందని తెలిపారు. 26.03.2023న పంచమి, ఆదివారం, ఉదయం ఉత్సవమూర్తులకు విశేష స్నపన తిరుమంజనం, సాయంత్రం బ్రహ్మోత్సవ అంకురారోపణము, తిరువీధిసేవ, కల్పవృక్ష వాహనం కార్యక్రమాలు జరుగుతుందని పేర్కొన్నారు. 27.03.2023న షష్టి, సోమవారం, ఉదయం ధ్వజపట, భద్రకమండల లేఖనము, సాయంత్రం గరుఢాధివాసం, శేషవాహనంపై తిరువీధిసేవ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 28.03.2023న సప్తమి, మంగళవారం ఉదయం అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం, చతుఃస్థానాచర్చనము, సాయంత్రం భేరీ పూజ, దేవతాహ్వానము, బలిహారణం, హనుమద్వాహన సేవ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 29.03.2023న అష్టమి, బుధవారం సాయంత్రం ఎదుర్కోలు సేవ, గరుఢ వాహన సేవ నిర్వహించనున్నారు. 30.03.2024న శ్రీరామనవమి, గురువారం ఉదయం 10.30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12.30 నిమిషాల వరకు శ్రీసీతారాముల తిరుకళ్యాణోత్సవము జరుగునని, సాయంత్రం శ్రీరామ పునర్వసు దీక్షా ప్రారంభం చంద్రప్రభ, వాహనసేవ, గజ వాహన సేవ జరుగునని పేర్కొన్నారు. 31.03.2023న ధర్మరాజ దశమి, శుక్రవారం "పుష్కర సామ్రాజ్య పట్టాభిషేకోత్సవము, శ్రీరామాయణ మహాక్రతు పూర్ణాహుతి, రాత్రి రథోత్సవము జరుగునని తెలిపారు. 01.04.2023న సర్వ ఏకాదశి, శనివారం సాయంత్రం సదస్యం (మహాదాశీర్వచనం), రాత్రి సింహవాహన సేవ జరుగునని, 02.04.2023 ద్వాదశి, ఆదివారం రాత్రి తెప్పోత్సవం, చోరోత్సవం, అశ్వవాహన సేవ జరుగునని తెలిపారు. 03.04.2023న ద్వాదశి + త్రయోదశి, సోమవారం రాత్రి ఊంజల్ సేవ, హంసవాహన సేవ జరుగునని పేర్కొన్నారు. అదేవిధంగా 04.04.2023 త్రయోదశి + చతుర్దశి, బుధవారం ఉదయం వసంతోత్సవం, రాత్రి చంద్రప్రభ వాహన సేవ, 05.04.2023 చతుర్ధశి + పూర్ణిమ, బుధవారం ఉదయం చక్రతీర్థం, సూర్యప్రభ వాహనం, సాయంత్రం పూర్ణాహుతి, సార్వభౌమ సేవ, శేషవాహన సేవ, ధ్వజావరోహణం, ద్వాదశప్రదక్షిణలు, ద్వాదశారాధనలు, శ్రీపుష్పయాగం వంటి క్రతువులు జరుగునని తెలియజేశారు. పుష్కర సామ్రాజ్యపట్టాభిషేక సందర్భంగా నూతన వాహనాలతో తిరువీధి సేవలు జరుగుతాయని, మార్చి 22 నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు బ్రహ్మోత్సవాల కారణంగా నిత్య కళ్యాణాలు, నిర్వహించరని దేవస్థాన వైదిక కమిటీ పేర్కొంది. అదేవిధంగా మార్చి 26వ తేదీ నుండి ఏప్రిల్ 5 వరకు దర్బార్ సేవలు కూడా జరుపబడవన్నారు.

# జిఎస్టీ వసూళ్లు అధికమే

సమీక్షిస్తున్న శాఖలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆయన అధికారుల నుంచి ఆదాయ వృద్ధి, పన్నుల వసూళ్లపై సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి ఆరునెలలు ఆదాయాలను పరిశీలిస్తే రాబడి వృద్ధి బాగున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. జీఎస్‌టీ వసూళ్లతో సహా ఇతర ఆదాయాలు నిర్దేశించుకున్న లక్ష్యానికి చేరువలో ఉన్నాయని తెలిపారు. పారదర్శక విధానాలు, నిబంధనలు కచ్చితంగా గాడిలో ఉన్నట్లు అధికారులు వివరించారు. ట్యాక్స్ ఇన్ఫర్మేషన్, ఇన్వెస్టిమెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అభివృద్ధి పరిచామన్నారు. హెచ్‌ఓడి కార్యాలయంలో డేటా అనలిటిక్స్ సెంటర్ ఏర్పాటు చేసామన్నారు. దీనికి సంబంధించిన సిబ్బందిని కుడా నియమించామని తెలిపారు.

ఈసందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ ఆదాయ వృద్ధిలో నూటికి నూరుశాతంలక్ష్యాలను సాధించాలన్నారు. గ్రామాల్లో అక్రమ మద్యం, నాటు సారా నియంత్రణపై మహిళా పోలీసులు పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించి పనిచేయాలన్నారు. నివేదికలను రూపొందించి అధికారులకు పంపించాలన్నారు. ఈ నివేదిక ఆధారంగా చర్యలు చేపట్టాలన్నారు. స్థానికంగాను ఈ అంశాలపై వెంటనే ఎక్సైజ్. పోలీసు శాఖలకు సమాచారం అందించడం చేయాలన్నారు. ముందుగా తమపరిధిలో చర్యలు చేపట్టాలన్నారు. నాటు సారా తయారీ వృత్తిగా కొనసాగిస్తున్న వారి జీవితాలను మార్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యామ్నాయ జీవనోపాధి మార్గాలను వారికి అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. దీని కోసం కార్యాచరణ చేపట్టాలన్నారు. రిజిస్ట్రేషన్ ఆదాయాలపై అధికారులు పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు.

రిజిస్ట్రేషన్ ఆదాయాలపై ఉన్నత స్థాయిలో కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో ఐఏఎస్ అధికారులు ఎంటీ కృష్ణబాబు, రజత్ బార్గవ, నీరబ్‌కుమార్ ప్రసాద్, గుల్జార్‌లను సభ్యులుగా పెట్టాలన్నారు. రెండు వారాల్లోగా ఈ కమిటీ నివేదికను అందివ్వాలన్నారు. రిజిస్ట్రేషన్ చేయించేకోవాల్సిన సేవలు ఏంటీ. వాటివల్ల ఎలాంటి హక్కులు దాఖలు పడతాయనే అంశంపై ఉపయోగాలను ప్రజలకు వివరించాలన్నారు. నాన్ రిజిస్ట్రేషన్ పరిస్థితులను పూర్తిగా తొలిగించాలన్నారు. ఇందులో ప్రొఫెషనల్ ఏజెన్సీల సహకారం తీసుకోవాల న్నారు. ఆస్తుల విలువ మదింపు, మిగతా రాష్ట్రాలతో పోలిస్తే మన దగ్గర పరిస్థితులు ఏలా ఉన్నాయి? తదితరంశాలు హేతుబద్ధత ఉండేలా చూడాలన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రజలకు సులభతరం చేసేందుకు, అందుకు తగిన చర్యలు తీసుకునేందుకు ప్రొఫెషనల్ ఏజెన్సీల నుంచి సలహాలు సూచనలు స్వీకరించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో సంపూర్ణంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ నడిచేందుకు తగిన మార్గదర్శకాలను కూడా రూపొందించాలన్నారు. భూములు, ఆస్తులే కాకుండా రిజిస్ట్రేషన్ చేయించుకోదగిన సేవల వివరాలను పోస్టర్ల రూపంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలతో ఏర్పాటు చేయాలన్నారు. దీంతో పాటు గ్రామ వాలంటీర్లు సచివాలయాల సిబ్బంది సంబంధిత సమాచారాన్ని కలిగి ఉండాలన్నారు. ప్రతి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ ఫిర్యాదు నెంబరు అందుబాటులో ఉంచాలన్నారు. గనులు, ఖనిజాల నుంచి గతేడాది మంచి ఆదాయం లభించిందన్నారు. మైనింగ్ కోసం ఇప్పటికే అనుమతులు పొందిన వారు, లీజు లైసెన్సులు పొందిన వారు మైనింగ్ ఆపరేషన్ కొనసాగించేలా చూడాలన్నారు. దీని వలన ఆదాయాలు పెరుగుతాయన్నారు. ఆపరేషన్‌లో లేని వాటిపై దృష్టి పెట్టి, లీజుదారులకున్న ఇబ్బందులను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మైనింగ్ ఆపరేషన్ చేయక పోవడానికి కారణం ఏమిటీ?. వారికున్న ఇబ్బందులు ఏమీటీ? వారికి చేదోడుగా ఎలా నిలవాలి తదితరంశాలపై మార్గదర్శక ప్రణాళికను తీసుకోవాలన్నారు.

రవాణా శాఖలో ఆదాయం పెంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కవలం పన్నులు పెంచడమే ఆదాయం అనుకో కుండా శాఖాపరంగా ఆలోచన చేయాలన్నారు. పొరుగు రాష్ట్రాలతోపోలిస్తే, వాహనాల కొనుగోలుకు తగిన సానుకూల పరిస్థితులు మన రాష్ట్రంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వంనుంచి డబ్బు తీసుకుని డీలర్లు లబ్దిదారులకు వాహనాలు ఇవ్వని పరిస్దితులు తమ దృష్టికి వచ్చాయన్నారు. ఇటువంటి వాటిపై అధికారులు వెంటనే స్పందించి సంబంధిత డీలర్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఉపముఖ్య మంత్రి (ఎక్సైజ్) నారాయణస్వామి, అటవీ పర్యావరణ సైన్స్ టెక్నాలాజీ ఎస్పీసీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్, ఎక్సైజ్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఎస్పీసీఎస్ రజత్ భార్గవ్, గనులు భూగర్భశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణస్వామి, హోంశాఖ ముఖ్య కార్యదర్శి హరీష్‌కుమార్ గుప్తా, రవాణా శాఖ కమీషనర్ పీఎస్ఆర్ ఆంజనేయులు, వాణిజ్య పన్నుల శాఖ కమీషనర్ ఎం.గిరిజాశంకర్, ఆర్థిక శాఖ కార్యదర్శి గుల్జార్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ ప్రవీణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# తల్లి తల నరికిన కసాయి

### జనగామ జిల్లాలో దారుణం

### పోలీసుల ఎదుట లొంగిపోయిన నిందితుడు

### భూపంచాయతీ కారణమంటున్న గ్రామస్తులు

**జనగామ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** జనగామ మండలంలోని మరిగడి గ్రామంలో ఓ వ్యక్తి ఆస్తి విషయంలో కన్నతల్లిని కత్తితో తలనరికిన సంఘటన గురువారం ఉదయం జనగామ జిల్లాలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.....మరిగడి గ్రామానికిచెందిన కురాకుల మణెమ్మ(55)కు కొడుకు కన్నప్ప, కుమార్తెలావణ్య ఉన్నారు. భర్తరాజయ్య పదేళ్ల క్రితం చనిపోయాడు. వీరికి పది ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. మణెమ్మ కుమార్తె లావణ్య ఇటీవల భద్రాచలానికి చెందిన ఓర్సు సాయిని ప్రేమ వివాహం చేసుకుంది. ఉన్న భూమిలో నాలుగు ఎకరాలు కొడుకుకు తెలువకుండా కుమార్తెకు మణెమ్మ రిజిస్ట్రేషన్ చేసింది. దీంతో ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి. వారం రోజుల క్రితం సైతం గొడవ జరిగిందని, ఈ గొడవలోమణెమ్మ తలకు గాయమై ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకుని బుధవారం రాత్రి ఇంటికి చేరుకుంది. మిగిలిన ఆరు ఎకరాల భూమిని కుమారెడికి తెలియకుండా మణెమ్మ తన పేరున రిజిస్ట్రేషన్ చేసుకునే క్రమంలో ఈవిషయం కన్నప్పకు తెలిసింది. ఆస్పత్రి నుంచి ఇంటికి వచినచన తల్లి కొడుకుల మధ్య గురవారం ఉదయం మళ్లీ గొడవ జరిగింది. ఈక్రమంలో క్షణికావేషంలో ఈ హత్యకు దారితీసిందని తెలిపారు. హత్యచేసిన అనంతరం నిందితుడు జనగామ పోలీస్‌స్టేషన్లఓ లొంగిపోయాడు. ఇదిలి ఉండగా ఘటన స్థలానికి జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐ ఎలబోయిన శ్రీనివాసయాదవ్ చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 17 సమీకృత కలెక్టరేట్ల నిర్మాణాలు పూర్తి

## ● మిగిలిన వాటి పనులు వేగవంతం: మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయాల కోసం రూ.1581.62కోట్లు ప్రతిపాదనలు ఉంచినట్లు వాటిలో రూ.1000.53కోట్లు ఖర్చుచేసినట్లు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా ఆరూరు రమేష్, పద్మాదేవేందర్ రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాలు 17 పూర్తయ్యాయి. మిగలిన వాటిని త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. మార్చిలోపు మెదక్ ఐడిఓసి పూర్తిచేస్తామని, అధికారులతో సమావేశం నిర్వహించాలని సభ్యురాలు పద్మాదేవేందర్‌రెడ్డి అడిగారని, త్వరలోనే అదికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇటీవలే ఖమ్మం కలెక్టరేట్ భవనాలకు ప్రారంభించామని, ఇక్కడి ఢిల్లీ, కేరళ, పంజాబ్ ముఖ్యమంత్రులు వచ్చారని, ఈ భవనాలను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారన్నారు. తమ దగ్గర కూడా ఇలాంటి లేవన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 29 కలెక్టరేట్ భవనాలకు అనుమతులు ఇచ్చినట్లు, వీటిలో 17 పూర్తయ్యాయని, 11 పురోగతిలో ఉన్నాయన్నారు. త్వరలోనే వీటిని పూర్తిచేస్తామన్నారు. వరంగల్‌లో అజాంజాహీ మిల్స్‌లో నిర్మించేందుకు ఎంచుకున్నామని, 25 ఎకరాలలో నిర్మించాలనుకున్నామన్నారు. కానీ అక్కడి మిల్స్ ఉద్యోగులు తమకు స్థలం కావాలంటూ కోర్టును ఆశ్రయించడంతో పెం డింగ్‌లో పడింద న్నారు. ఆరు ఎకరాలకు సం బంధించి కోర్టులో ఉందని, త్వరలోనే సదసు ఉద్యోగులకు ఇతర ప్రాంతాలలో స్థలం అలాట్‌చేసి సమస్యను పరిష్కరించి కలెక్టరేట్ భవనాన్ని నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు.

ధరణిని రద్దు చేయాలని కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని శాసనసభా వ్యవహారాల మంత్రి వి ప్రశాంతరెడ్డి ఆరోపించారు. బడ్జెట్ పద్దులపై అసెంబ్లీలో జరిగిన చర్చకు గురువారం మంత్రి సమాధానమిస్తూ ధరణిని రద్దుచేసి మళ్లీ పట్వారీ వ్యవస్థను తీసుకవచ్చినట్లయితే లాబీయింగ్, పైరవీలు, అక్రమాలకు అవకాశం ఉంటుదన్న ఉద్దేశ్యం ఉన్నట్లు కన్పిస్తోందన్నారు. ధరణి ద్వారా 24 లక్షల లావాదేవీలు జరిగినాయని చెప్పారు. ధరణికి సంబంధించి 90 శాతం సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. పారదర్శక పాలన తీసుకొచ్చేందుకు జిల్లాలు, మండలాల వంటి వాటిని పునర్వవస్థీకరించినట్లు వివరించారు. పేదల రైతులకు సంబంధించి ధరణి ద్వారా 2 లక్షల మందికి, అలాగే సింగరేణి కార్మికుల ఇళ్ల పట్టాలు 20 వేల మందికి రెగ్యులర్ చేసినట్లు తెలిపారు. ఎల్బీనగర్‌లో 44 కాలనీలకు నామమాత్ర రుసుముతో త్వరలోనే రెగ్యులర్ చేస్తామని స్పష్టం చేశారు. ఇక సాదాబైనామాలకు సంబంధించి 9 లక్షల దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, మరో 9 లక్షల దరఖాస్తులు కోర్టు కేసులతో పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు.



కేంద్రమంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

# బిసి డిమాండ్ల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పూరితో ఆర్.కృష్ణయ్య భేటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం బిసిల విద్య, ఉద్యోగ, శిక్షణ ,అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జాతీయ బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య భేటీ కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పూరితో భేటీ అయ్యారు. గురువారం ఢిల్లీలోని కేంద్రమంత్రి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పలుఅంశాలపై చర్చించి 15డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంట్‌లో బిసిబిల్లుపెట్టి బిసిలకు 50శాతం రిజర్వేషన్లు పెట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని అలాగే జనాభా గణనలో కులగణన జరిగేలా చూడాలని కోరినట్లు తెలిపారు. అంతేకాకుండా పంచాయితీరాజ్ సంస్థల్లో బిసిరిజర్వేషన్లలను 34శాతం నుంచి 52శాతానికి పెంచాలని, బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని కోరామన్నారు. అలాగే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బిసిలకు సామాజిక రక్షణ ,భద్రత కల్పించడానికి బిసియాక్ట్ తీసుకురావాలన్నారు. అంతేకాకుండా కేంద్రంలో ఖాళీగా ఉన్న 16లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా హర్దీప్‌సింగ్ పూరి స్పందిస్తూ బిజెపి ప్రభుత్వం కులాల వారిగా లెక్కలు తీయడానికి సుముఖంగా ఉందని ప్రధానిమోదీతోపాటు ఇతర కేంద్ర మంత్రులతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, భూపేష్‌సాగర్, వేముల రామకృష్ణ, నందగోపాల్, ఎన్.మారేష్, భాషయ్య, రాకేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 74 బ్యాచ్ ఐపిఎస్ అధికారుల్లో ఇంజినీరింగ్ పట్టభద్రులే అధికం

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** శనివారం జరగనున్న 74 బ్యాచ్ ఐపిఎస్ అధికారుల దీక్షాంత్ పరేడ్‌లో పాల్గొననున్న ప్రొబేషనరీల్లో ఇంజనీరింగ్ పట్టభద్రులే అ ధికంగా వున్నారు. మొత్తం 166 మంది ఐపిఎస్ అధికారుల్లో 114 మంది ఇంజనీరింగ్ పట్టభద్రులే కావడం విశేషం. అంటే వీరి శాతం 69 శాతంగా వుంది. వీరి తరు వాత ఆర్ట్స్‌లో 22 శాతం మంది పట్టభద్రులు కాగా వీరి శాతం 13గా వుంది. వీరి తరువాత సైన్స్‌లో 17 మంది పట్టభద్రులు కాగా వీరి శాతం 11గా వుంది. కామ ర్స్‌లో నలుగురు పట్టభద్రులు కాగా వీరి శాతం రెండుగా వుంది. వైద్య శాస్త్రంలో ఇద్దరు పట్టభద్రులు కాగా వీరి శాతం ఒకటిగా వుంది. ఇతర విభాగాల్లో ముగ్గురు పట్ట భద్రులు కాగా వీరి శాతం రెండుగా వుంది. కాగా మొత్తం ఐపిఎస్ అధికారుల్లో 129 మంది పురుషులు కాగా వీరి శాతం 77గా వుంది. మహిళా అధికారులు 37 మ ంది కాగా వీరి శాతం 27గా వుంది. ఇక వయస్సు అంశాన్ని పరిశీలిస్తే 28 ఏళ్లు దాటిన వారు ఈసారి 72 మంది వుండగా వీరి శాతం 43గా వుంది. 25 నుంచి 28 ఏళ్ల వయస్సు కలిగిన వారు 79 మంది వున్నారు. వీరి శాతం 48గా వుంది. 25 ఏళ్లలోపు వున్నవారు 15 మంది మాత్రమే వున్నారు. వీరి శాతం కేవలం తొమ్మిది శాతంగా వుంది. ఈసారి దీక్షాంత్ పరేడ్‌లో పాల్గొంటున్న వారిలో గతంలో ఏదైనా రంగంలో పనిచేసిన అనుభవం కలిగిన వారు 95 మంది వుండగా వీరి శాత ం 57గా వుంది. గతానుభవం లేని వారు 71 మంది వుండగా వీరి శాతం 43గా వుంది.

> మహిళా అధికారుల శాతం 23

# రైతులకు 10 గంటలు కూడా నాణ్యమైన కరెంటు అందడం లేదు

### 13న విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా

### కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతులకు నాణ్యమైన కరెంటు కేవలం 10గంటలు కూడా అందడం లేదని కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం రైతులకు సాగుకు కరెంటు ఇవ్వడం లేదని, అసెంబ్లీలో చర్చకు కూడా అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సిఎల్‌పి బృందం అడిగితే కనీసం చర్చకు అవకాశం ఇవ్వనందున నిరసనగా ఈనెల 13వ తేదిన తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విద్యుత్ కార్యాలయాల ముందు కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. రైతులకు 24గంటలకు ఉచిత కరెంటు ఇస్తున్నామని గప్పాలు కొట్టుకుందన్నారు. అందులో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. కనీసం 10గంటలు కూడా అందడం లేదన్నారు. ఉండే కరెంటు కూడా ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో చెప్పలేని పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉందన్నారు. కెసిఆర్ ఆయన తాబేదారు మంత్రులను దిక్కుమాలిన ప్రభుత్వాన్ని నమ్మి పంటలు వేసుకున్న రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు.

దాదాపు నెల రోజులుగా విద్యుత్ సమస్యలు ఉత్పన్నమవుతున్నా ప్రభుత్వ ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. సరిగ్గా పది గంటల కూడా విద్యుత్ అందక రైతులు నానా ఇబ్బందులు పడుతుటే మంత్రులు మాత్రం ఏ మాత్రం సిగ్గు, ఎగ్గు లేకుండా శాసనసబలో 24గంటల ఉచిత కరెంటు ఇస్తున్నామంటూ కారుకూతలు కూరుస్తున్నారన్నారు. మైక్రో ఇరిగేషన్‌ను పూర్తిగా నిర్వీర్యం చేశారని, డ్రిప్ కోసం వేలాది రైతులు దరఖాస్తులు చేసుకున్నారన్నారు. బడ్జెట్ మాత్రం రూ.1.25కోట్లు కేటాయిం చారన్నారు. వ్యవసాయ పనిముట్ల కోసం కూడా పెద్ద ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. పంటల భీమా పథకాన్ని కూడా పూర్తిగా వదిలేశారని, దీనికి ఒక్కపైసా కేటాయించలేదన్నారు. సంప్రదాయ పంటలైన పసుపు, చెరుకు పంటలకు బడ్జెట్‌లో ఒక్క పైసా ఇవ్వలేదన్నారు. రైతులను ఆదుకోవడానికి ఏ మాత్రం ఆలోచన చేయలేదన్నారు.

# సమస్యల ధరణిని రద్దు చేస్తాం

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** సమస్యలకు నిలయంగా, లోటుపాట్లతో ఉన్న ధరణిని రద్దు చేయాలన్నదే తమ పార్టీ నిర్ణయమని కాంగ్రెస్ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. శాసనసభలో రెవెన్యూ, రోడ్లు, ఎస్సీ, ఎస్టీ, బిసి, పౌర సరఫరాలు, ఎక్సైజ్ శాఖల డిమాండ్లపై గురువారం చర్చ జరిగింది. ఈ చర్చలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ధరణి సమస్యలను పరిష్కరిస్తార ని ఎదురు చూస్తున్నా అవి కావడం లేదన్నారు. హక్కు పత్రాలకు సంబంధించి రైతుల ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ధరణి పోర్టల్ పనితనానికి ఇది నిదర్శనమన్నారు. సాగుదారులైన రైతుల పేర్లు ఇందులో కనిపించడం లేదని, మ్యూటేషన్ వంటి అన్ని అంశాలు తప్పుల తడకగా ఉన్నాయని తెలిపారు. తమ భూములు ధరణిలో కనిపించక నలుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఘర్షణలు, హత్యలకు కేంద్ర బిందువుగా ధరణి మారిందని విమర్శించారు. భూములు అమ్ముకున్న వారికి సంబంధించిన పేర్లు మళ్లీ ధరణిలో ఉండటంతో వాటిని మళ్లీ ఇతరులకు విక్రయిస్తున్నారని తెలియచేశారు. తప్పాలకు సంబంధింది 5 లక్షల మంది రైతుల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ధరణి సమస్యలతో తహసీల్దారు హత్యకు గురయ్యారని వాపోయారు. సర్వే నెంబర్లు, యాజమాన్య పేర్లు, తప్పుడు విస్తీర్ణం ఇలా అన్నీ తప్పుల తడకగా ఉన్నాయని వెల్లడించారు. మాజీ సైనికులకు ఇచ్చిన భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయని చెప్పారు. పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను రూ. 8లక్షలకు తీసుకుని వాటిని ఫార్మసిటీ కింద 1.30 కోట్ల రూపాయలకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో గతంలో పేదలకు పంపిణీ చేసిన 22 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను ప్రభుత్వం వెనుక్కి తీసుకుందని, వాటిని తిరిగి ఇచ్చివేయాలని డిమాండ్ చేశారు. అన్ని పార్టీలతో ఒక కమిటీని వేసి ధరణిలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అలాగే సంక్షేమ పథకాలకు సంబంధించి బడ్జెట్‌లో ఘనంగా కేటాయింపులు చేస్తున్నా, ఖర్చుకు వచ్చే సరికి కోతలు పెడుతున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈవిధంగానే గిరిజన సంక్షేమ శాఖలో 2019-20 నుండి వరుసగా 16, 31, 26 శాతం ఇలా ఖర్చు చేయకుండా మిగుల్చుకుంటున్నారని ఆరోపించారు. ఇక బిసిల విషయంలో మొత్తం బడ్జెట్ 2.90 లక్షల కోట్ల రూపాయలకు గాను కేవలం రూ. 6 వేల కోట్లను మాత్రమే కేటాయించారని, దీన్ని రూ. 20 వేల కోట్ల కు పెంచాలని డిమాండ్ చేశారు. బిసి ఫెడరేషన్లకు నిధులు కేటాయించడం లేదని, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, గిరిజనుల పోడు భూముల సమస్యను పరిష్కరించాలని, రైతులకు కనీస మద్దతు ధరలు కల్పించాలని, ధాన్యం కొనుగోలు నిమిత్తం రైతులకు చెల్లించాల్సిన రూ. 300 కోట్ల బకాయిలను విడు దల చేయాలని, పెండింగ్‌లో ఉన్న 8లక్షల కొత్త రేషన్‌కార్డు దర కాస్తు లను మంజూరు చేయాలని, బెల్ట్ షాపులను రద్దుచేయాలని డిమాండ్ చేశారు.

> ఘర్షణలు, హత్యలకు కేంద్ర బిందువు
>
> అసెంబ్లీలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

# సంక్షేమం పట్ల అంకితభావం

### సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఈశ్వర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** సంక్షేమం పట్ల తమ ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తోందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాన రోల్ మోడల్‌గా ఉందని చెప్పారు. వివిధ పద్దులపై జరిగిన చర్చ సందర్భంగా శాసనసభలో గురువారం మంత్రి సమాధానమిస్తూ కేంద్రం నుండి ఎటువంట సహకారం లేకున్నా తెలంగాణ ప్రగతిలో దూసుకుపోతోందన్నారు. దారిద్ర్యం అనుభవిస్తున్న దళితుల్లో వెలుగులు నింపేందుకు దళిత బంధును తీసుకొచ్చారని చెప్పారు. దళిత చైతన్య జ్యోతి స్ఫూర్తితో దళిత బంధు పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. దళిత కుటుంబానికి ఉపాధి కల్పన కోసం 10 లక్షల రూపాయలు తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా గ్రాంట్‌గా ఇస్తున్నామన్నారు. అనివార్యంగా దెబ్బతిన్న లబ్దిదారుల కుటుంబాలను ఆదుకునేందుకు దళిత రక్షణ నిధిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దళిత బంధు ద్వారా మినీ డైరీలు, గొర్రెలు, మేకలు, ట్రాక్టర్లు, సెంట్రింగ్ తదితర స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. ఇప్పటి వరకూ దళిత బంధు కింద 38,323 మంది లబ్దిదారులకు 4,191.8 కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ఇందుకోసం బడ్జెట్లఓ 17,700 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందన్నారు.

# మార్చి చివరి వారం నుంచి గొర్రెల పంపిణీ

## ● జీవాల పెంపకానికి 75 శాతం సబ్సిడీ
## ● మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత గొర్రెల పెంపకానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటి వరకు డిడి కట్టిన వారితో పాటు కొత్త వారు కూడా డిడిలు కట్టాలని అందరికి గొర్లను పంపిణీ చేయనున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గొర్రెల పెంపకానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వం 75శాతం ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని, 25శాతం లబ్దిదారుల భరించాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తరువాత గొర్రెల పెంపకానికి ప్రాదాన్యత ఇస్తుందన్నారు. దాదాపు ఐదు వేల కోట్లకు పైగా ఖర్చుచేస్తుందని, రూ.1250 లబ్దిదారులకు చెల్లించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 5.5లక్షల నుంచి 10.88లక్షల మెట్రిక్ టన్నుల మాంసం పెరిగిందన్నారు. రెండవ విడుత గొర్లను ఎప్పటికి ఇస్తారు? అంటూ సభ్యులు ధర్మారెడ్డి, రవిశంకర్, సండ్ర వెంకటవీరయ్య అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. రూ.5000కోట్లతో ఈ ప్రాజెక్టును తీసుకున్నామన్నారు. సొసైటీలు కూడ చాలా తక్కువగా ఉండేవన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారికి ఇస్తామన్నారు.



రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని తీసుకున్నామన్నారు. పలు ఇబ్బందులు కూడా ఎదుర్కొంటున్నామన్నారు. ప్రారంభంలో కొన్ని సమస్యలు ఉండేవని, ఇప్పుడు సద్దుమణిగాయన్నారు. పక్క రాష్ట్రాల నుంచి సంపద తెచ్చుకోవాలన్నారు. తెలంగాణలో రాజస్థాన్, మద్యప్రదేశ్‌లో కొన్ని వేల సంఖ్యలో గొర్లు వచ్చాయని, ఇప్పుడు ఎగుమతి చేసుకునే స్థితికి వచ్చాయన్నారు. మార్చి చివరి వారి నుంచి ఏప్రిల్ మొదటి వారంలో గొర్లపంపిణీ ఉంటుందన్నారు. అమ్ముకోవడం కాదు, సంపదను పెంచుకోవాలన్న లక్ష్యంతో ముందుకు పోతున్నామన్నారు. 1.25 లక్షల యూనిట్ ధర్ ఉంటే దాన్ని 1.75లక్షలకు పెరిగిందన్నారు. మార్చి చివరి వారం నుంచి గానీ, ఏప్రిల్ నుంచి ప్రారంభించి నాలుగైదు నెలల్లో పూర్తిచేస్తామన్నారు.

# పేద విద్యార్థుల చదువుకోసం మాస్టారు పోరాటం

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన చిత్రం సార్ (తెలుగు), , వాతి (తమిళ్) శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈచిత్రానికి సూర్యదేవర నాగవంశీ , సాయిసౌజన్య నిర్మాతలు. స్టార్ యాక్టర్ ధనుష్, సంయుక్తామీనన్ జంటగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈచిత్రం ఫిబ్రవరి 17న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ధనుష్ నటించిన తొలి తెలుగు సినిమా కావటంతో



భారీ అంచనాలు నెలకొన్నాయి.. తాజాగా హైదరాబాద్‌లోని ఎంబి సినిమాస్‌లో ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు.. హీరో ధనుష్, సంయుక్తా మీనన్, దర్శకుడు వెంకీ అట్లూరి తదితరులు పాల్గొన్నారు. ధనుష్ మాట్లాడుతూ, ఇది నాకు ప్రత్యేకమైన రోజుల అన్నారు. ఇది నా మొదటి తెలుగుసినిమా అని చెబుతూ, చాలా సంతోషంగా ఉందన్నారు. ఒకపుడు తెలుగు సినిమా, తమిళ సినిమా , కన్నడ సినిమా, హిందీసినిమా అనేవాళ్లని, కానీ ఇపుడు ఇండియన్ సినిమా అనటం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈకథ చాలా బాగుంటుందని అన్నారు. నాకు ఇంతమంచి సినిమా ఇచ్చినందుకు వెంకీఅట్లూరి గారికి ధన్యవాదాలు అన్నారు. చినబాబుగారికి, నాగవంశీ గారికి, త్రివిక్రమ్ గారికి, సంయుక్తమీనన్‌గారికి అందరికీ ధన్యవాదాలు అన్నారు. దర్శకుడు వెంకీ మాట్లాడుతూ, లాక్‌డౌన్ సమయంలో ఈ కథ రాసుకుని వంశీ గారికి విన్పించటం జరిగిందని ఆయనకు నచ్చిందన్నారు. ధనుష్ కథ చెప్పటానికి రమ్మన్నారని, ఈసినిమా ఆయన చేసినా చేయకపోయినా ఆయనకు కథ చెప్పానన్న సంతృప్తి నాకు చాలా అనుకున్నానని, కానీ ఆయన కథ వినగానే ఈసినిమా చేస్తున్నానని అనటంతో సంతోషం వచ్చిందనాారు. కార్యక్రమంలో సంయుక్తామీనన్, హైపర్ ఆది తదితరులు మాట్లాడారు.

# 'అమిగోస్' బ్లాక్‌బస్టర్ హిట్ గ్యారెంటీ

## నందమూరి కళ్యాణ్‌రామ్

రాజేంద్ర అనే కొత్త దర్శకుడిని ఇండస్ట్రీకి పరిచయం చేస్తూ , నందమూరి కల్యాణ్‌రామ్ అమిగోస్ అనే సినిమాను చేశారు.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈసినిమాను ఈనెల 10న భారీస్థాయిలో రిలీజ్ చేస్తున్నారు.. ఈనేపథ్యంలో ఈసినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. హీరో కళ్యాణ్‌రామ్ మాటాడుతూ, మైత్రీ నా హోమ్ బ్యానర్ వంటిదే అన్నారు.. రొటీన్‌కు భిన్నంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈసినిమా సినిమా చేశానని అన్నారు. తప్పకుండా పెద్ద హిట్ అవుతుందన్నారు.. ఒక దర్శకుడిగా రాజేంద్రగారు ఎంతగా కష్టపడ్డారనేది నేనుచేశానని అన్నారు.. ఈసినిమాను ఆయన పేరెంట్స్‌కు అంకితం చేస్తున్నా మని అన్నారు.. నిర్మాతలు మాట్లాడుతూ, ఇవాళ ఉదయమే ఎన్టీఆర్ గారు ఈసినిమానుచూశారని అన్నారు.. పెద్ద హిట్ అవు తుందని అన్నారు.. బింబిసార చూసిన తర్వాత ఆయన చెప్పిన మాటనే నిజమైందన్నారు. అలాగే ఈసినిమా కూడ ఆయన చెప్పినట్టుగానే బ్లాక్‌బస్టర్ హిట్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు.




# కాన్సెప్ట్ చాలా బాగుంది: సాయిధరమ్‌తేజ్

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో జిఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న చిత్రం వినరో భాగ్యము విష్ణు కథ.. ప్రముఖ నిర్మాత బన్నీవాసు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈసినిమా నుంచి రిలీజైన సాంగ్స్, టీజర్ మంచి అంచనాలను క్రియేట్ చేసింది.. ఈ తరుణంలో ట్రైలర్ లాంచ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. అల్లు అరవింద్ మాట్లాడుతూ,



ఈసినిమా నెంబర్ సైబర్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతుండటంతో ఒక సైబర్ నెంబర్‌కు కాల్ చేసి మాట్లాడారని, కిరణ్ అబ్బవరం ను స్టేజ్‌మీదకు ఆహ్వానించి తనకు ఇష్టమైన పర్సన్ అని చెప్పుకొచ్చారు.. కాన్సెప్ట్ సినిమాలు ఆడుతున్నాయని, అనే ఒక లైన్ ఉంటే ఈసినిమా కచ్చితంగా ఆడుతుందని అన్నారు. ఈచిత్రంలో మంచి కాన్సెప్ట్ ఉందన్నారు. ప్రముఖ నటుడు సాయిధరమ్ తేజ్ మాట్లాడుతూ, ఈసినిమా కాన్సెప్ట్ చాలా బాగుందన్నారు. బన్నీవాసు, అరవింద్‌గారు మంచి సపోర్ట్‌చేశారన్నారు. ఈసినిమా టీం అందరికీ చాలా థాంక్స్ అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ చైతన్ భరద్వాజ్‌కు నేను పెద్ద ఫ్యాన్ అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు మురళికిశోర్, నిర్మాత బన్నీవాసు, దర్శకుడు హరీశ్ శంకర్, దర్శకుడు మారుతి, హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడారు.

# ఫిలింఛాంబర్, నిర్మాతల మండలి ఎన్నికల్లో స్వార్థపరులకు ఓటు వేయకండి: నట్టి కుమార్

దర్శకరత్న దివంగత దాసరి నారాయణరావు మెడిక్లెయిమ్ పాలసీని నిర్మాతల మండలి 1100 మంది సభ్యులకు వర్తింపజేశారని, నిరంతరం పర్శిమ బాగుకోసం పాటుపడిన దాసరి లాంటి పెద్దలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు పోవాల్సిన కొందరు నేటి సినీ పెద్దలు అలాంటి వాటికి తిలోదకాలు ఇచ్చే స్థితికి చేరుకోవటం దారుణమని ప్రముఖ నిర్మాత నట్టికుమార్ విమర్శించారు. హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 7 లక్షల మెడిక్లెయిమ్ పాలసీని కౌన్సిల్‌లోని ప్రతి సభ్యుడికి అందజేయాలని డిమాండ్ చేశారు. నిధులు తక్కువగా ఉంటే కనీసం 5లక్షలు పాలసీ అయినా అందరికీ వర్తింపజేయాలని సూచించారు.



**పార్లమెంట్ ఆవరణలో 'దాసరి' విగ్రహం ఏర్పాటు చేయాలి**

చిత్ర పరిశ్రమ నిలబడటానికి దాసరి లాంటి పెద్దలు కారణమని అన్నారు. కాపు, బలిజ, తెలగ, తదితర కులాల పక్షాన అలాగే రాజ్యసభ సభ్యుడిగా, కేంద్రమంత్రిగా పనిచేయటంతోపాటు సినీరంగానికి దర్శకరత్న దాసరి నారాయణరావు చేసిన విశేష సేవలకు గుర్తించి ఆయన విగ్రహాన్ని పార్లమెంట్ ప్రాంగణంలో పెట్టాలని అన్నారు. అలాగేహైదరాబాద్ ఫిలింనగర్‌లోనూ, పుట్టిన ఊరు పాలకొల్లులో దాసరి పేరుతో ప్రత్యేకంగా పార్కులను నిర్మించేలా వివిధ రాజకీయ పక్షాలకు, పార్టీల నేతలకు ఆయన విజ్ఞప్తిచేశారు. తామే సినీ పెద్దలమని చెప్పుకునే కొందరు సినీ పెద్దలు పూర్తిగాస్వార్థ రాజకీయాలు చేస్తూ, చిన్న సినిమాలను చంపిస్తూ, చిన్న నిర్మాతల వినాశనానికి పూనుకుంటున్నారని ఆరోపించారు. త్వరలో జరగబోయే తెలుగు ఫిలిం ఛాంబర్, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి ఎన్నికలు ఇంకా నిర్మాతల గిల్డ్, రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు సినిమా పరిశ్రమతోఉన్న సంబంధాలకు సంబంధించిన అంశాలపై ఆయన ప్రస్తావించారు. 21 మంది నిర్మాతలు కేవలం వారి స్వార్థంకోసం గిల్డ్ అని వేరే కుంపటి పెట్టుకుని కూడ తెలుగు ఫిలిం ఛాంబర్, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలిపై కూడ పెత్తనం చెలాయించటం ఎంతవరకు కరెక్ట్ అనిఅన్నారు. దిల్‌రాజు, దామోదర ప్రసాద్, స్రవంతి రవికిశోర్ వంటివారు అక్కడా తమదే రాజ్యం..ఇక్కడా తమదే రాజ్యం అన్నరీతిలో వ్యవహరిస్తున్నారని అన్నారు.

# నాని 'దసరా' నుంచి సెకండ్ సాంగ్



నాచురల్‌స్టార్ నాని మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా మూవీ దసరా.. మాస్-అపీలింగ్ ప్రమోషనల్ మెటీరియల్‌తో భారీ అంచనాలను నెలకొల్పింది.. నాని మాసియెస్ట్ ఫస్ట్‌లుక్‌తో పాటు ఫస్ట్‌సాంగ్ ధూమ్‌ధామ్..కు మంచి స్పందన వచ్చింది.. టీజర్‌కు అనూహ్య స్పందన వచ్చింది.. తాజాగా మేకర్‌స దసరా సెకండ్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు. వాలెంటైన్స్‌డేకు ఒక రోజు ముందు ఫిబ్రవరి 13న ఓరి వారి..అనే హార్ట్‌బ్రేకింగ్ సాంగ్‌ను విడుదల చేయనున్నారు. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర

# అందరికీ ప్రతిసీన్ నచ్చుతుంది

అవికా గోర్ .. 'చిన్నారి పెళ్లికూతురు'తో అందరికీ సుపరిచితం.. ఉయ్యాల జంపాలా హీరోయిన్‌గా తెలుగుతోపాటు పలు చిత్రాలు పెర్ఫామెన్స్‌కు అవకాశం ఉన్న పాత్రలనుచేసిన అమ్మాయిగా తెలిసింది.. ఇపుడు పాప్‌కార్న్ సినిమాలో హీరోయిన్‌గా నటించటమే కాకుండా ఈచిత్రానికి ప్రొడ్యూసర్‌గా పరిచయం అవుతున్నారు.. అవికా గోర్, సాయి రోనక్ జంటగా నటిస్తున్న చిత్రం పాప్‌కార్న్.. ఎంఎస్ చలపతి రాజు సమర్పిస్తున్నారు. ఆచార్య క్రియేషన్స్,అవికా స్క్రీన్ క్రియేషన్స్ బ్యానర్లపై మురళి గంధం దర్శకత్వం వహిస్తున్నారు. భోగేంద్ర గుప్తా ఈచిత్రాన్ని నిర్మించారు. ఈనెల 10న ఈచిత్రం విడుదల కానుంది..అవికాగోర్ మీడియాతో మాట్లాడారు.



**పాప్‌కార్న్ మూవీ ఎలా మొదలైంది?**

మా దర్శకుడు మురళి ఈ స్క్రిప్టుతో వచ్చారు. కాన్సెప్ట్ గురించి చెప్పారు.. చాలా ఆసక్తికరంగా అన్పించింది.

90శాతం లిఫ్ట్‌లో జరిగే కథ.. ఓ నటిగా నాకు చాలా ఛాలెంజింగ్‌గా అన్పించింది.. ఆద్యంతం హీరోను, నన్ను చూస్తూ కూర్చోవాలి.. ఇది చాలా టఫ్ ..ఎందుకంటే ఇపుడు ఆడియెన్స్‌కు మంచి కంటెంట్ కావాలి.. లేకంటే మాస్ మసాలా కావాలి. వాటి రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ ఈ కథను చెప్పారు. నటిగా నాకు ఎగ్జయిటింగ్‌గా అన్పించిన విషయం కూడ అదే.. నేనెపుడూ ఛాలెంజెస్‌ను తీసుకోవటానికి సిద్ధంగానే ఉంటాను. నేను గతంలో చేసిన సినిమాల్లోనూ స్క్రిప్టుకు ప్రాధాన్యంఉంటుంది.. నా నటనకు స్కోప్‌ఉంటుంది. అలాగే ఈ చిత్రంలోనూ నాకు, హీరోకి ఎక్కువ డైలాగులు ఉంటాయి.. సీన్‌ను బట్టి చేయటానికి చాలా సపోర్టింగ్ ఆర్టిస్టులు ఉండరు.. కామెడీ అయినా, ఏడుపు అయినా మేమిద్దరమే చేయాలి.. అంతగా అందరినీ మెప్పించాల్సిన అంశాలు ఉండటంతో ఈసినిమా చేయటానికి నేను రెడీ అనిచెప్పాను.

**కథ నచ్చి ప్రొడ్యూస్ చేశారా?**

కథ వినగానే, నా పరంగా ఎక్కువ టైమ్, అటెన్షన్ ఇవ్వాల్సిందేనన్న విషయం అర్థమైంది.. నటిగా సెట్‌కి వెళ్లిచెప్పింది చేసి వచ్చేస్తాం..కానీ నిర్మాతగా అయతే అన్నీ విషయాలను పట్టించుకుంటాం.. సినిమా ఎలా రావాలి? ఎలా ప్రమోట్ చేయాలి? స్క్రిప్టు ఇంకా ఎక్కువ మందికి రీచ్ కావాలంటే ఇంకేచేయెచ్చు.. ఇలాంటివన్నీ ఆలోచిస్తాం. నేను నిర్మాతని కావాలని ఎప్పటి నుంచో అనుకున్నా.. ఈసినిమా కథవిగానే, ఇదే పర్ఫెక్ట్ టైం అన్పించింది.. అందుకే ఫస్ట్‌స్టెప్ వేశాను.

**సినిమా చూశాక ఇండస్ట్రీవారు ఏమన్నారు?**

నాగార్జున, చైతన్య,నిచల్, వీళ్లందరూ చాలా ఆనందంగా ఫీలయ్యారు. పోస్టర్ చూసినపుడు నేన వాళ్లతో ఈ విషయం చెప్పినపుడు చాలా హ్యాపీగా ఫీలయ్యాను.. ఎందుకంటే ఈ వయసులో నేను ఫక్తు కమర్షియల్ సినిమాలు చేస్తూ హ్యాపీగా డబ్బులు పోగేసుకోవచ్చు. కానీ నేను ప్యాషన్‌తో చేస్తున్నాననే విషయం వాళ్లకు అర్థమైంది.. జనాలు నన్ను కేవలం మాస్ సినిమాల్లో నటిగా చూడదలుచుకోవటం లేదు. అంతకు మించి కోరుకుంటున్నారు. అందుకే నేను కూడ ఇష్టపడి చేయగలుగుతున్నా. ఎక్కడికి పోతావు చిన్నవాడా లో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారు.

**తెలుగులోకి వచ్చి పదేళ్లవుతుంది.. మీరు హ్యాపీయేనా?**

చాలా హ్యాపీ. చాలా మంచి పాత్రలు చేశా.. థాంక్యూలో నేను చైకి రాఖీ కట్టాను.. చాలా మంచి క్యారెక్టర్ ఇది.. హ్యాష్‌ట్యాగ్ బ్రో వల్ల మనిషిగా నాలో చాలా మార్పులొచ్చాయి.. ఏ పాత్ర చేసినా దాని వల్ల మనలో మార్పు చూసుకుంటాం.. నేను అలా మంచి విషయాలను అర్థం చేసుకుని నన్ను నేను మలచుకుంటాను.


**ఫ్యూచర్ ప్రాజెక్టులు ఏంటి?**

తెలుగు సినిమాలు కొన్ని చేస్తున్నా... త్వరలోనే అనౌన్స్‌మెంట్లు వస్తాయి.. హిందీలో మహేష్‌భట్, విక్రమ్ భట్ సినిమా ఖ1920'లో చేస్తున్నా.. మేలో ఆసినిమా విడుదల కానుంది.




# 'రుద్రుడు' ఫస్ట్ సింగిల్ రిలీజ్ డేట్

రాఘవ లారెన్స్ హీరోగా కతిరేసన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం రుద్రుడు.. ఫైవ్‌స్టార్ క్రియేషన్స్, ఎల్ఎల్‌పి ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. కతిరేశన్ సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో రాఘవ లారెన్స్ సరికొత్తగా ట్రాన్స్‌ఫార్మ్ అయ్యారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా మేకర్స్ మ్యూజి కల్ ప్రమోషన్స్‌ను స్టార్ చేశారు.. ఫస్ట్‌సింగిల్‌కు సంబంధించి అప్‌డేట్ ఇచ్చారు.. పాడాద పాటెలం .. ఫిబ్రవరి 11న విడుదల చేస్తున్నామని తెలిపారు.. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. శరత్‌కుమార్ కీలకపాత్రలో నటిస్తున్నారు. ఏప్రిల్ 14న గ్రాండ్‌గా విడుదల కానుంది.



# 'భీమదేవరపల్లి బ్రాంచి' టీజర్

ఎబి సినిమాస్, నిహాల్ ప్రొడక్షన్స్ పతాకంపై అంజి వల్లుమాస్, రాజవ్వ సుధాకర్‌రెడ్డి, డాక్టర్ కీర్తి లత గౌడ్, అభిరామ్ రూప శ్రీనివాస్, సాయి ప్రసన్న నటీనటులుగా రమేష్ చెప్పాల దర్శకత్వంలో డాక్టర్ బత్తిని కీర్తిలత గౌడ్, రాజా నరేందర్ చెట్లపెల్లి సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం భీమదేవరపల్లి బ్రాంచి... ఇంతకు ముందు ఎంతోమంది దర్శకుడు, నిర్మాతలు స్వయంగా రామ్ గోపాల్‌వర్మ తన సినిమాలో నటించమని అడిగినా నో చెప్పిన ప్రఖ్యాత రాజకీయ విశ్లేషకులు



ప్రొఫెసర్ నాగేశ్వర్ , సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, అద్దంకి దయాకర్ ఈచిత్రంలో నటించటం విశేషం.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షనన కార్యక్రమాలు జరుపుకుంటోంది.. ఈచిత్రానికి సంబంధించిన టీజర్‌ను తాజాగా తెలంగాణ మంత్రి కెటిఆర్ చేతులమీదుగా ఆవిష్కరిపంజేశారు. అనంతరం మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ, మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న ఈచిత్రం టీజర్‌ను చూసి చాలా ఇంప్రెస్ అయ్యానని అనాాను. అలాగే మంచి మెసేజ్ ఉన్న సినిమా అని అర్థం అవుతోందన్నారు. పూరిసినిమాను తప్పకుండా చూస్తానని అన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత డాక్టర్ బత్తిని కీర్తి లత గౌడ్ తదితరులు మాట్లాడారు.

# శివరాత్రి కానుకగా... 'ఊ అంటావా మావా ఊఊ అంటావా మావ'.

యశ్వంత్, రాకింగ్ రాజేష్, అనన్య, హిందోళా చక్రవర్తి , పూజ, సిమ్రాన్ కీలకపాత్రల్లో నటిస్తున్న చిత్రం 'ఊ అంటావా మావా ఊఊ అంటావా మావ'.. ఈ చిత్రానికి సీనియర్ దర్శకుడు రేలంగి నరసింహా రావు దర్శకత్వం వహిస్తున్నారు.. తుమ్మల ప్రసన్నకుమార్ నిర్మాత. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 18న విడుదల కానుంది.. తాజా గా ఫిల్మ్‌ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడారు.. ఇప్పటి వరకు రాని కామెడీ , హారర్ థ్రిల్లర్ మూవీ అన్నారు. మంచి సినిమా అవుతుందనే నమ్మకం ఉందన్నారు. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, దర్శకుడు రేలంగి నరసింహారావు చేస్తున్న 76వ చిత్రమన్నారు. చక్కని కథతో తెరకెక్కించారని అన్నారు.. మా టీం అంతా డబ్బు కోసం కాకుండా ఇది మన సినిమా అని అప్యాయంగా పనిచేశారని అన్నారు. కర్నూల్, హైదరాబాద్ ప్రాంతాల్లో మంచి లోకేషన్లలో చిత్రీకరించినట్టు తెలిపారు. అవుట్‌పుట్ బాగా వచ్చిందన్నారు. ఇందులో కామెడీ, హారర్ సన్నివేశాలు ఆకట్టుకున్నాయన్నారు. యశ్వంత్, రాకింగ్ రాజేష్, అనన్య హిందోళా చక్రవర్తి, రఘు కుంచె, సురేష్ కొండేటి, తుమ్మలపల్లి రామారావు, రామసత్యనారాయణ కాదంబరి కిరణ్ పాల్గొన్నారు.



# పర్యావరణ, మహిళా సాధికారతకు..



చిన్నప్పుడే గుండెకు శస్త్రచికిత్స.. ఆ తర్వాత క్యాన్సర్‌పై పోరాటం, భర్త మరణం.. ఇలా జీవితం విసిరిన ప్రతి సవాల్‌నీ నవ్వుతూ స్వీకరించారామె. మనం బతుకుతూ, మరో పదిమందికి చేయూతవ్వడంలోనే సంతృప్తి అనే ఆవిడ.. జీరోవేస్ట్ పద్ధతిలో జీవనం సాగిస్తూ పర్యావరణ పరిరక్షణకూ, మహిళా సాధికారతకూ దారి చూపిస్తున్నారు. ఆమే ఇండౌర్‌కి చెందిన పద్మశ్రీ గ్రహీత 'జనక్ పాల్తా మెక్ గాల్లిగాన్. ఆమె స్ఫూర్తిదాయక ప్రయాణమిది.

పంజాబీ కుటుంబంలో పుట్టి పెరిగిన జనక్ పాల్తా మెక్‌గిల్లిగాన్ బాల్యమంతా చండీగఢ్‌లో సాగింది. పదిహేడేళ్ల వయసులో గుండె జబ్బు బారిన పడ్డారామె. ఆంగ్ల సాహిత్యంలో పిజి, పొలిటికల్ సైన్స్‌లో ఎంఫిల్, పిహెచ్‌డి చేశారు. సితార్‌లో సంగీత విశారద్ పట్టా అందుకున్నారు. చదువుకుంటూ, ఆ తర్వాత కూడా పిఎస్ ఆఫీస్, చండీగఢ్ హైకోర్టు, గ్రామీణ పారిశ్రామిక అభివృద్ధి కేంద్రాల్లో పనిచేశారు. ఆ సమయంలోనే ఐరిష్ దేశానికి చెందిన జేమ్స్ మెక్‌గిల్లగాన్‌తో ఏర్పడిన పరిచయం కాస్తా ప్రేమగా మారి పెళ్లి చేసుకున్నారు. జీవితమంటే మనం బతకడమే కాదు పదిమందికీ దారి చూపించాలి అనే మనస్తత్వం కలిగిన ఈ జంట మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై పనిచేయాలనుకున్నారు. ఆ దిశగా 'బర్లీ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ విమెన్' ఏర్పాటుతో మొదటి అడుగు వేశారు. చదువుకి దూరమైన గ్రామీణ, గిరిజన మహిళలకు నైపుణ్యాల శిక్షణ, ఉపాధి కల్పన దిశగా పనిచేస్తుంది ఈ సంస్థ.



బర్లీ అనేది మధ్యప్రదేశ్ భిలాలా అనే గిరిజన తెగలో సాధారణంగా వినిపించే స్త్రీ పేరు.

**ఆహ్వానంతో...** 1992లో పాల్తాకు రియో డిజనీరోలో జరిగిన మొట్ట మొదటి ఎర్త్ సమ్మిట్‌కు ఆహ్వానం అందింది. అక్కడే ఆమె ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యావరణ సమస్యలను తెలుసుకున్నారు. ఆ రోజే పుడమికి హాని చేసే పనులు చేయకూడదని నిర్ణయించుకున్నారు. ఆ మార్పు తన ఇంటి నుంచే మొదలు పెట్టాలనుకున్నారు. ఇండౌర్‌లో జిమ్మి 'మెక్‌గిల్లిగాన్ సెంటర్ ఫర్ సబ్‌స్టాన్షియల్ డెవలప్‌మెంట్' సంస్థను స్థాపించారు. ఆమె సారథ్యంలో వెయ్యి గ్రామాల్లోని లక్ష్మా యాభై వేలకు పైగా యువతకు ఆరువేలకు పైగా గ్రామీణ, గిరిజన మహిళలకు సౌరశక్తిని ఉపయోగించి వంటచేయటంలో శిక్షణనిచ్చారు. స్థానికుల కష్టసుఖాలను పంచుకునే జనక్‌ని 'దీదీ' అని అక్కడి వారంతా ఆప్యాయంగా పిలుచుకుంటారు.

**మహిళలకు చేయూతగా...** చిన్నప్పుడే గుండె సంబంధిత సమస్య నుంచి గటెక్కిన ఆమె 2007లో క్యాన్సర్ బారిన పడ్డారు. తన జీవనశైలిని ఆహ్లాదంగా మార్చుకొనేందుకు తన సంస్థనీ. నివాసాన్ని సనావాడియాకు తరలించి అక్కడ జీరోవేస్ట్ విధానంలో భవన నిర్మాణం పూర్తి చేశారు. సోలార్, విండ్ పవర్ స్టేషన్ల నిర్మాణంతో తన ఇంటికి కావలసిన విద్యుత్‌ను సమకూర్చుకోవడమే కాదు..మరో యాభై ఇళ్లల్లో దీపాలు వెలిగించారు. సోలార్ దీపాలూ, కుక్కర్ల వినియోగాన్ని స్థానిక మహిళలకు నేర్పించడం ద్వారా 20-30 మైళ్ల దూరం వంట చెరకు కోసం నడిచి వెళ్లే పని తప్పించారు. ఈ లోగా జరిగిన ఓ ప్రమాదంలో తాను గాయాలపాలయ్యారు. భర్త జిమ్మీని దూరం చేసుకున్నారు. ప్రస్తుతం జనక్‌కి 74 ఏళ్లు. ఆవిడ సామాజిక సేవను గుర్తించిన భారతప్రభుత్వం 2015లో పద్మశ్రీతో గౌరవించింది. ప్రకృతికి హాని చేయకుండా తాను జీవించడమే కాకుండా ఇతరులకూ అందులో శిక్షణనిస్తున్న జనక్ జీవితం నిజంగా స్ఫూర్తిదాయకమే కదా! ❑

# బాబోయ్ బస్సు ప్రయాణం !



**బస్టాండ్‌లో స్వాతి** బస్‌కోసం ఎదురుచూస్తోంది. అప్పటికే చాలాసేపటి నుంచి బస్ వచ్చినట్లుగా లేదు. చాలామంది ప్రయాణికులు పోగై ఉన్నారు. ఇంతలో ఒక బస్ వచ్చింది. అప్పటికే బస్ పూర్తిగా నిండిపోయింది. అందుకే డ్రైవర్ బస్టాప్‌లో కాకుండా ముందుకు దూసుకెళ్లి ఆపాడు. స్వాతి ఒక్కసారిగా హుసేన్‌బోల్ట్‌ను గుర్తుచేసుకుని పరుగులు తీస్తూ బస్‌ను క్యాచ్ చేసింది. అసలు యుద్ధం అప్పుడే మొదలైంది. సీనియర్ సిటిజన్ సీటు కోసం ఒకామె ఒక టీనేజ్ అమ్మాయితో పోట్లాడుతోంది. మగవారు వస్తే లేస్తారు, ఆడవారు వస్తే లేవరు, అంటే ఆడవాళ్లలో సీనియర్ సిటిజన్స్ ఉండరా? కాస్త గట్టిగా అడిగేసరికి ఆమె లేచి సీటిచ్చింది. కాలేజీ అమ్మాయిలు కొందరు తమ బ్యాగులన్నీ కూర్చున్నవారి ఒడిలో పడేసారు. చేతిలో సెల్‌ఫోన్ల ప్రపంచంలో మునిగిపోయారు. వారి బరువు నంతా పక్కవారిపై వేసేసి, చాటింగ్‌లో బిజీబిజీగా అయిపోయారు. కండెక్టర్ 'టిక్కెట్...టిక్కెట్' అంటున్నా.. బస్ పాస్ ఉందా? లేక టిక్కెట్టా ఏమీ చెప్పడం లేదు. చిరాకొచ్చిన కండెక్టర్ 'అమ్మా ఆ సెల్‌ఫోన్లు తర్వాత ముందు టిక్కెట్టా? పాసా? చెప్పండి లేదంటే బస్ దిగండి' అన్నాడు. 'పాస్...పాసే అంకుల్' అంటూ అమ్మాయిల కేకలు. ఫుట్‌బోర్డుపై నిలబడ్డ ఒకమ్మాయి సెల్‌ఫోన్లో మాట్లాతూనే ఉంది. కోపమొచ్చిన డ్రైవర్ బస్‌ను ఆపేసి, 'నువ్వు ముందు ఆ సెల్‌ఫోన్ బ్యాగులైనా పెట్టు, లేదంటే మాట్లాడిన తర్వాతే బస్ ఎక్కు' అంటూ కోప్పడ్డాడు. స్వాతి వీటన్నిటిని గమనిస్తూనే ఉంది. ఎప్పుడూ మామూలుగా జరిగే విషయాలే ఇవి అనుకుని, మౌనంగా నిలబడి బయట చూస్తోంది. కాళ్లు నొప్పితో లాగుతున్నాయి. నిలబడే ఓపిక లేకపోయినా తప్పదని నిలబడింది. ఒక ముసలావిడ సీటులేక దారిలోనే కింద కూర్చుంది. మరొక లావుపాటి మహిళ కూడా కింద కూర్చుంది. బాగా లావుగా ఉంది. కాళ్లుచాపుకుని ఉంది. స్వాతికి ఎందుకో మనసు బాధగా అనిపించి, సీట్లో ఉన్న ఒక టీనేజ్ అమ్మాయిని 'కాస్త ఈ పెద్దావిడకు సీట్ ఇవ్వండి, చూడండి కింద కూర్చుంది' అంది. అందుకు ఆ అమ్మాయి 'నేను చాలాదూరం వెళ్లాలి, ఇవ్వలేనని' నిక్కచ్చిగా చెప్పింది. ఎవరూ ఎవరిని గమనించే పరిస్థితి లేదు. సెల్‌ఫోన్లు వచ్చాక నిజంగా మానవత్వం పలుచబడిపోతున్నదని అనుకుంది స్వాతి. బస్టాపుల్లో మాత్రం మగవారే ఇంట్లో పనులన్నీ చేసేసి వస్తారు అనేలా ఉన్న రెండు,మూడు బెంచీలను వారే స్వాధీనం చేసుకుని కూర్చుంటారు.

ఇక బస్సు ఎక్కిన తర్వాత నిలబడడం తప్ప కూర్చోవడం అరుదుగా జరుగుతుంది. మీకంటే నేనేమీ తీసిపోను అని డ్రైవర్ కూడా ఫోన్‌లో మాట్లాడూ డ్రైవింగ్ చేస్తున్నాడు. మధ్యమధ్యలో జేబులో పెట్టుకుంటున్నాడు. ఇంతలో ఒకమ్మాయి తన స్టాప్ వచ్చిందని అందరిని తోసుకుంటూ ముందుకు వెళ్లింది.



'నా చున్నీ..నా చున్నీ' అంటూ అరుస్తుంది. జనాల్లో ఆమె చున్నీ ఇరుక్కునిపోయి లాగుతున్నా రావడం లేదు. మరొక అమ్మాయి 'అబ్బా! నా జుట్టు' అంటూ కేకలు వేసింది. 'ఈ బస్సులో వచ్చేదానికంటే నడచుకుంటూ వెళ్లడం ఉత్తమం' అంటూ ఓ మధ్యవయసు మహిళ గొణుగుతోంది. 'నా బ్యాగులో ఉన్న పర్సు పోయిందని' ఓ మహిళ ఏడుస్తోంది. అందులో డబ్బులతోపాటు విలువైన బ్యాంకు, ఇతర గుర్తింపు కార్డులున్నాయని అరుస్తూ నే ఉంది. 'ఏంటి కండెక్టర్ మీకంతా తమాషాగా ఉందా? మీ సార్‌కి చెప్పి నాలుగు బస్సులు వేయిస్తే మీ సొమ్మేమి పోతుంది. చూడండి రోజూ ఇలాగ ఇబ్బందులు పడుతూ ప్రయాణించాలా? వారికేం ఎసీ కార్లో తిరుగు తారు. మా బాధలు వారికి అర్థం కావు, మీరైనా చెప్పాలికదా' ఉగ్రరూపంతో స్పీచ్ ఇచ్చింది. 'ఇక పండుగలొస్తే ఊర్లోకి ఈ బస్సులనే పంపిస్తారు. మాకెమో తక్కువ జేస్తారు, ఇదిగో ఇలా నరకం చూపిస్తారు, అధికారులు నిద్రపోతున్నారా? మా బాధలు వారికి పట్టవా?' అని ఒక అమ్మాయి ఆవేదన, ఆక్రోశంతో ఊగిపోయింది. 'అమ్మా! మేం ఏం చెప్పినా వారు నమ్మరు, మీరే డిపోకు వచ్చి, మీ బాధల్ని చెప్పుకోండి' కండెక్టర్ వివరణ ఇస్తున్నాడు. 'ఉద్యోగం చేయడం ఒక పోరాటం అయితే, ఈ బస్సులలో ప్రయాణం చేయడం మరో యుద్ధం' అని స్వాతి వారి మాటలకు మద్దతుగా చెప్పింది. 'ఏంది అమ్మా ఇందాకటి నుంచి చూస్తున్నాను, ఆ ఫోన్ మౌకంలో పడి, నామీదే పడుతున్నావ్! మాయదారి ఫోన్లు, కాస్త కూడా మెదడు పనిచేయదు' కాస్త కటువుగానే మాట్లాడింది ఓ పల్లెటూరి మహిళ. బస్సు డ్రైవర్లు కూడా మేం ఏమీ తీసిపోం అని బస్టాపుల్లో క్షణాలు మాత్రమే బస్సులను ఆపేస్తారు. దిగమని కేకలు వేస్తుంటారు. కొందరైతే ప్రయాణీకులను కసురుకుంటూ తమ కోపతాపాలను ప్రదర్శిస్తుంటారు. వారూ ప్రయాణీకుల ప్రవర్తనా విధానాలను చూసి, విసుగు తో డ్యూటీలు చేస్తున్నట్లు ఉందని, మహిళా బస్సుల సంఖ్యను పెంచితే బాగుంటుందని స్వాతి అనుకుంది. పెరిగిన పెట్రోలు, డీజల్ ధరలతో సొంత వాహనంలో కంటే పబ్లిక్ బస్సుల్లోనే ప్రయాణం సుఖమైనదని చాలా మంది అనుకుంటున్నందువల్లే బస్సులకు డిమాండ్ పెరిగిం ది. ఇలా ఆలోచిస్తుండగానే తన బస్టాప్ వచ్చేసింది. హమ్మయ్య! అంటూనే ఇంటివైపు అడుగులేసింది స్వాతి. ❑

# కందతో ప్రయోజనం

**కందా, బచ్చలి.. కందకూర.. ఇలా రుచిలో అద్భుతంగా ఉండే ఈ కూర, పోషకాల్లోనూ అద్భుతమే తెలుసా?**

- కొవ్వు తక్కువగా ఉండి.. చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించే ఈ ఆహారంలో ఒమెగా త్రీ ఫ్యాటీ ఆమ్లాలు ఉంటాయి.
- యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఈ ఆహారం చర్మం



ముడతలు పడకుండా కాపాడుతుంది.
- దీనిలో పెద్దమొత్తంలో ఉండే పీచు శరీరంలోని వ్యర్థాలని బయటకు నెట్టేసి కాలేయాన్ని కాపాడుతుంది. పొట్టలో నులిపురుగులు వంటివి లేకుండా చేస్తుంది.
- కంద సహజసిద్ధమైన ప్రొబయాటిక్ ఆహారం. జీర్ణక్రియకు అవసరమైన మంచి బ్యాక్టీరియాని బతికించి జీర్ణశక్తి పెంచుతుంది.
- మధుమేహంతో బాధపడేవారిలో.. ఈ ఆహారం ఒక్కసారిగా చక్కెర స్థాయిలు పెరగకుండా చూస్తుంది.
- సహజసిద్ధమైన పెయిన్‌కిల్లర్‌గా పనిచేసే కందని చర్మరోగాలున్నవారు తినకపోవడమే మంచిది. రుచి ఎంత బాగున్నా ఎక్కువగా తినకపోవడమే మేలు. ❑

# రేగుతో అందం.. ఆరోగ్యం



ఔషధ గుణాలు పుష్కలంగా ఉండే రేగుపండులోని ఎ,సి విటమిన్లు సహా పొటాషియం శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. రేగుపండు రుచికే కాదు, అందం.. ఆరోగ్యాన్ని అందించడంలోనూ ముందుంటుంది.

శరీరానికి కావాల్సిన పోషకాలు ఈ పండులో పుష్కలంగా ఉంటాయి. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచి హృద్రోగాలను దరికి చేరనివ్వకుండా ఇది కాపాడుతుంది. మెనోపాజ్‌లోకి అడుగుపెట్టేటప్పుడు డి విటమిన్ తగ్గి ఎదురయ్యే కండరాల సమస్యలకు రేగుపండుతో చెక్ పెట్టోచ్చు. నెలసరిలో అధికస్రావాన్ని ఈ పండు తీసుకోవడం ద్వారా తగ్గించొచ్చు. రక్తహీనత సమస్యనూ.. దూరం చేస్తుంది. ఆర్థరైటిస్ ఉన్నవారు ఈ పండ్లను తీసుకొంటే, వీటిలోకి కాల్షియం ఫాస్పరస్ ఎముకలను దృఢంగా ఉంచి సమస్యకు దూరంగా ఉంచుతాయి. కీళ్లకు సంబంధించిన పలురకాల అనారోగ్యాలకు ఈ పండు ఔషధంలా పని చేస్తుంది. గర్భిణీలకెదురయ్యే వికారం, వాంతులు వటి సమస్యలకు ఇది ఉపశమనాన్నిస్తుంది.

**అందానికి...** రక్తాన్ని శుద్ధి చేసే గుణాలు రేగుపండ్లలో ఉండటంతో చర్మ ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. దీంతో ముఖచర్మం మెరుపులీను తుంది. ముఖంపై గీతలు, ముడతలను రానివ్వకుండా చర్మాన్ని మృదువుగా ఉంచుతాయివి. ముందస్తు వృద్ధాప్యఛాయలను దరికి చేరనీయవు. వీటిలోని పోషకాలు శిరోజాలను రాలకుండా పరిరక్షిస్తాయి. వీటిని సీజన్‌లో తీసుకొంటే, ఒత్తైన జుట్టును సొంతం చేసుకోవచ్చు. కొవ్వు, కెలోరీలు తక్కువగా ఉండే ఈ పండ్లను తీసుకోవడంవల్ల అధికబరువు సమస్య దరి చేరదు. అలాగే రక్తంలో గ్లూటానిక్ ఆమ్లాన్ని విడుదలయ్యేలా చేసి మెదడును చురుకుగా పనిచేసేలా చేస్తాయి. రక్తప్రసరణ సజావుగా జరిగి ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలు దరిచేరవు. నిద్రలేమికి దూరంగా ఉండొచ్చు. కాలేయానికి సంబంధించిన సమస్యలకూ.. దూరంగా ఉండొచ్చు. వీటి లోని పీచు జీర్ణాశయం పనితీరును మెరుగుపరిచి అజీర్తిని తగ్గిస్తుంది. ❑

# అందానికి ఆవిరి మంత్రం !



**ముఖం అందంగా కనిపించాలని ఎవరికి ఉండదు. ఇందుకోసం మనకు తెలిసిన అన్ని బ్యూటీ టెక్నిక్‌లూ పాటించేస్తాం. వాటన్నింటినీ పక్కన ఉంచి ఈసారి ఆవిరి పట్టి చూడండి. కచ్చితంగా మీ మోము మెరిసిపోతుంది.**

- చర్మం లోపలి పొరల్లో పేరుకున్న దుమ్మూ, ధూళీ, ఇతర మలినాలను శుభ్రపరచడానికి ఆవిరి ఉపయోగ పడుతుంది. సాధారణంగా బ్లాక్‌హెడ్స్, వైట్‌హెడ్స్‌ని తీయాలంటే నొప్పి తప్పదు. కానీ ఆవిరి పడితే.. వాటిని సులువుగా తీసేయొచ్చు. మృతకణాలు బయటికి వచ్చేస్తాయి. ఫలితంగా మొటిమలు తగ్గుతాయి.
- ఆవిరి చర్మానికి తేమనందిస్తుంది. అలాగని ఎక్కువ సేపు పెడితే.. నూనె స్రవించే సహజ గ్రంథులు పొడి బారిపోతాయి. అని ముడతలకు దారి తీయొచ్చు.
- మోము సహజ మెరుపుతో కనిపించాలంటే.. ఆవిరి పట్టాలి. ఇది రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది. ఫలితంగా కొలాజెన్, ఎలాస్టిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దాంతో చర్మం యౌవనంగా కనిపిస్తుంది. ❑

## చెలి చిట్కా



అరకప్పు వెనిగర్‌కు నీళ్లు కలపండి. ఈ నీటిలో ముంచి వస్త్రంతో ఫ్రిజ్‌ను శుభ్రపరచండి. పదార్థాల తాలూకు దుర్వాసనతో పాటు మరకలూ పోతాయి. ❑

# జుట్టు బలానికి ..

**జుట్టుకి బలం చేకూరుస్తూ, మెరిపించే సుగుణాలు గుడ్డులో పుష్కలంగా ఉన్నాయి. మరి దీన్ని ఎలా ఉపయోగించాలో తెలుసా !**



- మూడు గుడ్లను పచ్చసొనతో సహా తీసుకుని నిమ్మరసం వేసి గిలకొట్టండి. దీన్ని తలకు రాసుకుని ఇరవై నిమిషాలయ్యాక కడిగేస్తే సరి. ఇది జుట్టుని బలంగా మారుస్తుంది. చుండ్రునూ తగ్గిస్తుంది.
- ఓ గుడ్డు కొట్టి దాంట్లో టేబుల్ స్పూన్ ఆవనూనె, రెండు చెంచాల కలబంద గుజ్జు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకి రాసి, గంటయ్యాక తల స్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే జుట్టు రాలడం తగ్గుతుంది. మృదువుగా, నిగారింపుతో కనిపిస్తుంది.
- పచ్చసొనలో కొంచెం కొబ్బరినూనె, తేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని మాడుకు పట్టించి మర్దనా చేయండి. తరువాత చల్లని నీటితో కడిగేయండి. ఇలా చేస్తే జుట్టు బలంగా, మృదువుగా మారుతుంది. అలాగే జుట్టు చిట్లిపోయే సమస్య దూరమవుతుంది. ❑

# కారే రాజుల్

**కారేరాజుల్ రాజ్యముల్‌గల్గవే?నారేరీ? సిరిన్‌మూట గట్టుకొని పోయిరే? గరోవ్వన్నతిన్ పొందరే! భూమిపై నిన్ పేరైన గలదే'**

అన్న ఆనాటి మహాభాగవత కర్త పోతన రాసిన రచనలో, ఆలోచింపతగ్గ అనేక సూక్తులు నిబిడీ కృతమై ఉన్నాయి. అంటే ఎవరు ఏమి చేసినా పది మందికి మంచిని పంచేలా, ఉండాలి కానీ వారి వారి స్వార్థాల కోసం ఉండకుడదనే సత్యం ఈ పద్యం తెలుపుతుంది. బలి, శిబి, కర్ణుడు, హరిశ్చంద్రుడు, వారి దానబలిమితో పురాణాలలో ప్రసిద్ధిగాంచారు. దైవ బలం లేనిదే మానవులు సాధించేది ఏదీ ఉండదు. లక్ష్యాలు, సమాజ సేవాపరంగా, పరోపకార కారణాలుగా, ఈర్ష్యా ద్వేషాలకు అతీతంగా ఉంటే వ్యక్తులు కారణ జన్యులుగా భూమిపై పేరొందగలరు. భగవంతుడిని ఏదో కావాలనే ధ్యాసతో కొలవకుండా ఉంటే అన్నీ తెలిసిన ఆయనే మన అభీష్టాలు నెరవేర్చగలడు. పత్రం, పుష్పం ఫలం, తోయం, అనే ఈ నాలుగు అంశాలతో ఆర్భాటాలతో కాకుండా శక్తి మేరకు చేసే పూజలతో, దేవుడు భక్తులను కరుణిస్తాడు. తీర్థయాత్రలు, పుష్పయాగాలు, భారీగా హోమాలు, ఆధునికమైన ఏర్పాట్లతో దేవాలయ నిర్మాణాలు చేసి ప్రతిభ చాటుకోవడం కన్న భక్తి ప్రధానమైన కార్యాచరణలు, పేదసాదలకు అందించే సహాయాలు, ఆదరణలతో. భగవతుడి కృప పొందవచ్చు. కేవలం కలిమితో బలం పొందగలమనే భావన, అవివేకం, అహం అంతకన్నా ప్రమాదం. అన్నీ నేనే అనుకునే వారందరూ తామొనరించిన హానితో బలిచక్రవర్తిలా, అధఃపాతాళానికే పోతారు. భోగభాగ్యాలను తృణప్రాయంగా ఎంచి, భక్తి మార్గంలో పయనించిన, పోతనవంటి మహానుభావులు తమ పాండిత్యాన్ని భగవంతుడిచ్చిన వరంగా అనుకుని పేరుప్రతిష్టల కోసం, పాకులాడకుండా, రాజదాస్యానికి బానిసలు కాలేదు. తమ రచనలు భగవదర్పితం చేసారేకానీ, ధననిమిత్తంగా వాటిని వాడుకోలేదు. చివరకు నిరసించిన రాజులందరు ఈ మహానుభావుల పాదాక్రాంతులై పురాణాలలో నిలిచారు. పూచికపుల్ల కూడా మనతో రాదని తెలిసినా అనుక్షణం ధనార్జనకై దుష్ట కార్యాలు చేసే వారిని, పైసాయే పరమాత్మ అనుకునేవారికి దైవానుగ్రహం దుర్లభం, దురదృష్టవశాన నేటి పవిత్ర పుణ్యక్షేత్రాలన్నీ, కృత్రిమత్వంతోనిండి, ధనవంతుల పరమై సామాన్యలకు దర్శనభాగ్యాలు కూడా కరనయినాయి. బ్రేక్ దర్శన బలాలు ఎక్కువయ్యాయి. కానీ ఇవన్నీ నీటి బుడగలైన అశాశ్వతాలు. లయకారుడైన ఈశ్వరుడికి ఇవేమీ అక్కరలేదు. ఆయన నిరాడంబరుడు, సృష్టి స్థితి లయకారుకులైన త్రిమూర్తులతో ఒకడై జ్యోతిర్లింగ స్వరూపుడై భక్తులందరి ఆరాధనలతో నిత్యపూజలు గైకొంటూ స్మశాన వాసిగా ధ్యానముద్రతో ఉంటాడే కాని రాజసింహాసనాలతో కూచుని ఉండడు. అందుకే ఆయన రాజుకాని, రాజుగా జన్మానికి శివరాత్రి చాలు అనే 'ధోరణితో ఉండే నిరాకారుడు, దేవుడే మహారాజు.

**- యం.వి.రమణకుమారి**

ఆధ్యాత్మికం

# ఆత్మీయులకు చిరుకానుకలు

**స్నేహితులకు, బంధువులకు ప్రత్యేకమైన రోజులకు అంటే పుట్టిన రోజు, పెళ్లిరోజు, కొత్త సంవత్సర వేడుకకు కానుకలతో వేడుక చేసుకోండి.**

**ఆమె చిత్రంతో...** మీ స్నేహితురాలి ఫొటో ముద్రించిన క్యాలెండర్, పోస్టర్, దుప్పటి (బ్లాంకెట్), కాఫీమగ్గు లాంటి కానుకేదైనా ఇవ్వండి. లేదంటే సెంట్‌బాటిల్ లాంటిది ఇవ్వండి. వీలైతే కలిసి ఏదైనా ఊరు వెళ్లి రండి. ఇలాంటివి మదుర జ్ఞాపకాలుగా మిగులుతాయి.

**ఫ్యాన్సీ నగలు..** మీ నేస్తానికి గాజులూ గొలుసులంటే మక్కువనుకోండి. ఫ్యాన్సీ నగలు వేల రకాల్లో దొరుకుతాయి. చేయాల్సిందల్లా ఆమెకి నచ్చే రంగులూ ఆకృతులకు తగ్గట్టుగా ఎంపిక చేయడం.



**హస్తకళలు..** కొందరికి హ్యాండీక్రాఫ్టులు తెగ నచ్చుతాయి. అలాంటివారికి నూలు లేదా నారతో తయారైన పర్సు, హ్యాండ్‌బ్యాగ్, కప్పులు లాంటివి బహూకరించండి.

**అలంకరణ సామగ్రి..** కొందరికి డెకొరేటివ్ పీసెస్ నచ్చుతాయి. అలాంటి ఆసక్తి ఉంటే బొమ్మలు, అలంకరణ సామగ్రి, పెయింటింగులు లేదా వాల్ హ్యాంగింగులు ఇవ్వొచ్చు.

**మొక్కలు :** మొక్కను మించిన కానుక లేదు. ఇది సజీవంగా ఉండి గొప్ప అనుభూతి నిస్తుంది. కనుక ఆమె అభిరుచీ, ఆసక్తికి తగిన మొక్కను ఇచ్చేయండి.

**తినుబండారాలు..** అబ్బా.. ఉన్న వస్తువులతోనే పిచ్చెక్కిపోతోంది. ఇంకా కొత్తవొద్దు బాబోయ్ అంటారు కొందరు. మీ ఆత్మీయురాలు ఆ కోవకి చెందితే లంచ్ లేదా టీ పార్టీ ఇవ్వండి. ఆమెకిష్టమైన ఆహార పదార్థాలు చేసిపెట్టండి లేదా తెప్పించండి. కబుర్లు కలబోసుకుంటూ విందు ఆరగించండి. మీరు పంచుకున్న ఆనందం ఏడాదంతా తీపి గుర్తుగా ఉండిపోతుంది.

**గ్రీటింగ్ కార్డు...** ఏదిచ్చినా దాంతోబాటు గ్రీటింగ్ కార్డు మర్చిపోవద్దు. మీ నెచ్చెలి పట్ల మీకున్న అభిమానాన్ని మాటల్లో వ్యక్తపరచండి. అంత కవిత్వం రాయలేనంటారా.. అయితే ఒక పొయెటిక్ కార్డును కొనవ్వండి. పరిచయస్థులు వందలమంది ఉన్నా మనసుకు దగ్గరైన వాళ్లు కొద్దిమందే ఉంటారు. మన కష్టం, సుఖం, ఆనందం, ఆందోళన ఏదైనా వాళ్లతోనే పంచుకుంటాం. మరి కొత్త సంవత్సర వేడుకను అలాంటి ఆత్మీయ వాతావరణంలో చేసుకుంటే మరింత సంతోషమేగా! ❑

# ట్రాక్టర్‌తో పొలం దున్నిన ధోనీ

**రాంచి:** టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్‌దోనీ రైతు అవతారం ఎత్తాడు. దోనీ ట్రాక్టర్ ఎక్కి పొలం దున్నినఫోటోలు ఇపుడు వైరల్ అయ్యాయి. క్రికెటర్‌గా ఆర్మీ మేజర్‌గా ఇటీవలే పోలీస్ అధికారిగా



విభిన్న అవతారాల్లో కనిపించిన ధోనీ రైతు లుక్‌లో చూడటంతోఅభిమానులు హర్షంప్రకటించారు. కొత్తది నేర్చుకోవడం బాగుంది. అయితే పనిపూర్తిచేయడానికి మాత్రం చాలా సమయం పట్టింది అంటూ ధోనీ తన ఇన్‌స్టాలో పోస్టుచేసిన ఫోటోకు క్యాప్షన్ ఇచ్చాడు. ధోనీకి వ్యవసాయం అంటే చాలా ఇష్టం అందుకే ఛాన్స్‌వస్తేచాలురైతుగా మారిపోతాడు. తరచూ విభిన్న ఫోజులతో తన ఇన్‌స్టాను నింపేస్తూ అభిమానులను అలరించే ధోనీ ఇపుడు తన వ్యవసాయ క్షేత్రంలో ట్రాక్టర్ ఎక్కి పొలం దున్నుతూ కనిపించాడు.

# కోన భరత్‌కు ఏపిసీఎం బెస్ట్ విషెస్

**నాగ్‌పూర్:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీ తొలిటెస్టుమ్యాచ్‌లో అరంగేట్రంచేసిన తెలుగుతేజం కెఎస్‌భరత్‌కు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ సిఎం చంద్రబాబు ఇతర నేతలనుంచి ప్రశంసలు లభించాయి. వెటరన్ బ్యాటర్ ఛతేశ్వర్‌పుజారానుంచి టెస్టుక్యాప్ అందుకున్నాడు వికెట్‌కీపర్ బ్యాటర్ అయిన భరత్. రిషబ్ పంత్‌కు ప్రమాదం కారణంగా క్రికెట్‌కు దూరం కావడంతో ఇషాన్‌కిషన్, కెఎస్‌భరత్‌లలో ఒకరు అరంగేట్రంచేయడం తప్పనిసరి అయింది. తొలి



టెస్టులో భరత్‌కే టీమ్‌మేనేజ్‌మెంట్ మొగ్గుచూపించింది. ట్విట్టర్‌లో భరత్‌ఫోటోను షేర్‌చేసిన సిఎం గన్ ఆసీస్‌తో జరుగుతున్న తొలిటెస్టులో మనలో ఒకడయిన కోనభరత్ భారత క్రికెట్ జట్టుతరపున అరంగేట్రంచేసాడు. నాశుభాకాంక్షలు తెలుగు జెండా ఉన్నతంగా ఎగురుతూనే ఉంటుందని ట్వీట్‌చేసారు. మాజీ సిఎం టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కూడా భరత్‌ను అభినందించారు.







# తొలిరోజే మ్యాచ్‌ను పట్టేసిన టీమిండియా

## 177 పరుగులకే ఆసీస్ ఆలౌట్

**నాగ్‌పూర్:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య ప్రారంభం అయిన తొలిటెస్టులో మొదటి రోజు ఆటముగిసింది. మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా టీమ్ వందపరుగులకే ఆలౌట్ అయిపోగా మొదటి ఇన్నింగ్స్ ఆడిన భారత్ జట్టు ఈరోజు ఆటముగిసేసమయానికి 77/1తో నిలిచింది. బౌలింగ్‌లో ఆసీస్‌నుతక్కువ స్కోరుకే ఆలౌట్‌చేసింది. తర్వాత బ్యాటింగ్‌చేపట్టిన టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ 69 బంతుల్లో 56 పరుగులుచేసాడు. తొమ్మిదిఫోర్లు, ఒకసిక్స్‌తో చెలరేగాడు. రవిచంద్రన్ అశ్విన్ కూడా పరుగులు లేకపోయినా క్రీజులోనిలిచాడు. కెఎల్‌రాహుల్ 71 బంతుల్లో 20 పరుగులుచేసి ఒక ఫోర్‌సాధించాడు. కొద్దిసేపట్లో ఆటముగుస్తుం దనగా ఆరంగేట్రం బౌలర్ మర్ఫీకి రిటర్న్‌క్యాచ్‌ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. భారత్‌ప్రస్తుతం వందపరుగులు వెనుకంజలో ఉంది. మూడోసెషన్‌లో బ్యాటింగ్‌కు దిగిన భారత్‌ను ఆసీస్ బౌలర్లు కట్టడిచేయలేకపోయారు. కమ్మిన్స్‌వేసిన తొలి ఓవర్‌లోనే రోహిత్ మూడు ఫోర్లుబాది బోణీచేసాడు. మరో ఓపెనర్ రాహుల్ మాత్రం ఇబ్బంది పడ్డాడు. ఫామ్‌లోలేనని తన బ్యాటింగ్‌తోనే చెప్పాడు. రోహిత్ స్వేచ్ఛగా బ్యాటింగ్ చేస్తూ పరుగులు రాబట్టాడు. కొద్దిసేపటిలో ఆటముగుస్తుందనగా రాహుల్ మర్ఫీ బౌలింగ్‌లో కాటన్ బౌల్డ్ అయ్యాడు. దాంతో భారత్ 76 పరుగులవద్ద తొలి వికెట్‌నష్ట పోయింది. అనంతరం మరో వికెట్‌పడకుండా టీమిండియా తొలిరోజును ముగించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆసీస్ జట్టును తమ తొలి ఇన్నింగ్స్‌లో 63.5 ఓవర్లలో 177 పరుగులకు ఆలౌట్‌చేసింది. జడేజా ఐదు వికెట్లుతీసాడు. అశ్విన్ మరోమూడు వికెట్లు పడగొట్టాడు. షమీ, సిరాజ్‌లు చెరోవికెట్‌సాధించారు. ఆసీస్‌తరపున మార్నస్ లబుషేన్ 123 బంతుల్లో 49 పరుగులుచేసాడు. స్టీవ్‌స్మిత్ 37, అలెక్స్ క్యారీ 36, హ్యాండ్స్ కాంబ్ 31 మినహా మిగిలిన ప్లేయర్లు సింగిల్ డిజిట్‌కే వెనక్కిపోయారు. టాస్‌గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్‌ను సిరాజ్, షమీలు దెబ్బకొట్టారు. ఖ్వాజాను ఒక్కపరుగుతోనే సిరాజ్ ఔట్‌చేస్తే వార్నర్‌ను కూడా ఒక్కపరుగుతోనే షమీ ఔట్‌చేసాడు. మార్నస్ లబుషేన్; స్టీవ్‌స్మిత్‌లు ఆడటంతో లంచ్‌విరామానికి ఆసీస్ 76/2గా నిలిచింది. రెండోసెషన్‌లో ఆస్ట్రేలియాకుప్పకూలింది. లబుషేన్49 అర్ధసెంచ రీచేసేలా కనిపించాడు. అయితే స్పిన్‌ను బాగా ఆడుతున్నా అనే ఆత్మవిశ్వాసం కాస్తా అతివిశ్వాసంగా ఆతడికి మారింది. దాంతో జడేజా బౌలింగ్‌లోముందుకు వచ్చిఆడే ప్రయత్నంచేసి స్టంపౌట్ అయాట్యడు. ఇక్కడినుంచి ఆసీస్‌పతనం ప్రారంభం అయింది. ఆ తర్వాత బంతికే రేన్‌షా ఎల్బీగా ఔట్ అయ్యాడు. మరికాసేపటికే స్టీవ్‌స్మిత్ 37 పరుగులతో జడేజా బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. తర్వాత కాసేపు క్యారీ 36, హ్యాండ్స్‌కాబ్‌లు జట్టును ముందుకునడిపారు. ముఖ్యంగా క్యారీ రివర్స్ స్వీప్‌షాట్లతో వేగంగా పరుగులుసాధించాడు. పలు బౌండరీలను కూడా సాధించాడు. అయితే అశ్విన్ బౌలింగ్‌లోరివర్స్ స్వీప్‌కు వెళ్లి వికెట్ల మీదకు ఆడుకున్నాడు. కెప్టెన్ కమిన్స్ ఆరు, అరంగేట్రం హీరో మర్ఫీలు పరుగులులేకుండా వెంటవెంటనే ఔట్ అయ్యారు. టీ విరామం తర్వాత హ్యాండ్స్ కాంబ్ ఔట్ అయ్యాక ఆసీస్ ఇన్నింగ్స్ ముగిసేందుకు ఎక్కువసమయం పట్టలేదు.

# ఫస్ట్‌డే ఆటగాళ్ల మధ్య స్లెడ్జింగ్!

**నాగ్‌పూర్:** భారత్ ఆస్ట్రేలియా మధ్య నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలిటెస్టులో తొలిరోజు ఆటగాళ్లమధ్యస్లెడ్జింగ్ మొదలయింది. ఫస్ట్‌సెషన్‌లో రవిచంద్రన్ అశ్విన్ బౌలింగ్‌చేస్తూండగా పిచ్‌నుంచి అనూహ్యంగా బౌన్స్ లభించింది. దీనితో ఆసీస్ బ్యాటర్ మార్కస్ లబుషేన్‌కి వార్నింగ్ ఇస్తూనే అశ్విన్ ఓ హింట్ కూడా ఇచ్చాడు. అశ్విన్ స్లెడ్జింగ్ తర్వాత లబుషేన్ మరింత పట్టుదలతో బ్యాటింగ్‌చేస్తూ కనిపించాడు. ఇన్నింగ్స్ 21వ ఓవర్‌వేసిన అశ్విన్ బౌలింగ్‌లో మార్కస్ లబుషేన్ అతిజాగ్రత్తగా ఆడుతూ కనిపించాడు. ఈ క్రమంలో అశ్విన్ ఓలెంగ్త్ డెలివరీ విసిరగా దాన్ని డిఫెన్స్ చేసేందుకు లబుషేన్ ప్రయత్నించాడు. కానీ బంతి ఊహించనివిధంగా బౌన్స్ అయి లబుషేన్ పక్కటెముకలకు తాకింది. దాంతో లబుషేన్‌వైపు కవ్వింపుగా చూసిన అశ్విన్ బంతి టర్న్ అవకడమే కాదు ఒక్కసారిగా బౌన్స్ కూడా అవుతోంది. ఇకచూసుకోమరి అంటూ వార్నింగ్ ఇస్తూనే హింట్ ఇచ్చాడు. దానికిలబుషేన్ కూడా అవును అన్నట్లు రిప్లై ఇచ్చాడు. తర్వాత కూడా ఈ ఇద్దరిమధ్య కవ్వింపులు కొనసాగాయి. అశ్విన్ స్లెడ్జింగ్ తర్వాత 15 ఓవర్లు పట్టుదలతో మార్కస్ ఆడి క్రీజులో నిలిచాడు. కానీ ఇన్నింగ్స్ 36వ ఓవర్ వేసిన రవీంద్ర జడేజా బౌలింగ్‌లో స్టంపౌట్ అయ్యాడు. జడేజా బంతిని అడ్డుకునేందుకు క్రీజువెలుపలికి వెళ్లిన లబుషేన్ బ్యాట్‌కి బంతి దొరక్కపోవడంతో మళ్లీక్రీజులోకి వెళ్లాడు. కానీ అప్పటికే ఆలస్యమైపోయింది. వికెట్‌కీపర్ కెఎస్ భరత్ వికెట్ల వెనుక చురుగ్గా కదిలి బెయిల్స్‌ని ఎగరగొట్టాడు. దాంతో అర్ధసెంచరీ ముంగిట లబుషేన్ నిరాశతో పెవిలియన్‌కు చేరాడు.

# స్పిన్నర్ అశ్విన్ 450 టెస్టు వికెట్ల రికార్డ్!



**నాగ్‌పూర్:** టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చరిత్ర సృష్టించాడు. ఆస్ట్రేలియాతోజరుగుతున్న తొలిటెస్టులో అద్భుతంగా బౌలింగ్‌చేసిన అశ్విన్ మూడు వికెట్లు తీసాడు. ఈ క్రమంలోనే అత్యంత వేగంగా 450 టెస్టు వికెట్లు తీసుకున్న టీమిండియా బౌలర్‌గా రికార్డు నమోదుచేసాడు. ప్రపంచ వ్యాప్తంగా ఈ జాబితాలో రెండోస్థానంలో నిలిచాడు. ఆసీస్ బ్యాటర్లలో క్యారీని ఔట్‌చేసేందుకు అశ్విన్ సులువైన ప్లాన్లు అమలుచేసాడు. వికెట్‌టు వికెట్ బౌలింగ్‌చేస్తూ క్యారీని ఒత్తిడిలోకి నెట్టేసాడు. అశ్విన్‌వేసిన బంతిని స్వీప్‌చేయడానికిక్యారీ ట్రైచేసాడు. ఈ సమయంలో బ్యాట్‌కిందిభాగంలో ఎడ్జ్‌తీసుకునన బంతి ఒక స్టెప్‌పడి వికెట్లను కూల్చింది. దీనితో అశ్విన్ తన 450వ టెస్టు వికెట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ ఘనత సాధించేందుకు అశ్విన్ 89 టెస్టులు ఆడాడు. అత్యంత వేగంగా 450 వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో అశ్విన్‌కంటే ముందు ముత్తయ్య మురళీధరన్ 80 టెస్టులుతో ఉన్నాడు. ఆ తర్వా తకూడా జోరు తగ్గించని అశ్విన్ మరో రెండు వికెట్లు తీసాడు. భారత్ తరపున వేగంగా 450 వికెట్లు తీసిన బౌలర్‌గా నిలవడంతో టీమ్ అభినందనలతో ముంచెత్తింది. అంతకుముందు ఈరికార్డు లెజెండరరీ స్పిన్నర్ అనిల్‌కుంబ్లేపేరిట ఉంది. కుంబ్లే ఈ ఫీట్‌ను 93 టెస్టుల్లో సాధించాడు. ఇపుడు అశ్విన్ ఆరికార్డును సైతం బ్రేక్‌చేసాడు.

# డేంజరస్ బ్యాటర్లను ఔట్‌చేసిన స్పిన్ జడేజా!



**నాగ్‌పూర్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2023లోభాగంగా ఆసీస్‌తో జరుగుతున్న తొలిటెస్ట్‌లో భారత బౌలర్లు దుమ్మురేపారు. స్పిన్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై ఆసీస్ బ్యాటర్లను వణికించారు. గాయంనుంచి కోలుకుని ఈమ్యాచ్‌తోనే అంతర్జాతీయ క్రికెట్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చిన రవీంద్ర జడేజా తన బౌలింగ్‌తో దుమ్మురేపాడు. డేంజరస్ బ్యాటర్లు అయిన మార్నస్ లబుషేన్ 123బంతుల్లో 8 ఫోర్లతో 49 పరుగులుచేసాడు. ఆతడితో పాటు స్టీవ్‌స్మిత్ 107బంతుల్లో ఏడుఫోర్లతో 37 పరుగులుచేసాడు. వీరితోపాటు మ్యాట్‌రేన్‌షాలను కూడా జడేజా పెవిలియన్‌కు పంపించాడు. లబుషేన్, మ్యాట్‌రేన్‌షాను వరుసబంతుల్లో ఔట్‌చేసిన జడేజా స్టీవ్‌స్మిత్‌ను స్టన్నింగ్ డెలివరీతో క్లీన్‌బౌల్డ్‌చేసాడు. ఆతడు వేసిన బంతికి స్మిత్ బ్యాట్, ప్యాడ్‌కు మధ్యలో సందులోనుంచి దూసుకెళ్లి మిడిల్ వికెట్‌ను ఎగురగొట్టింది. ఊహించని స్టన్నింగ్ డెలివరీకి స్మిత్ బిత్తరపోయాడు. జడేజా బౌలింగ్‌కు పిదా అయిన స్మిత్ ఆతడిని ప్రత్యేకించి అభినందించాడు. బిసిసిఐ ట్విట్టర్ వేదికగా ఈ విడియోను విడుదలచేస్తే స్మిత్ రియాక్షన్ మొత్తం వైరల్ అయింది. జడేజా వేసిన 42వ ఓవర్ చివరిబంతికి స్మిత్‌క్లీన్ బౌల్డ్ అయ్యాడు. మూడో బంతిని జడేజా నోబాల్‌గా వేయడంతో అదనపు బంతి వేయాల్సి వచ్చింది. నోబాల్ తర్వాత సింగిల్‌తీసే ఆస్కారం ఉన్నా స్మిత్ నిరాకరిం చడం ఆతడి కొంపముంచింది. లంచ్‌బ్రేక్ తర్వాత క్రీజులో ఉన్న స్మిత్, లబుషేన్ ఇద్దరినీ జడేజా విడదీసాడు. భారీ షాట్‌కోసం క్రీజును దాటిన లబుషేన్‌ను కెఎస్‌భరత్ సూపర్‌స్టంప్‌తో పెవిలియన్‌కు పంపించాడు. మూడో వికెట్‌కు నమోదయిన 82 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ మరుసటి బంతికే మ్యాట్‌రేన్‌షా వికెట్లముందు బుక్కయ్యాడు. మరోపక్కక్యారీని అశ్విన్ విడదీసాడు. కెప్టెన్ ప్యాట్‌కమిన్స్‌ను అశ్విన్ క్యాచౌట్‌చేసాడు. టాడ్‌మర్ఫీని కూడా ఎల్బీగా ఔట్‌చేసి ఆసీస్‌ను ఆలౌట్‌చేసారు.

# బ్యాంకులకు ముందుగానే అప్పులు చెల్లించనున్న అదానీ!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** అదానీ గ్రూప్ కంపెనీలపై వచ్చిన తీవ్ర ఆరోపణల నేపథ్యంలో ప్రపంచ ప్రఖ్యాత బ్యాంకులు కూడా వెనకడుగు వేస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో ముందస్తు చెల్లింపుల ద్వారా ఇన్వెస్టర్లలో ధైర్యాన్ని నింపాలని గౌతమ్ అదానీ నిర్ణయించుకున్నట్లు కనిపిస్తోంది. గత యేడాది మెగా డీల్ ద్వారా హోల్సిమ్ లిమిటెడ్ సిమెంట్ ఆస్తులు కొనుగోలు చేసిన విషయం విదితమే. ఆ సమయంలో ఆర్థిక సహాయం కోసం అదానీ బ్యాంకుల నుంచి దాదాపుగా 4.5 బిలియన్ డాలర్లను అప్పుగా తీసుకున్నారు. దీని కోసం బార్క్లేస్ పిఎల్‌సి, స్టాండర్డ్ చార్టర్డ్ పిఎల్‌సి, డాయిష్ బ్యాంకు ఎజి నుంచి రుణాన్ని తీసుకున్నారు. సిమెంట్ కంపెనీ కొనుగోలు కోసం పైన చెప్పిన బ్యాంకుల నుంచి అదానీ తీసుకున్న లోన్‌లో కొంత భాగం మార్చి 9న చెల్లించాల్సి ఉంది. రుణంలో కొంత భాగాన్ని రీఫైనాన్స్ చేయడానికి బ్యాంకులతో అదానీగ్రూప్ చర్చలు జరిపిందని, అయితే దానిని ముందస్తుగా చెల్లించాలని నిర్ణయించు కున్నట్లు అదానీ ప్రతినిధి తెలిపారు. ఒకానొక సమయంలో ప్రపంచ కుబేరుల జాబితాలో రెండవ స్థానంలో నిలిచిన గౌతమ్ అదానీ కేవలం ఒక్క నివేదిక ఫలితంగా కుప్పకూలాయి. ఈ క్రమంలో ఆయనకు చెందిన 10 కంపెనీల్లో జరిగిన విపరీతమైన అమ్మకాల కారణంగా ఏకంగా 117 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువను కోల్పోయారు. ఈ క్రమంలో అదానీ లోన్స్ కోసం షేర్ల తాకట్టు టాప్ అప్ చేయాల్సి వచ్చింది. దీనంతటికీ కారణం అదానీ తన ఆఫ్ షోర్ కంపెనీల ద్వారా అక్రమాలకు పాల్పడినట్లు హిండెన్‌బెర్గ్ బాంబు లాంటి నివేదికను విడుదల చేయడమే.

# పసిడి ధరలపై విదేశీ మార్కెట్ల ఎఫెక్ట్

**ముంబై, ఫిబ్రవరి 8:** భారతదేశంలో ప్రస్తుతం బంగారం ధరలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. ధరల పెరుగుదల ఈ చర్చకు కారణమవుతుంది. గత రెండేళ్లలో ఎన్నడూ లేని విధంగా గరిష్టస్థాయికి బంగారం ధరలు చేయడం బంగారం ప్రియులకు ఇబ్బందికి గురిచేస్తుంది. బంగారం ధరలు పెరుగుతాయా? తగ్గుతాయా అన్నది ఎవరికి అర్థం కాని మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారిపోయింది. అంతర్జాతీయ మార్కెట్‌తో సంబంధం లేకుండా ఒక్కోసారి దేశంలో బంగారం ధరలు పెరగడం, తగ్గడం కూడా ఇటీవల కనిపిస్తుంది. అంతర్జాతీయంగా ప్రతికూల ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో బంగారం ధరలలో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా బంగారం ధరలలో క్షీణత కంటే ధరల పెరుగుదలే ఎక్కువగా కనిపిస్తున్న పరిస్థితి ఉంది. ఫిబ్రవరి 9 గురువారం హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,750గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,550గా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.52,750గా ఉండగా, 24 క్యారెట్ల పసిడి ధర 57,550 రూపాయలుగా ఉంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 57,700 రూపాయ లుగా ఉండగా, 22 క్యారెట్ల ధర రూ.52,900లుగా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.52,750గా ఉండగా, 24 క్యారెట్ల ధర 57,550 రూపాయలుగా ఉంది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లలోనూ బంగారం ధరల పెరుగుదల కనిపిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరను చూస్తే, అమెరికా మార్కెట్లో బంగారం ధర 0.31 శాతం పెరిగి ఔన్స్‌కు 1,890.70 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. అదే సమయంలో వెండి 22.42 డాలర్ల వద్ద ట్రేడవుతున్న పరిస్థితి ఉంది. ఇదిలా ఉండగా, ఈ వారం బంగారం హెచ్చుతగ్గులతో కొనసాగుతోంది. కానీ బంగారం ధరలు భారీగా తగ్గిన దాఖలాలు లేవు.



# రూపే క్రెడిట్ కార్డుతో పేటిఎం యుపిఐ చెల్లింపులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ పేటిఎంకు చెందిన పేటిఎం పేమెంట్స్ బ్యాంకు వినియోగదారులు ఇకపై రూపే క్రెడిట్ కార్డుతో యుపిఐ చెల్లింపులు చేయొచ్చు. తమ రోజువారీ లావాదేవీల కోసం యుపిఐని ఉపయోగించే లక్షల మంది వినియోగదారులకు ఉపయోగపడుతుంది. రూపే క్రెడిట్ కార్డులను ఇప్పుడు నేరుగా యుపిఐ ఐడీలకు లింక్ చేసి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా వ్యాపారాలకు సులభంగా చెల్లింపులు చేయొచ్చు. రూపే క్రెడిట్ కార్డులను అన్ని ప్రధాన బ్యాంకులు జారీచేస్తున్నాయి. పేటిఎం లాంటి మొబైల్ యాప్స్‌లో కార్డు పేమెంట్స్ సౌకర్యం ఉండడం వల్ల రూపే క్రెడిట్ కార్డ్స్ వినియోగం కూడా పెరుగుతుందని భావిస్తున్నారు. పేటిఎంతో పాటు ఈ సదుపాయాన్ని మోబిక్విక్ యాప్ కూడా ప్రారంభించింది.



# ఎయిర్‌బస్‌లో 13వేల కొత్త కొలువులు

**ముంబై, ఫిబ్రవరి 9:** ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగుల కోతల విలయం కొనసాగుతుంటే భారత్‌లో మాత్రం ఆ ప్రభావం పెద్దగా కనిపించడం లేదు. పైగా చాలా కంపెనీలు కొత్తగా ఉద్యోగులను భారీస్థాయిలో నియమించుకుంటున్నాయి. ఈ క్రమంలో ప్రపంచ కంపెనీ ఇండియాలో వేల సంఖ్యలో ఉద్యోగులను నియమించుకోవాలని నిర్ణయించింది. యూరప్‌కు చెందిన ఏరోస్పేస్ దిగ్గజం ఎయిర్‌బస్ తమ కంపెనీలు ఇంజినీరింగ్, ఐటి ఉద్యోగులను నియమించుకోవాలని నిర్ణయించింది. ఈ నెలలో బెంగళూరులో జరుగనున్న 'ఏరో ఇండియా'లో ఇది జరగనుంది. అయితే కంపెనీ తన విస్తరణ ప్రణాళికలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా మొత్తం 13వేల మంది ఉద్యోగులను రిక్రూట్ చేసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపింది. కంపెనీ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల భారత నిపుణులు కూడా ప్రయోజనం పొందనున్నారు. డీకార్బనైజేషన్ రోడ్‌మ్యాప్, విమానయాన భవిష్యత్తు కోసం సన్నాహాల్లో కొత్త నియామకాలు కీలకంగా ఉంటాయని గ్లోబల్ ఏరోస్పేస్ సంస్థ ఎయిర్‌బస్ వెల్లడించింది. ఆసియాలోనే అతిపెద్ద ఏరోస్పేస్ ఎగ్జిబిషన్‌గా పేరొందిన 'ఏరో ఇండియా' 14వ ఎడిషన్ ఫిబ్రవరి 13-17 వరకు బెంగళూరు కేంద్రంగా జరగనుంది. ఔత్సాహిక అభ్యర్థులు హాల్ సిలోని స్టాండ్ నంబర్ సిఆర్7.1 వద్ద ఎయిర్‌బస్ ఎగ్జిక్యూటివ్‌లను కలుసుకోవచ్చు. అక్కడ వారు ఎయిర్‌ఫ్రేమ్ డిజైన్, ఏవియానిక్స్, ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్స్ సిమ్యులేషన్, డేటా అనలిటిక్స్, సైబర్‌సెక్యూరిటీ అండ్ క్యాబిన్ ఇంజినీరింగ్‌లో కెరీర్ అవకాశాలను అన్వేషించవచ్చని కంపెనీ ప్రకటన ద్వారా తెలుస్తోంది.

# మేనేజర్లయినా పనిచేయకపోతే ఇంటికే..

**వాషింగ్టన్, ఫిబ్రవరి 9:** మెటా కంపెనీ సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ రానున్న రోజుల్లో మరికొంత మంది ఉద్యోగులను తొలగించేలా ఉన్నారు. తాజాగా ఆయన కంపెనీలోని మేనేజర్లు, డైరెక్టర్లకు ఇచ్చిన వార్నింగ్ చూస్తే లేఆఫ్స్ హింట్ ఇచ్చినట్లుగా అనిపిస్తోంది. గతేడాది నవంబర్‌లో ట్విట్టర్ సగం మంది ఉద్యోగులను తొలగించిన కొన్ని రోజులకే జుకర్‌బర్గ్ కూడా మెటా సంస్థలో 11 వేల ఉద్యోగాలను పీకేశారు. జుకర్‌బర్గ్ తాజా హెచ్చరికలతో ఉద్యోగుల్లో మళ్లీ లేఆఫ్ భయాలు నెలకొన్నాయి. గత వారం కంపెనీలో జరిగిన అంతర్గత సమావేశంలో సిఇఒ జుకర్‌బర్గ్ మేనేజర్లు, డైరెక్టర్ల స్థాయిలో పనిచేస్తున్న పనిచేయించడమే కాదు, పనిలో వ్యక్తిగత పాత్ర కూడా ఉండాలని, లేకుంటే రాజీనామా చేసి వెళ్లిపోవాలని హెచ్చరించారు. లేఆఫ్స్ ప్రారంభ దశలో జుకర్‌బర్గ్ మరింత ఎఫీషియన్సీ దిశగా పని చేయనున్నట్లు చెప్పిన విషయం విదితమే. బ్లూమ్‌బర్గ్ నివేదిక ప్రకారం, రానున్న రోజుల్లో మెటా కంపెనీలో సీనియర్ మేనేజర్లు కూడా కింద స్థాయి ఉద్యోగులతో కలిసి పని చేయాల్సి ఉంటుంది. కోడింగ్, డిజైనింగ్, రీసెర్చ్ వంటి వాటిపై దృష్టిపెట్టకుండా కేవలం ఇన్‌చార్జ్‌లుగా ఉంటామంటే కుదరదు. ఉద్యోగుల పనితీరుపై కంపెనీలో నిరంతర సమీక్షలు కొనసాగుతున్నాయి. పనితీరు బాగాలేని ఉద్యోగులపై లేఆఫ్స్ ప్రభావం కచ్చితంగా ఉంటుంది.





# 'బార్డ్'తో గూగుల్‌కు 100 బిలియన్ డాలర్ల నష్టం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 9:** మైక్రోసాఫ్ట్‌కు చెందిన చాట్‌బాట్ 'చాట్‌జిపిటి'కి పోటీగా 'బార్డ్'ను రంగంలోకి దింపిన గూగుల్‌కు ఆదిలోనే చేదు అనుభవం ఎదురైంది. బార్డ్‌కు సంబంధించిన ఓ అడ్వర్టైజ్‌మెంట్‌లో భారీ తప్పిదం దొర్లడంతో గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ షేర్ ధర బుధవారం భారీ ఒడుదుడుకులకు లోనైంది. దీంతో సంస్థ ఒక్క రోజులోనే ఏకంగా 100 బిలియన్ డాలర్ల మేర మార్కెట్ విలువను కోల్పోవాల్సి వచ్చింది. రాయిటర్స్ తొలుత 'బార్డ్' యాడ్‌లోని తప్పి దాన్ని గుర్తించింది. సౌర వ్యవస్థ వెలుపలి గ్రహాల చిత్రాలను తొలిసారిగా ఏ శాటిలైట్ క్లిక్ మనిపించిందన్న ప్రశ్నకు బార్డ్ సరైన సమాధానం ఇవ్వడంలో పొరపాటు పడింది. ట్విట్టర్‌లో గూగుల్ షేర్ చేసిన ఓ షార్ట్ విడియోలో ఈ పొరపాటు దొర్లింది. ప్యారిస్‌లో బార్డ్ ప్రారంభోత్సవానికి కొన్ని గంటల ముందు ఇది బయటపడడంతో కంపెనీ షేర్లపై పెను ప్రభావం పడింది. దీనికి తోడు, బార్డ్ ప్రారంభోత్సవ కార్యక్రమం కూడా టెక్ వర్గాల్లో ఆసక్తి రేకెత్తించలేదన్న విశ్లేషణలు కూడా ప్రతికూల ప్రభావం చూపించాయి. 'ఇది చిన్న పొరపాటే కానీ, మార్కెట్ మాత్రం గూగుల్‌కు భారీ శిక్ష వేసింది. ఒకరకంగా ఇది సబబే. ఎందుకంటే, చాట్‌జిపిటితో దూసుకుపోతున్న మైక్రోసాఫ్ట్‌కు గూగుల్ ఏ విధంగా సవాల్ విసురుతుందన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది' అని మార్కెట్ పరిశీలకులు ఒకరు వ్యాఖ్యానించారు.





# వాణిజ్యం

## ఎన్ఎస్ఇ మాజీ సిఇఒ చిత్ర రామకృష్ణకు బెయిల్

**ముంబై, ఫిబ్రవరి 9:** నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ మాజీ సిఇఒ చిత్ర రామకృష్ణకు ఢిల్లీ హైకోర్టులో తాజాగా ఊరట లభించింది. చట్టవిరుద్ధంగా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన కేసుకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆమెకు గురువారం బెయిల్ మంజూరైంది. ఫోన్‌ట్యాపింగ్ కేసులో చిత్ర రామకృష్ణకు గతంలోనే బెయిల్ మంజూరైన విషయం విదితమే. కాగా మనీలాండరింగ్ నిరోధక చట్టంలో ప్రస్తావించిన ఆరోపణలేవీ ఇడి తనపై చేయలేదని చిత్ర తన బెయిల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే ఈ కుట్రలో ప్రధాన



సూత్రధారి అయిన చిత్రకు బెయిల్ మంజూరు చేయకూడదని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వాదించింది. ఎన్ఎస్ఇ కోలొకేషన్ కుంభకోణం కేసులో చిత్ర రామకృష్ణను తొలుత సిబిఐ అరెస్ట్ చేసిన విషయం విదితమే. గతేడాది సెప్టెంబర్‌లో ఆమెకు బెయిల్ మంజూరైంది. ఇక ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి చిత్రను ఇడి గతేడాది జులైలో అరెస్ట్ చేసింది. ఇడి ఆరోపణల ప్రకారం, 2009 నుంచి 2017 మధ్యకాలంలో ఎన్ఎస్ఇ ఉద్యోగుల ఫోన్ల ట్యాపింగ్ జరిగింది. దీని వెనుక చిత్ర రామకృష్ణతో పాటూ మాజీ ఎన్ఎస్ఇ రవి నారాయణ్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రవి వారణాసి, హెచ్ మహేష్ హల్దీపూర్ మరికొందరు ఉన్నారు. వీరి సహకారంతో ఐసెక్ అనే సంస్థ ఫోన్ ట్యాపింగ్ ద్వారా ఎన్ఎస్ఇ ఉద్యోగులపై నిఘా పెట్టింది. భద్రతాపరమైన సమస్యలు గుర్తించేందుకంటూ వారిపై ఓ కన్నేసింది. చిత్రరామకృష్ణ 2009లోఎన్ఎస్ఇ జాయింట్ ఎండిగా నియమితులయ్యారు. 2013 ఏప్రిల్ 1 నుంచి 2016 డిసెంబర్ వరకూ సంస్థ ఎండి అండ్ సిఇఒగా పనిచేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.